PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 53 సంచిక 11

మదరాసు సోమవారం 11-4-1966 ★★ THE ANDHRA PATRIKA 6 పుటలు 10 పైసలు (విమానంద్వారా 14 పైసలు)

"పెటార్" పేరు మీద H.P. బిల్లు ... రూ. 12,400/- ... "పెటార్" పేరు మీద ... రూ. 450
పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్
(H. O.) రాజగోపాలాచారివీధి, విజయవాడ-2
బ్రాంచీలు: నెల్లూరు, కాకినాడ, మరియు గుంటూరు.



ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి సరఫరాలో మరికొంత కోత

30 నుండి 60 శాతంవరకు: ప్రభుత్వానికి మండలి ప్రతిపాదన

కోతఫలితంగా రాష్ట్రానికి నూనె సరఫరా బంద్ చేస్తామని కాల్టెక్స్ హెచ్చరిక

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 10 :

ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలలో ప్రస్తుతం వున్న 30 శాతం విద్యుత్ కోతను 60 శాతంవరకు పెంచాలని రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి ప్రతిపాదించింది.

ఆ రెండు ప్రాంతాలలోను జలవిద్యుత్ ఉత్పత్తికి ప్రస్తుతం వున్న కొద్ది అవకాశాలు మరింత క్షీణించినందున విద్యుచ్ఛక్తి మండలి ఈ చర్యకు పూనుకొననున్నది.

కోతను పెంచే ప్రతిపాదనలను మండలి కారులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వానికి మూడురోజుల క్రితం ప్రభుత్వం నివేదిక పంపింది, ప్రభుత్వ ప్రస్తుతం తెలంగాణా ప్రాంతంలో, అంగీకారం నిమిత్తం పంపింది, ప్రభుత్వ హుస్సేన్‌సాగర్, నవర్‌హుస్ నుంచి 14 మెగావాటు, రామగుండంలో 24 మెగావాట్లు, అనుమోదం ఈనెల 15 వ తేదీకి అందగలదని ఎర్రగడ్డలో రెండు గ్యాస్ టర్బోసెట్ల ద్వారా మండలి అధికారులు అంటున్నారనీ తెలుస్తోంది. మొత్తం 20 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కోతవలన ఎదుర్కొంటున్న కష్టాలకు ప్రభుత్వం ఏ రోజున తన ఆమోదాన్ని తెలియజేస్తే అవాటి నుంచి కోత పెంపుదల అమల్లోకి వచ్చేస్తుంది.

తెలంగాణాలో కొంతవరకు థర్మల్ విద్యుదుత్పత్తి సౌకర్యం వున్నదువ, ఆ ప్రాంతంలో కోత పెంచే ప్రతిపాదన విద్యుచ్ఛక్తి మండలికి లేదట్లు కూడా తెలుస్తోంది.

అయితే, రాష్ట్రమంతటా సీనెంటు, లక్షణ సామగ్రి ఉత్పత్తికి చెందిన పరిశ్రమలు, విద్యుత్ ఉత్పత్తి చేసే పరిశ్రమలు, రైల్వేలు: ఇదితర సంస్థలకు ప్రస్తుతం విధించిన 15 శాతం కోతను 30 శాతం చేయాలని కూడా విద్యుచ్ఛక్తి మండలి తలపెట్టింది.

1966 ఏప్రిల్ 1 వ తేదీ నుంచి జూన్ 30 నాటి వరకు 261 మిలియనుల యూనిటు కావలసి వుండగా 204 మిలియనుల యూనిటు 'మాత్రమే మైసూర్ మద్రాస్‌ల నుంచి కొంటున్న 27 మిలియన్ యూనిటు కలిపి లభ్యమవుతున్నదని ప్రభుత్వ అధికారి ఒకరు నేడు 'ఆంధ్రపత్రిక ప్రతినిధి'తో మాట్లాడుతూ చెప్పారు. అందువల్ల ఏర్పడుతున్న 57 మిలియన్ యూనిట్ల కొరతను అనుసరించి ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలలో కోత 60 శాతం చేయాలని మండలి తలపెట్టిందనికూడా ఆయన అన్నారు.

ప్రభుత్వం గనుక కోత పెంచే ప్రతిపాదనను వ్యతిరేకించే పక్షంలో లభ్యమవుతున్న మొత్తం విద్యుత్ జూన్ మాసంలో ఏ రోజైనా వినియోగమై పోవచ్చునని అప్పుడు తిరిగి పరిస్థితి బాగువడే వరకు నూరు శాతం కోత ఏర్పడే ప్రమాదం వుంటుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

నూనెలసప్లయి ఆపివేస్తామని కాల్టెక్సు హెచ్చరిక

ఆంధ్రప్రాంతంలో విద్యుత్‌కోతవల్ల ఏర్పడుతున్న ఇబ్బందులను అనుసరించి కాల్టెక్స్ సంస్థవారు రాష్ట్రానికి సరఫరా చేస్తున్న కిరోసిన్ ఆయిల్ పెట్రోలు ఇతర నూనెల సరఫరా ఆపివేయగలమని ప్రభుత్వానికి తెలిపినట్లు తెలుస్తోంది. (కాల్టెక్స్ సంస్థకు చెందిన ఒక ఉత్పత్తి భాగం విశాఖపట్నంలో వుంది.)

ఈ సంస్థ ఉన్నతాధికారులు ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వ అధికారులను కలుసుకొని విశాఖపట్నంలోవున్న ఉత్పత్తికేంద్రం విద్యుత్ కోతవలన ఎదుర్కొంటున్న కష్టాలకు పరిష్కారమార్గాన్ని చూడవలసిందిగాకోరారు.

59 లక్షల ఎకరాలలో కొత్తరకం విత్తనాలు

అధికోత్పత్తిసాధనకు వచ్చే ఏడాదికార్యక్రమం: కేంద్రమంత్రి సుబ్రహ్మణ్యం వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 :

హెచ్చు ఉత్పత్తిని యిచ్చే కొత్తరకాల విత్తనాలను 59 లక్షల ఎకరాలలో చల్లటానికి నిర్ణయం జరిగిందని కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న రాష్ట్ర ముఖ్యమంత్రులు వ్యవసాయ మంత్రుల సమావేశంలో ప్రసంగిస్తూ వెల్లడి చేశారు.

1966—67సంవత్సరానికి ఆహారధాన్యాల విషయంలో యీ హెచ్చు ఉత్పత్తివిచ్చే రకాల కార్యక్రమాన్నిముఖ్యంగా వరి, గోధుమ, మొక్కజొన్న, బజ్రా, జొన్న పైరులకు వర్తింపచేయటం జరుగుతుందనీ ఆయన చెప్పారు.

వరి విషయంలో యీ కార్యక్రమం 26 లక్షల 20 వేల ఎకరాలలో ప్రారంభించటం జరుగుతుందనీ, యిందులో 15 లక్షల ఎకరాలు ఫిఫ్ టంటరు, మిగిలినది రబీపంటకు కేటాయింపబడుతుందనీ ఆహారమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రయత్నించే యీ విత్తనాలలో కొన్నికొన్నిరకాలు 'తైచుంగ్ నేటివ్', 'తైచుంగ్ 65' ఎకరానికి రెండు మూడు రెట్లు ఫలసాయాన్ని యిస్తాయని ఆయన అన్నారు.

మెక్సికన్ రకానికి చెందిన గోధుమ విత్తనాలు యీ సంవత్సరం 6 లక్షల ఎకరాలలో చల్లటం జరుగుతుందనీ, దీనికోసం మరు గుజ్జు రకానికి చెందిన మెక్సికో గోధుమ విత్తనాలను సుమారు 10 వేల టనులదాకా దిగుమతి చేసుకొనవలసి ఉంటుందనీ శ్రీసుబ్రహ్మణ్యం తెలిపారు.

మొక్కజొన్న, జొన్న బజ్రాలకు నిర్ణయించిన కార్యక్రమం, 27 లక్షల 20 వేల ఎకరాల్లో అమలు జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలోని వివిధ అంశాలను ఆహారమంత్రి యీ విధంగా వివరించారు.

విత్తనాలు: 1966—67 లో నిర్దేశించిన ప్రాంతానికి, విత్తనాలు సరఫరా చేయటానికి ఏర్పాట్లు యిదివరకే పూర్తి అయినాయి. వివిధ రకాలకు కావలసిన నత్రజనియా విత్తనాలు 'సొండేషన్ విత్తనాలు' ఉత్పత్తి చేయటంలో జాతీయ విత్తనాల కార్పొరేషన్ ప్రముఖ భూమిక నిర్వహిస్తుంది.

రాష్ట్రాల్లో 500 ఎకరాల విస్తీర్ణంగల విత్తనాల క్షేత్రాలు

సుమారు 500 ఎకరాల విస్తీర్ణంగల సువిశాలమైన క్షేత్రాలు, సరిఅయిన సాంకేతిక నిపుణుల అజమాయిషీలో మేలురకపు విత్తనాల ఉత్పత్తికి దోహదం కలిగిస్తాయి. ముఖ్యమంత్రులు, యీ విషయాన్ని పరిశీలించి, యీ రకపు క్షేత్రాలను తగినంత సంఖ్యలో నెలకొల్పాలి. విత్తనాల రంగంలో యితర సంస్థలను ప్రోత్సహించటానికి కూడా తగినంత అవకాశం ఉంది. ప్రభుత్వరంగంలో గాని, లేక సహకార రంగంలోగాని ప్రాంతీయ లేదా రాష్ట్రవారీ విత్తనాల కార్పొరేషన్‌ను స్థాపించటం గూడా మంచిది. కంట్రోల్ కాంట్రాక్టు క్రింద రైతులు ఉత్పత్తిచేసే ప్రతిపదికపై విత్తనాల పంపిణీలో ప్రైవేటు రంగం ప్రవేశించేటట్లు ప్రోత్సహిస్తే బాగుంటుంది. రసాయనిక ఎరువులు: 1965-66 లో ఆరు లక్షల టన్నుల రసాయనిక ఎరువులు లభ్యంకాగా 1966—67 లో 10 లక్షల టన్నుల నత్రజని ఎరువులు లభిస్తాయి. ఇప్పటివరకు సుమారు 9 లక్షల టన్నుల సరఫరా చేయటానికి ఏర్పాట్లు ఖరారైనాయి. ఈ సంవత్సరంలోగా యింకో లక్ష టన్నుల నత్రజని ఎరువులను దిగుమతి చేయటం సాధ్యం కాగలదని ఆశిస్తున్నాను" అన్నారు.

ఎరువులను కేటాయించటంలో సాంద్ర వ్యవసాయానికి ముఖ్యంగా హెచ్చు ఉత్పత్తి వచ్చే రకాలకు ప్రాధాన్యం యివ్వటం జరిగింది.

ఇదికాక దాదాపు 90 వేల టన్నుల నత్రజని ఎరువులు ఎగుమతి ప్రధానమైన నూనె గింజలు, జనుము, పొగాకులాంటి వాణిజ్యపు పైరులకు కేటాయిస్తున్నాము. మొత్తాన్ని వ్యయమైన పద్ధతిలో కేటాయిస్తున్నాము" అని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

ప్రభుత్వ, ప్రైవేటు రంగపు ఫ్యాక్టరీలకు ఉత్పత్తిలో 70 శాతంవరకు క్రయ విక్రయాలు (మార్కెటింగ్) సంబంధించిన స్వేచ్ఛ యివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

వచ్చే సంవత్సరం ప్రభుత్వరంగపు ఫ్యాక్టరీలు ముఖ్యంగా ఆ యా ఫ్యాక్టరీలు ఉన్న రాష్ట్రాల్లో ఉత్పత్తిలో కొంతభాగాన్ని స్వేచ్ఛగా విక్రయించుకోవానికి వీలుంటుంది. 1966—67 లో ఉత్పత్తి ప్రారంభించగల ప్రైవేటురంగపు ఫ్యాక్టరీలు ఏవీ లేవు' అన్నారు.

ప్రత్యేకించిన 30 శాతం మొత్తాన్ని దిగుమతి చేసుకొన్న ఎరువులను సరఫరా చేయటానికి, 'ఫెర్టిలైజర్' ప్రమోషన్ కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని ఆలోచిస్తున్నాము. ముఖ్యంగా వెనుకబడివున్న ప్రాంతాల అవసరాలను యీకార్పొరేషన్‌చూస్తుంది. మొక్కల రక్షణ: వ్యవసాయ ప్రణాళికలో 21 కోట్ల ఎకరాలకు క్రిమి సంహారక ఔషధాలను చెల్లించాలని ఒక లక్ష్యాన్ని ఆమోదించటమైంది. 1968—69 నాటికి యీలక్ష్యాన్ని సాధించాలని మనము యత్నిస్తున్నాము. అందువల్ల 1966—67 లో 370 లక్షల ఎకరాలకు మాత్రమే యీ పథకాన్ని వర్తింప చేయాలని రాష్ట్రాలు నిర్ణయించినందుకు విచారిస్తున్నాను" అని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ఈ కార్యక్రమానికి కావలసిన క్రిమి సంహారక ప్రక్రియలలో చాలా భాగం దిగుమతి చేసుకునేందుకు ఏర్పాటు జరిగాయి" అని ఆయన తెలిపారు.

దీనికి సంబంధించిన కేంద్ర విభాగం, మొక్కల రక్షణలో శిక్షణ యివ్వటానికి ఒక కేంద్రాన్ని నెలకొల్పుతున్నదన్నారు.

వ్యవసాయ పరపతి అవసరాన్ని గురించి గూడా ఆహార మంత్రి ప్రస్తావించారు.

రొడీషియాకు చమురు సరఫరా కాకుండా భద్రతామండలి చర్య

అవసరమైతే బలప్రయోగం చేయటానికి బ్రిటన్‌కు అనుమతి

అత్యవసర సమావేశంలో నిర్ణయం

విశ్వరాజ్యసమితి, ఏప్రిల్ 10 :

పోర్చుగీసు మొజాంబిక్ రేవు 'బెయిరా' గుండా రొడీషియాకు చమురు సరఫరాకాకుండా నిరోధించటానికి అవసరమైతే బలప్రయోగం చేసేందుకు భద్రతామండలి బ్రిటన్‌కు అనుమతినిచ్చింది.

విశ్వరాత్రి భారత కాలమానం ప్రకారం రాత్రి 9 గం. 30 ని. లకు భద్రతామండల అత్యవసర సమావేశాన్ని జరిపి బలప్రయోగానికి అనుమతి యివ్వవలసిందిగా బ్రిటన్ చేసిన అభ్యర్థనను ఆమోదించింది.

బ్రిటన్ అభ్యర్థనకు అనుకూలంగా పది మంది ఓటు చేశారు. వ్యతిరేకంగా ఎవరూ ఓటు చేయలేదు. అయిదుగురు ఓటింగులో పాల్గొనలేదు.

ప్రారంభంలో బ్రిటిష్ ప్రతినిధి లార్డ్ కారడన్ అవసరమైతే బలప్రయోగం చేయటానికి అనుమతించవలసిందిగా కోరుతూ లాంచనంగా భద్రతామండలికి ఒక తీర్మానాన్ని సమర్పించారు.

అమెరికా నెదర్‌లాండ్స్ ప్రతినిధులు బ్రిటిష్ ప్రతినిధిని సమర్థించారు.

మూడు ఆఫ్రికన్ దేశాలు ఉగాండా, మాలీ, ఫైజీరియాలు రొడీషియా అక్రమ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి బలప్రయోగంతోపాటు అవసరమైన సకల చర్యలను తీసుకోవలసిందిగా బ్రిటన్‌కు విజ్ఞప్తి చేయాలని భద్రతామండలిని కోరాయి' రష్యా ఈ దేశాలకు మద్దతు యిచ్చింది. రొడీషియాతో వ్యాపార సమాచార సంబంధాలను పూర్తిగా త్రెంచుకోవాలని కూడా ఈ దేశాలు కోరాయి.

ఈ ప్రతిపాదనలను బ్రిటిష్ తీర్మానానికి సవరణలుగా ప్రతిపాదించారు.

రష్యా ప్రతినిధి శ్రీ ప్లాటాన్ మొరోజోవ్ మాట్లాడుతూ శ్రీ ఐయాన్ స్మిత్ ప్రభుత్వం ఇంకా నిలబడి వున్నదంటే, ఇదివరలోని మండలి తీర్మానాల ప్రకారం తాము నిర్వర్తించవలసిన బాధ్యతలను బ్రిటన్ నిర్వర్తించని కారణంగా ఈ ప్రభుత్వం బలపడిందని ఆరోపించారు. ఆఫ్రికన్ సవరణలు సరియైన మార్గాన్ని అనుసరిస్తున్నాయని ఆయన అన్నారు. రొడీషియా ఆక్రమ ప్రభుత్వాన్ని అంతం చేయటానికి చర్యతీసుకోవాలని ఆయన మండలిని కోరారు.

బ్రిటిష్ ప్రతినిధి మాట్లాడుతూ ఈ విషయం అతిముఖ్యమైనదని, మండలి చురుకుగా చర్యతీసుకోవాలని, తక్షణం నిర్ణయాలు తీసుకోవలసిన విషయాలలో జాప్యం తగదని అన్నారు.

గ్రీక్ తైలవాహక నౌక 'మస్యులా' బెయిరా రేవుకు వెళ్తే నౌక మాస్టరుపై, నౌక యజమానులపై ఆంక్షలు విధించనున్నట్టు గ్రీకు ప్రభుత్వం నిన్న హెచ్చరిక చేసింది. ఏథెన్స్ నుండి ఈ వార్త వచ్చింది. నౌకా వ్యాపార మంత్రిత్వశాఖ అత్యవసర రేడియో సందేశం ద్వారా ఈ హెచ్చరిక చేసింది

ఈ నౌక ఇప్పుడు తన ప్రయాణ మార్గాన్ని మార్చుకుని ఉత్తరాభిముఖంగా వెళ్తున్నదని లండన్‌లో అభిజ్ఞవర్గాల వారు తెల్పారు.

నౌక 'బెయిరా' రేవుకు వెళ్ళదని గ్రీకు ప్రభుత్వానికి నౌక యజమానులు హామీ యిచ్చారని తెలియచేస్తూ భద్రతామండలిలో గ్రీకు ప్రతినిధివర్గం నిన్న ఒక ప్రకటన చేసింది. ప్రస్తుతం నౌక గుడ్‌హోప్ అగ్రం మీదుగా రొటర్‌డాంకు వెళ్తున్నట్టు తాజా వార్తలను బట్టి తెలుస్తున్నదని ప్రకటన తెలియజేసింది.

నిర్బంధంనుండి హంతకుల పరారీ

పాకిస్తాన్‌లో సంఘటన

కరాచీ, ఏప్రిల్ 10: మరణశిక్ష విధించబడిన ఆరుగురు పాకిస్తాన్ ఖైదీలు నిన్నరైలు నుండి దూకి పారిపోయారు.

వారి ఆచూకీ తీయడానికి పోలీసులు దేశవ్యాప్తంగా గాలిస్తున్నారు.

ఈ ఆరుగురు హంతకులకు క్రిందటేడు హత్యా నేరాలపై మరణశిక్ష విధించారు.

వారిని లాయల్‌పూర్ నుండి ముల్తాన్‌కు రైలులో చేతులకు జేడీలు తగిలించి, రక్షక భటులు కాపలాతో తీసుకుపోతుండగా, యీ ఆరుగురు రైలుపెట్టె బద్దలుగొట్టి పారిపోయారు.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10: స్వర్గీయ డా. అంబేద్కర్ స్మృతి చిహ్నంగా యీనెల 14 వ తేదీన తంతి తపాలాశాఖవారు 15 పైసల తపాలాబిళ్లను విడుదల చేస్తున్నారు.

ఈ తపాలా బిళ్లపై డా. అంబేద్కర్ చిత్రం వుంటుంది.

అధికోత్పత్తికి మైసూర్ కృషి

వీరేంద్ర పాటిల్ వివరణ

బెంగుళూరు, ఏప్రిల్ 9 : రాష్ట్ర వార్షిక ప్రణాళిక మొత్తం పెట్టుబడి 537 కోట రూపాయలలోను 217 కోట రూపాయల అధికోత్పత్తిని సాధించడం కోసం వ్యయపెట్టబడవలసివస్తుందని మైసూరు సి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ రాష్ట్ర శాసన సభలో వార్షిక ప్రణాళికను గురించి జరిగిన చర్చకు సమాధానంఇస్తూ చెప్పారు.

మైసూర రాష్ట్రం అన్ని విధాలను వెనుకబడివున్నది. గనుక, కేంద్రం యీ రాష్ట్రానికి 90 శాతందాకా సహాయం చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నటు కూడా ఆయన వ్యక్తం చేశారు.

కేంద్రం ఏమీ రాష్ట్రాన్ని వ్యంగంగా వార్షిక ప్రణాళిక 5 సంవత్సరాల మొత్తం మీదను 70 కోట రూపాయలను అదనంగా సమకూర్చుకోవలసిందని సూచించిందని, అయితే తాము 50 కోట రూపాయలకు మించి సమకూర్చుకోలేమని కేంద్రానికి తెలియజేశామని ఆయన చెప్పారు.

45 రోజుల సమావేశం ఆనందరం నేడు వైజ్ఞానూరు శాసనసభ వాయిదా పడింది.

జవహర్‌లాల్ స్మారకనిధి

కార్యదర్శిగా కరణ్‌సింగ్ నియామకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 : జవహర్‌లాల్ స్మారక నిధి కార్యదర్శిగా శ్రీమతి ఇందిరాగాంధీ స్థానే జమ్ము కాశ్మీర్ గవర్నర్ డా. కరన్‌సింగ్ నియమితులైనారు.

ఉపరాష్ట్రపతి డా. జకీర్ హుస్సేన్, ప్రధానమంత్రి శ్రీమతి గాంధి నేడు యీ విధి వ్యవహారాలను గురించి రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాటాడారు.

ఇంతవరకు ఎంతో నిధికి సంబంధించి జరిగిన వ్యయరిసు లేవు డా. కరన్‌సింగ్ వ్రతకా విలేఖరులతో గోష్ఠి జరుపుతారు.

(3 వ కాలం తరువాయి)

కంగా కొనసాగటానికివీలులేదనేఅభిప్రాయంతో తాము ఏకీభవించజాలమని శ్రీ వాజపేయి అన్నారు. నాగా సమస్య చాలకాలంగా ఉన్నదనీ అజ్ఞాత నాగులు సంప్రతింపుల కిష్టపడటమే వారు సర్దుబాట్ల కోరుతున్నా రనటానికి నిదర్శనమనీ శ్రీ వాజపేయి అన్నారు.

సమస్యా పరిష్కారానికి శాంతిబృందం చేసిన ప్రతిపాదనలను అజ్ఞాత నాగులు అంగీకరించలేదనే విషయం వాస్తవమేనని ముందు జరగవలసిన చర్చలకు వారి నుండే ప్రతిపాదనలు రావలసి ఉన్నదనీ శ్రీ వాజపేయి అన్నారు.

చర్చలలో ఒకరిద్దరు విదేశీయులను కూడ చేర్చుకోవాలని రెవరెండ్ మైకేల్ స్కాట్ ఇటీవల చేసిన ప్రతిపాదన ఆయన స్వంత అభిప్రాయమనీ శాంతిబృందం అభిప్రాయం కాదనీ శాంతిబృందంలోని ఏ సభ్యునికీ శాంతిబృందం పక్షాన మాట్లాడే అధికారం లేదనీ శ్రీ వాజపేయి వివరించారు.

ప్రధానితో అజ్ఞాతనాగుల రెండవ విడత చర్చలు

సోమ, మంగళవారాలలో రాజకీయ సమస్యపై మంతనాలు: వాజపేయి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 : ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకీ, శ్రీ కుషూటో సుఖై అధ్యక్షుడైన గల అజ్ఞాతనాగ ప్రతినిధి బృందానికీ మధ్య నేడు రెండవ విడతచర్చలు ప్రారంభమైనాయి.

మొదటి విడత చర్చలు గత ఫిబ్రవరిలో జరిగాయి. నేడు బకగంట పాటు జరిగిన ఈ చర్చలలో కాల్పుల విరమణ పాటింపు విషయంలో ఉత్పన్నమైన కొని సమస్యలను చర్చించటం జరిగింది.

నాగా సమస్య పరిష్కారంపై రాజకీయ చర్చలు సోమవారం నాడుగాని, మంగళవారం నాడుగాని జరుగగలవని శాంతిబృంద సభ్యులు శ్రీ వాజపేయి అన్నారు.

'దీర్ఘకాలంగా వస్తున్న ఈ మారాజకీయ వివాదాన్ని మంచిగా పరిష్కరించే విషయంలో ప్రధానితో కలిసి అన్వేషణ జరుపనున్న నిరయూలు లభించేవరకూ మేము చెప్పేందుకేమీలేదు. నేటి చర్చలు సుహృద్భావ పూర్వకంగా జరిగాయి' అని అజ్ఞాత నాగుల నాయకుడు శ్రీ సుఖై నేటి సమావేశానంతరం పత్రికల వారితో అన్నారు.

కాల్పుల విరమణ ఉల్లంఘనలు అందుకు సంబంధించిన విషయాలను గురించి నేడు చర్చించామనీ ఈ విషయాన్ని శాంతిబృందం సభ్యులు అధికారులతో చర్చించగలరనీ ఆయన అన్నారు.

శాంతిబృందాన్ని బలియం చేయాలని తాము ప్రధానికి సూచించామనీ. ఈ చర్చలలో కొందరు ఇతర దేశీయులను కూడ చేర్చాలని తాము ప్రధానికి ఇదివరకే ప్రతిపాదించామనీ శ్రీ సుఖై వెల్లడించారు.

నేటి చర్చలలో విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ దినేశ్ సింగ్ శాంతిబృందం సభ్యుడు అస్సాం ముఖ్యమంత్రి శ్రీ వాజపేయి రెవరెండ్ మైకెల్ స్కాట్‌లు పాల్గొన్నారు.

కాల్పుల విరమణ పాటింపు విషయంలో ఎదురైన ఇబ్బందులను నాగ ప్రతినిధులు ప్రధానికి వివరించారనీ మణిపూర్‌లో కాల్పుల విరమణకు సంబంధించిన తమ పరిశీలకునిపై దాడి చేసిన ఉదంతాని కూడా వారు ప్రధానికి తెలియచేశారనీ శ్రీ వాజపేయి పత్రికలవారితో అన్నారు. ఆ వ్యక్తిని తరువాత విడుదల చేయటం జరిగిందని ఆయన వెల్లడించారు.

ఇబ్బందులు నాగుల వల్లనే ఆరంభమైనాయనీ ప్రభుత్వం చర్య తీసుకోక తప్పలేదని తమకు తెలియవచ్చిందనీ ప్రధాని నాగ ప్రతినిధులకు స్పష్టంగా తెలిపినట్లు శ్రీ వాజపేయి అన్నారు.

ఇలాంటి సంఘటనలను జరుగ నివ్వరాదనీ, అంగీకా జరుగుతాయనీ అయితే ఇది శాంతి సాధన విషయంలో అడ్డు రాకుండా చూడాలని ప్రధాని అ రని శ్రీ వాజపేయి వెల్లడించారు.

పరిశీలక బృందంలో ఉన్నవారే పలు ధికారులుగా ఉండటం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయని నాగ ప్రతినిధులు ప్రధానికి, ఫిర్యాదు చేశారని ఆయన అ రు.

అజ్ఞాత నాగులు తమ 'రిపబ్లిక్ డిక్లేరేషన్' జరుపుకోవటం గురించి కూడ నేడు చర్చకు వచ్చిందనీ తాము ఉత్సవాన్ని చాల శాంతియుతంగా జరుపుకున్నామనీ ఇందువల్ల కాల్పుల విరమణ నిబంధనలను ఏ విధంగానూ ఉల్లంఘించటం జరుగలేదనీ అజ్ఞాతనాగ ప్రతినిధులు ప్రధానికి చెప్పినట్లు శ్రీ వాజపేయి వెల్లడించారు.

అధికారులలో జరిపే సంప్రతింపులు రాజకీయాలకు సంబంధించిన విషయాలపై జరుగుతాయని శ్రీ వాజపేయి అన్నారు.

అజ్ఞాత నాగులతో సంప్రతింపులు నిరవధికంగా కొనసాగటానికివీలులేదనేఅభిప్రాయంతో తాము ఏకీభవించజాలమని శ్రీ వాజపేయి అన్నారు. నాగా సమస్య చాలకాలంగా ఉన్నదనీ అజ్ఞాత నాగులు సంప్రతింపుల కిష్టపడటమే వారు సర్దుబాట్ల కోరుతున్నా రనటానికి నిదర్శనమనీ శ్రీ వాజపేయి అన్నారు.

సమస్యా పరిష్కారానికి శాంతిబృందం చేసిన ప్రతిపాదనలను అజ్ఞాత నాగులు అంగీకరించలేదనే విషయం వాస్తవమేనని ముందు జరగవలసిన చర్చలకు వారి నుండే ప్రతిపాదనలు రావలసి ఉన్నదనీ శ్రీ వాజపేయి అన్నారు.

చర్చలలో ఒకరిద్దరు విదేశీయులను కూడ చేర్చుకోవాలని రెవరెండ్ మైకేల్‌స్కాట్ ఇటీవల చేసిన ప్రతిపాదన ఆయన స్వంత అభిప్రాయమనీ శాంతిబృందం అభిప్రాయం కాదనీ శాంతిబృందంలోని ఏ సభ్యునికీ శాంతిబృందం పక్షాన మాట్లాడే అధికారం లేదనీ శ్రీ వాజపేయి వివరించారు.

వెనుకబడిన ప్రాంతాల్లో లఘుపరిశ్రమల వ్యాప్తి

కేంద్రమంత్రి శ్రీ సంజీవయ్య సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 :

వెనుకబడివున్న ప్రాంతాలలో పరిశ్రమల వ్యాప్తిపట్ల జాతీయ లఘుపరిశ్రమలసంస్థ శ్రద్ధవహించాలని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ సంజీవయ్య సూచించారు.

రాజస్థాన్‌లో విస్తృతమయిన సర్వే జరిగిందని, ఇతర చోట్ల కూడా ఇలాగే సర్వేచేస్తారని ఆయన తెలిపారు.

ఈ సంస్థ ఏర్పాటు చేసిన ఒక వస్తు ప్రదర్శన ప్రారంభోత్సవ సభలో శ్రీ సంజీవయ్య గత వదేండ్లుగా ఈ సంస్థ అద్దె—కొనుగోలు పథకంవల అరువేల చిన్న యూనిట్టుకు లాభం కలిగించిందని రు. 24 కోట్ల ఖర్చుతో యంత్రాలు సామగ్రి లభించాయని మొత్తం నమోయంలో 60 శాతం దిగుమతి యంత్రాలకే పరిమితమయిందని వివరించారు. పెద్ద పరిశ్రమలకు కావలసిన సామగ్రిని తయారుచేసే ఇచ్చే లఘు పరిశ్రమలకుకూడా ఈ సంస్థ ప్రారంభించిందని చెప్పారు. మిగతా పారిశ్రామిక దేశాలతోపోలిచే కాలం గడుస్తున్నకొలదీ ఇక్కడ కూడా చిన్న పెద్ద పరిశ్రమలమధ్య సమన్వయం సాధించడం అవసరమని ప్రభుత్వ ప్రయోగ రంగాల పారిశ్రామిక సంస్థల మధ్యగల వ్యత్యాసాలు తొలగాలని తెలిపారు.

ఉపరాష్ట్రపతి శ్రీ జకీర్ హుస్సేన్ ప్రదర్శనకు ప్రారంభంచేస్తూ దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెంది వున్న మహారాష్ట్ర రాష్ట్రం అభివృద్ధికి యీ ప్రాజెక్టు వెన్నెముక వంటిదిగా వుంటుంది అని కేంద్రమంత్రి అన్నారు.

గ్రామసీమలకు త్వరితగతిని విద్యుత్ సరఫరా ఆవశ్యకత

కేంద్ర జలవిద్యుత్ మంత్రి ఉద్ఘాటన: కోయ్నా ప్రాజెక్టు తొలి కేంద్రానికి ప్రారంభోత్సవం

కోయ్నా, ఏప్రిల్ 10 :

గ్రామాలకు త్వరితగతిని విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడం ఒక్క సౌకర్యం అవడమేగాక, గ్రామ పరిశ్రమలకు, లఘుపరిశ్రమలకు, పంపు ఇరిగేషన్‌కు గూడా ఇది అవసరం అని ఆయన అన్నారు.

భారతదేశంలో విద్యుచ్ఛక్తి అభివృద్ధికి అపారమైన అవకాశాలు వున్నాయని, దేశంలో దాదాపు 410 లక్షల కిలోవాట్ల విద్యుత్తు జలసంపద ఆధారంగా ఉత్పత్తి చేసుకోగల అవకాశాలు దేశంలో వున్నట్లు నివుణులు తేల్చారని, అదేవిధంగా శక్తి బొగ్గు సంపదలు 11500 కోట్ల టన్నుల దాకా వున్నటు లంచనా చేశారని, ఈ అవకాశాలతో దీర్ఘకాలం విద్యుచ్ఛక్తి అభివృద్ధి చెందించుకునే దానికి విరువు లేకుండా వాడకంలోనికి తెచ్చుకో వచ్చునని కూడా ఆయన చెప్పారు.

ప్రస్తుతం శైశవ అవస్థలో వున్న అణు విద్యుదుత్పత్తి క్రమక్రమంగా బాగాఅభివృద్ధికి రాగల అవకాశాలు వున్నట్లు ఆయన పేర్కొన్నారు.

దేశంలో వున్న ఈ శక్తిసంపత్తిని వినియోగంలోనికి తీసుకువచ్చే నిమిత్తం దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన దగ్గరనుంచి అనేక మైన కృషి జరిగిందనీ, మొదటి ప్రణాళిక ప్రారంభించినప్పుడు 23 లక్షల కిలోవాట్లుగా మాత్రం వున్న విద్యుదుత్పాదన శక్తి మూడవ ప్రణాళిక అంతానికి 1 కోటి కిలోవాట్లు స్థాయిని అందుకొనగల్గిందని శ్రీ అహ్మద్ అన్నారు.

"ఈ 15 సంవత్సరాలలోను దేశంలో విద్యుదుత్పాదన శక్తి వాల్గు రెటు పెరిగింది. 1951 లో విద్యుదుత్పత్తి పరిశ్రమలో పెట్టుబడి 150 కోట్ల రూపాయలు మాత్రమే. మూడవ ప్రణాళిక అంతం అయ్యే నాటికి యీ పరిశ్రమలో పెట్టుబడి 2266 కోట రూపాయలుగా వుంది' అన్నారు.

కోయ్నా ప్రాజెక్టును గురించి మాటాడుతూ బొంబాయి: పూనా నగరాల పరిసరాలలో వున్న పారిశ్రామిక ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడం కోసం ఈ ట్రిజెక్టు సంకల్పించబడినదని, అంతేగాక కొత్తగా అభివృద్ధిలోనికి వస్తున్న సతారా, సోలాపూర్, కొల్హాపూర్ మొదలైన ఇతర జిల్లాలకు ఈ ప్రాజెక్టు వలన లాభం కల్గేట్లు చూడాలన్నది కూడా యీ సంకల్పంలో భాగమేనని శ్రీ అహ్మద్ వివరం చేశారు.

ఈ ప్రాజెక్టును మూడు దశలుగా నిర్మిస్తారు. ఈ మూడు దశలు పూర్తి అయితే ఈ ప్రాజెక్టులో 860 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి వాగల అవకాశం ఏర్పడుతుంది. దేశంలోకల్లా పార

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

ఫారమ్ - STU

1964 ఆంధ్రప్రదేశ్ మోటారు వెహికల్స్ నిబంధనలలోని 315 వ నిబంధన

రాష్ట్ర రవాణాసంస్థ ప్రజల సౌకర్యము దృష్టిలోనుంచుకొని, సమర్థవంతముగా పాలనంతగా, మితవ్యయముతో, నిర్దుష్టమైన రోడ్డు ట్రాన్స్‌పోర్టు సర్వీసుగా ఈ క్రింది షెడ్యూలులో తెలిపిన ప్రాంతము/మార్గమునకు సంబంధించిన ట్రాన్సుపోర్టు మార్గములను ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్‌వారి నిర్వహణలో నడపదలచియున్నది.

ఈ క్రింది II వ షెడ్యూలులో వివరించినట్లు రాష్ట్ర రవాణాసంస్థచే ఒక పథకము తయారుచేయబడి 1939 మోటారు వెహికల్స్ చట్టముయొక్క సెక్షను 68 సి. ప్రకారం ప్రజల యెరుక నిమిత్తము యిందు ప్రకటించబడుచున్నది.

షెడ్యూలు I

1.	మార్గము (మార్గము పేర్లు, బయలు దేరు స్థలము మార్గమధ్యమునగల స్టేషనులు, మార్గము పొడవు)	చిత్తూరునుండి శ్రీశైలందాకా (వయా) రాయచోటి, కడప, నంద్యాల, ఆత్మకూరు, దోర్నాల, శ్రీశైలం 440 కి.మీ.
2.	ప్రాంతము (మార్గము పేర్లు, బయలు దేరు స్థలము, మార్గమధ్యమునగల స్టేషనులు, మార్గము పొడవు)	చిత్తూరునుండి శ్రీశైలందాకా (వయా) రాయచోటి, కడప, నంద్యాల, ఆత్మకూరు, దోర్నాల, శ్రీశైలం 440 కి.మీ.
3.	టవున్ సర్వీసా లేక మఫిషియల్ సర్వీసా లేక రెండూనా ?	మఫిషియల్.
4.	ఒక్కొక్క మార్గమున ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికముగా లేక మరొక విధముగా మినహాయించి రాష్ట్ర రవాణా సంస్థచే నడుపదలచిన బండ్ల గరిష్ఠ కనిష్ఠ సంఖ్య.	మార్గమున ఆయా భాగములలో ప్రస్తుతము స్టేజికారేజి పర్మిట్లు కలిగియున్న వ్యక్తులు మరియు స్టేజి కారేజి పర్మిట్లు పొందగల వ్యక్తులు తప్ప మిగతావారిని, పూర్తిగా మినహాయించి ఈ క్రింది సంఖ్యలో బండ్లు నడపదలచి యున్నారు : ఎ) గరిష్ఠ సంఖ్య 4 బి) కనిష్ఠ సంఖ్య 2 సి) తరహా సెలూన్ డి) కెపాసిటి 31—49.
5.	ఒక్కొక్క మార్గమున ఇతర వ్యక్తులను పూర్తిగా, పాక్షికముగా లేక మరియొక విధముగా మినహాయించి రాష్ట్ర రవాణా సంస్థచే నడుపదలచిన గరిష్ఠ కనిష్ఠ ట్రిప్పుల సంఖ్య.	మార్గమున ఆ యా భాగములలో స్టేజికారేజి పర్మిట్లు కలిగియున్న మరియు పొందగల వ్యక్తులు తప్ప మిగతావారిని పూర్తిగా మినహాయించి ఈ క్రింది తెలిపిన సంఖ్యలో ఒక్కొక్క వైపుకు ట్రిప్పులు నడుపబడును : ఎ) గరిష్ఠ సంఖ్య 2 బి) కనిష్ఠ సంఖ్య 1
6.	ప్రత్యేక సమయములలోను, మరియు సర్వీసులసక్రమ నిర్వహణకును రిజర్వులో నుంచబడు బండ్ల సంఖ్య.	షెడ్యూల్డు సర్వీసుల సక్రమ నిర్వహణకు, ప్రత్యేక సమయములలో నడుపుటకును అవసరములనుబట్టి 12½% రిజర్వులో యుంచబడును.
7.	బండ్లకు కావలసిన వసతి మరామతులు మెయింటనెన్సు వగైరాలకు చేయదలచిన నిర్మాణపు ఏర్పాట్లు	ప్రస్తుతము చిత్తూరు, కడపలలోగల డిపోలు, బస్సులు నిల్వియుంచుటకు, మెయింటనెన్సుకు, మరామతులకు తగు వసతులు కల్పించును. ముఖ్యకూడలి స్థలములలో బస్‌స్టేషన్లు, వేసైడ్ షెల్టర్ల నిర్మాణము తలపెట్టబడినది. అంతేకాక దేవనికాలములో ముఖ్యమైన స్థలములలో త్రాగునీటి సౌకర్యముకూడ కల్పించబడును. బస్‌స్టేషన్‌లు నిర్మించదలచిన ముఖ్య కూడలి స్థలములలో టైంటేబిల్ బోర్డులు ప్రదర్శించబడును. న్యూస్‌పేపరు పార్శెళ్లు, అన్ అకంపెనీడ్ పార్శెళ్లు, పోస్టల్ మెయిల్ సంచులు, పాసెంజర్లు, వారి స్వంతలగేజీలతో పాటుగా అనుమతించబడును.
8.	ప్రయాణికుల సౌకర్యమునకు, వసతులకు చేయదలచిన ఏర్పాట్లు	
9.	మార్గమునగల స్టాండులలోనూ, హాల్టులలోనూ బస్సుల రాకపోకల తెల్పు పట్టీలు వుంచుటకు చేయదలచిన ఏర్పాట్లు.	
10.	ప్రయాణికులతోపాటు గూడ్సు (సరకులు) కూడ తీసుకొనివెళ్లుటకు అనుమతించబడునా?	
11.	రాష్ట్ర రవాణాసంస్థచే యివ్వదలచిన యితర సమాచారము.	

(వి. పి. రామారావు)

స్టేషన్: ముషీరాబాద్ హైదరాబాద్. } హోదా : చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్, (స్టేట్ ట్రాన్సుపోర్టు అండర్ టేకింగ్)

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

ఫారమ్ - STU

1964 ఆంధ్రప్రదేశ్ మోటారు వెహికల్స్ నిబంధనలలోని 315 వ నిబంధన

రాష్ట్ర రవాణాసంస్థ ప్రజల సౌకర్యము దృష్టిలోనుంచుకొని సమర్థవంతముగా, పాలనంతగా, మితవ్యయముతో, నిర్దుష్టమైన రోడ్డు ట్రాన్స్‌పోర్టు సర్వీసుగా ఈ క్రింది I వ షెడ్యూలులో తెలిపిన ప్రాంతము/మార్గమునకు సంబంధించిన ట్రాన్సుపోర్టు మార్గములో ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్‌వారి నిర్వహణలో నడపదలచియున్నది.

ఈ క్రింది II వ షెడ్యూలులో వివరించినట్లు రాష్ట్ర రవాణాసంస్థచే ఒక పథకము తయారుచేయబడి 1939 మోటారు వెహికల్స్ చట్టముయొక్క సెక్షను 68 సి. ప్రకారం ప్రజల యెరుక నిమిత్తము యిందు ప్రకటించబడుచున్నది.

షెడ్యూలు I

1.	మార్గము (మార్గము పేర్లు, బయలు దేరు స్థలము మార్గమధ్యమునగల స్టేషనులు, మార్గము పొడవు)	చిత్తూరునుండి శ్రీశైలందాకా (వయా) రాయచోటి, కడప, నంద్యాల, ఆత్మకూరు, దోర్నాల, శ్రీశైలం 440 కి.మీ.
2.	ప్రాంతము (మార్గము పేర్లు, బయలు దేరు స్థలము, మార్గమధ్యమునగల స్టేషనులు, మార్గము పొడవు)	
3.	టవున్ సర్వీసా లేక మఫిషియల్ సర్వీసా లేక రెండూనా ?	
4.	ఒక్కొక్క మార్గమున ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికముగా లేక మరొక విధముగా మినహాయించి రాష్ట్ర రవాణా సంస్థచే నడుపదలచిన బండ్ల గరిష్ఠ కనిష్ఠ సంఖ్య	మార్గమున ఆ యా భాగములలో ప్రస్తుతము స్టేజికారేజి పర్మిట్లు కలిగియున్న వ్యక్తులు మరియు స్టేజి కారేజి పర్మిట్లు పొందగల వ్యక్తుల తప్ప మిగతావారిని' పూర్తిగా మినహాయించి ఈ క్రింది సంఖ్యలో బండ్లు నడపదలచి యున్నారు : ఎ) గరిష్ఠ సంఖ్య 4 బి) కనిష్ఠ సంఖ్య 2 సి) తరహా సెలూన్ డి) కెపాసిటి 31—49.
5	ఒక్కొక్క మార్గమున ఇతరవ్యక్తులను పూర్తిగా, పాక్షికముగా లేక మరియొక విధముగా మినహాయించి రాష్ట్ర రవాణాసంస్థచే నడుపదలచిన గరిష్ఠ కనిష్ఠ ట్రిప్పుల సంఖ్య	మార్గమున ఆ యా భాగములలో స్టేజికారేజి పర్మిట్లు కలిగియున్న మరియు పొందగల వ్యక్తులు తప్ప మిగతావారిని పూర్తిగా మినహాయించి ఈ క్రింది తెలిపిన సంఖ్యలో ఒక్కొక్క వైపుకు ట్రిప్పులు నడుపబడును : ఎ) గరిష్ఠ సంఖ్య 2 బి) కనిష్ఠ సంఖ్య 1
6.	ప్రత్యేక సమయములలోను, మరియు సర్వీసులసక్రమ నిర్వహణకును రిజర్వులో నుంచబడు బండ్ల సంఖ్య	షెడ్యూల్డు సర్వీసుల సక్రమ నిర్వహణకు, ప్రత్యేక సమయములలో నడుపుటకును అవసరములనుబట్టి 12½% రిజర్వులో యుంచబడును.
7.	బండ్లకు కావలసిన వసతి మరామతులు మెయింటనెన్సు వగైరాలకు చేయదలచిన నిర్మాణపు ఏర్పాట్లు	ప్రస్తుతము చిత్తూరు, కడపలలోగల డిపోలు, బస్సులు నిల్వియుంచుటకు, మెయింటనెన్సుకు, మరామతులకు తగు వసతులు కల్పించును. ముఖ్యకూడలి స్థలములలో బస్‌స్టేషన్లు, వేసైడ్ షెల్టర్ల నిర్మాణము తలపెట్టబడినది. అంతేకాక దేవనికాలములో ముఖ్యమైన స్థలములలో త్రాగునీటి సౌకర్యముకూడ కల్పించబడును. బస్‌స్టేషన్‌లు నిర్మించదలచిన ముఖ్య కూడలి స్థలములలో టైంటేబిల్ బోర్డులు ప్రదర్శించబడును. న్యూస్‌పేపరు పార్శెళ్లు, అన్ అకంపెనీడ్ పార్శెళ్లు, పోస్టల్ మెయిల్ సంచులు, పాసెంజర్లు, వారి స్వంతలగేజీలతో పాటుగా అనుమతించబడును.
8.	ప్రయాణికుల సౌకర్యమునకు, వసతులకు చేయదలచిన ఏర్పాట్లు	
9.	మార్గమునగల స్టాండులలోనూ, హాల్టులలోనూ బస్సుల రాకపోకల తెల్పు పట్టీలు వుంచుటకు చేయదలచిన ఏర్పాట్లు.	
10.	ప్రయాణికులతోపాటు గూడ్సు (సరకులు) కూడ తీసుకొనివెళ్లుటకు అనుమతించబడునా?	
11.	రాష్ట్ర రవాణాసంస్థచే యివ్వదలచిన యితర సమాచారము.	

(వి. పి. రామారావు)

స్టేషన్: ముషీరాబాద్ హైదరాబాద్. } హోదా : చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్, (స్టేట్ ట్రాన్సుపోర్టు అండర్ టేకింగ్)

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ

మాస్కో, ఏప్రిల్ 9: ప్రధానమైన దేశీయ విదేశీయ విధానాలలో ఏ విధమైన మార్పులు సూచించకుండానే సోవియట్ కమ్యూనిస్టు పార్టీ 23 వ కాంగ్రెస్ నిన్న యిక్కడి సమాప్తమైనది.

కాంగ్రెస్‌లో ప్రసంగించిన వారుక లందరూ గత 48 సంవత్సరములుగా సోవియట్ వ్యవస్థ ఏ ఆదర్శాల మీద ఆధారపడుతూ వచ్చిందో ఆ ఆదర్శాలకు భంగం రానీయరాదో, ఇది ఎంతైనా అవసరమనీ అనేక పర్యాయాలు ఉద్ఘాటించారు. కాంగ్రెస్ సభ పూర్తి అయ్యే సరికి ఇదే ప్రధాన విషయంగా కనిపించింది.

కాంగ్రెస్‌కు హాజరైన 5000 మంది ప్రతినిధులూ కాంగ్రెస్ వంచేశాన్ని నేడు పారీ కార్యకర్తలలో ప్రచారం చేయటం ప్రారంభించారు. ఈ ప్రతినిధులు 120 లక్షల పార్టీ సభ్యులకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. విప్లవతత్వం స్మృతిపథంనుండి మరుగున పడి పోతున్న దేశంలో ప్రజలలో కమ్యూనిజం ఎడల పునరుత్సాహం కలిగించే బాధ్యతను ఈ ప్రతినిధులకు అప్పగించటం జరిగింది.

పదిరోజులు జరిగిన పార్టీ కాంగ్రెస్ సమావేశానికి సంబంధించి ఈ ప్రతినిధులు పార్టీ కార్యకర్తలతో చెప్పటానికి పెద్ద విశేషాలేమీ లేవు. అయినా వారికి పార్టీ కార్యకర్తలలో క్రమశిక్షణను బాగా పెంపొందించవలసిందనీ కమ్యూనిజం ఎడల ఉత్సుకతను పెంచవలసిందనీ ఆదేశించటం జరిగింది.

విదేశాంగ విధానంపై పార్టీ కాంగ్రెస్‌లో జరిగిన ప్రసంగాలను జాగ్రత్తగా పరిశీలించిన దవుత్యవర్గాలవారు ఆ విషయంలో మార్పు వచ్చే సూచనలు ఏవీ లేవని అభిప్రాయపడుతున్నారు.

శాంతియుత సహజీవనమే సోవియట్ ప్రభుత్వ విధానమని మళ్ళీ చెప్పటం జరిగింది. అయితే అణువిదేతత్వంగల దేశాలతో సోవియట్ యూనియన్ ఎప్పుడూ సహజీవనం నెరపబోదని శ్రీ బ్రెజ్నేవ్ అన్నారు.

క్రెమ్లిన్‌కు ముఖ్య ప్రత్యర్థులు అమెరికా, పశ్చిమజర్మనీలు. యిదే పరిస్థితి యింకా కొనసాగుతున్నది. అయితే కాంగ్రెసూన ఇతోధిక సత్సంబంధాలు వెలకొనగలవనే ఆశాభావాన్ని పార్టీ ప్రతినిధులు వెల్లడిస్తున్నారు.

వియత్నాం విషయంలో కమ్యూనిస్టులకు రష్యాసహాయం పెరుగగలదని వారు అన్నారు.

సోవియట్ కాంగ్రెస్‌కు హాజరు కావటానికి చైనా నిరాకరించటం రష్యా చైనా విభేదాలు కాంగ్రెస్ సమావేశ కాలంలో తెరమరుగైనాయి.

పాంజిస్, ఏప్రిల్ 10: శ్రీ కకోర్డ్కర్ అదృశ్యం ఉదంతంపై అమాయకులపై అకారణంగా ఆరోపణలు చేసినందుకు గోవా డయ్యు, డామన్ ప్రాంతీయ కాంగ్రెసు సంఘం నిర్బంధంగా క్షమాపణలు చెప్పుకొన్నది.

శ్రీ కకోర్డ్కర్ ఋషికేశ్‌లో క్షేమంగా వున్నందుకు సంఘం ఆనందాన్ని వ్యక్తం చేసింది. ఆయన అదృశ్యం పట్ల ఆందోళన వెలిబుచ్చినవారందరికీ కృతజ్ఞత వెల్లడించింది.

నెల్లూరు మునిసిపాలిటీ

ఈ ఆఫీసుయొక్క 26-3-66 తేదీగల ప్రకటన ననుసరించి, కోటమిట్ట మరికివాడ క్లీయరెన్సు స్కీముక్రింద కట్టదలచిన 175 యిండ్ల పనికై టెండర్లు అందుకొనుటకు నిర్ణయించిన ఆఖరుతేదీని మరల యిప్పుడు 30-4-66 సాయంత్రము 4 గంటలవరకు పొడిగించడమైనది. టెండరు పెడ్యూళ్లు కొనుటకు ఆఖరుతేదీ 27-4-66. ఇతర వివరములకు 15-3-66 తేదీగల టెండరు నోటీసు చూడగోరడమైనది.

నెల్లూరు 6-4-66 } ఎస్. ఎం. మూర్తుజా, మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అమ్మకము

గ్రేడుచేసిన తాజాకోడిగ్రుడ్లు సరఫరాకు పేట కమ్మహాస్టలు ప్రక్కనున్న ప్రభుత్వ కోళ్ల మార్కెటింగ్ సెంటరులో ఉదయము 10 గంll నుండి సాయంత్రము 5 గంllవరకు, ఉదయము 8 గంll నుండి 10 గంll వరకు పశువుల అస్పత్రిలోను, సాయంత్రము 4 గంll నుండి 5 గంll వరకు సూర్యారావుపేట పాల సరఫరా కేంద్రములోను అమ్మబడును.

Project Officer,
Poultry Production. cum-Marketing Centre, Vijayawada-2.

విదేశాలలో పాక్ దుష్ప్రచారం ఎదుర్కొనేందుకు తగు చర్యలు

రాయబారులకు ప్రభుత్వ ఆదేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:

పాకిస్తాన్‌లో ఇటీవల జరగవస్తున్న ఘోరణులు తాష్కెంట్ ఆశయానికి విరుద్ధమైనవన్న విషయాన్ని భారత ప్రభుత్వం విదేశాలలోని తమ రాయబార కార్యాలయాలకు తెలియజేసింది.

భారత వ్యతిరేక ప్రచారాన్ని ఎదుర్కోవడానికి, యదార్థాలను తెలియబరచడానికి, గట్టి చర్యలు తీసుకోవలసిందిగా కోరింది.

బెంగాలు అల్లర్ల దర్యాప్తు సంఘం

తమకు సంబంధంలేదని వామపక్షాల ప్రకటన

కలకత్తా, ఏప్రిల్ 10: బెంగాలులో ఇటీవలి అల్లర్లనుగూర్చి విచారించడానికి రాష్ట్రప్రభుత్వం నియమించిన త్రిసభ్య సంఘంగాని, ఆసంఘం పరిశీలనాంశాలు గాని తమకు ఆమోదకరంగావని వామపక్ష ఐక్యసంఘటన నిన్న ప్రకటించింది.

ఈ దర్యాప్తు సంఘానికి మాజీ హైకోర్టు ప్రధానన్యాయమూర్తి శ్రీ సూర్జిత్ లాహిరీ అధ్యక్షులు. అల్లరులకుకారణాలు, దవుర్జన్యాల స్వభావం, పోలీసుకాల్పులు వీటిని గురించి దర్యాప్తుజరిపి, యిలాంటి సంఘటనలు జరుగకుండా తీసుకోవలసిన చర్యలను సూచించాలని ప్రభుత్వం ఆదేశించివున్నది. ఈ సంఘంలో మిగిలిన యిరువురు సభ్యులు శ్రీ పంచకోలీ సర్కార్, శ్రీ ప్రకాశ్‌చంద్రమల్లిక్‌లు. వీరిరువురూకూడా మాజీ హైకోర్టు జడ్జీలే.

ఐక్యసంఘటన ప్రతినిధి ఒకరు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, యీ సంఘాన్ని నియమించేప్పుడుగాని, పరిశీలనాంశాలను ఖరారు చేసేటప్పుడుగానీ రాష్ట్రప్రభుత్వం తమతో సంప్రదించలేదని చెప్పారు. ప్రజలకు పూర్తి విశ్వాసం వున్నవారే దర్యాప్తు సంఘంలో వుండాలనీ దర్యాప్తు నివేదికను రెండు మాసాలలోగా ప్రకటించాలని ఐక్యసంఘటన కోరుతున్నట్లు ఆయన వివరించారు.

ఈరెండు అభ్యర్థనలను రాష్ట్రప్రభుత్వం పన్నించనందున యీ వివరణతో తమకు నిమిత్తంలేదని యీ ప్రతినిధి స్పష్టం చేశారు.

తాష్కెంట్ ప్రకటనను ప్రక్కకుపెట్టి, కాశ్మీరు సమస్యను తిరిగి లేవదీసి భారత్‌తో సంబంధాలు మామూలు స్థితికి రావడాన్ని విరోధించేందుకు పాకిస్తాన్ చేస్తున్న ప్రయత్నాలవల్ల ఇక్కడ ఆందోళన ఎక్కువవుతున్నది.

తాష్కెంట్ ప్రకటన ప్రకారం జరుగవలసివున్న కృషికి కాశ్మీరు సమస్య గురించి జరుగవలసివున్నకృషికి ఎక్కడా సంబంధం లేదని భారత్‌కు ఇది ఎంతమాత్రం అంగీకారం కాదని ఇక్కడి అధికార వర్గాలవారు భావిస్తున్నారు. తాష్కెంట్ ఒప్పందం అమలు గురించి మంత్రుల స్థాయిలో చర్చకు మరో సమావేశం ఇప్పట్లో జరిగే అవకాశం అంత ఆశాజనకంగా లేదని తెలుస్తున్నది.

పాకిస్తాన్ మొండి వైఖరివల్ల గత సమావేశం ఫలితాన్నివ్వలేకపోయింది. ఇక ఇప్పుడు మరో సమావేశం గురించి ఎలా తీసుకోవలసింది పాకిస్తాన్ మాత్రమేనని న్యూఢిల్లీ అభిప్రాయం. మరో సమావేశం జరగాలని పాకిస్తాన్ సూచిస్తే అప్పుడు కాశ్మీర్ ప్రశక్తి రావాలని గత సెప్టెంబరు పోరాట ఫలితంగా ఉత్పన్నమయిన సమస్యలతోపాటు— కూడా గట్టిగా పట్టు పట్టగలమని ఇక్కడ అధికారవర్గాలవారు భావిస్తున్నారు.

తాష్కెంట్ ప్రకటన ప్రకారం కాశ్మీరు సమస్య కూడా చర్చించాలని పాకిస్తాన్ అర్థం చెప్పడం తప్పు అనీ అసలు ఆ ప్రకటనకు అర్థం అదికాదనీ, పరిస్థితుల పట్టిడి కూడా లేదనీ వీరు చెప్తున్నారు. ఇంతకూ ఆ ప్రకటనలో రెండు పక్షాలు తమ తమ అభిప్రాయాలు వెల్లడించడం జరిగిందనే వున్నదని, కాశ్మీరు ప్రసక్తే లేదని వాదిస్తున్నారు.

కాశ్మీరును చర్చించలేమని భారత ప్రభుత్వం ఎన్నడూ చెప్పి ఉండకపోయినా, తాష్కెంట్ సమావేశంలో ఉభయ పక్షాలు తీసిన నిర్ణయాలు చేస్తేరు అభిప్రాయాలు వెల్లడించ ఉన్నందున, తిరిగి భారత త్వరలో ఆ ప్రసక్తి తీసుకు రాదలచడం పట్టదా అని కూడా వీరు అంటున్నారు. తాష్కెంట్‌లో పాక్ వైఖరిలో కనుపించిన స్వేచ్ఛాభావం, ఆ పిదప నాలుగైదు వారాలపాటు పాకిస్తాన్ ఆ వప్పందం అమలులో చూపిన శ్రద్ధ ఫలితంగా పాకిస్తాన్ నిజాయితీగా వ్యవహరించి పక్కందాన్ని వ్యయంగా అమలు చేస్తుందని అధికారవర్గాలవారు భావించారు. కాని మళ్ళీ తమధ్య తాష్కెంట్ సమావేశానికిముందు వుండిన వైఖరినే ప్రదర్శించడం బాధనూ, ఆశ్చర్యాన్ని కలిగించింది.

పాకిస్తాన్ ఇలా తిరిగి పొడానికి కొన్ని కారణాలను అభిజ్ఞవర్గాలవారు చెప్తున్నారు. ఒకటి, దేశంలో అంతరంగిక పరిస్థితి. అంగాన్ సైన్యపు ఉపసంహరణను నిరసిస్తూ వర్తమాన పాకిస్తాన్‌లో విద్యార్థులు ప్రదర్శనలు జరపడం అయూబ్‌ఖాన్‌కు చికాకు కలిగించింది. రెండు తూర్పు పాకిస్తాన్‌లో స్వయం పరిపాలనకై పోగ ఉద్యమంలో పాక్ అధ్యక్షునిపై తీవ్ర మలుపు ఆందోళన కలిగించింది. ఇక భారత్ వ్యతిరేకత రెచ్చగొట్టడం ద్వారానే ఈ కష్టనష్టాలను ఎదుర్కోవాలని అయూబ్ ఖాన్‌కు వాదాని పిపి అభిప్రాయం. అయూబ్, భుట్టోల ధోరణులు వేరన్న వాదాన్ని ఈ అభిజ్ఞవర్గాలవారు త్రోసిపుచ్చుతున్నారు. అయూబ్ అనుమతి లేనిదే ఏ విధానాన్ని వైఖరిని భుట్టో అనుసరించలేరని వీరి భావం ఉన్నది.

ఇటీవల చైనా అధ్యక్షునికి ఇచ్చిన ఘన స్వాగతంతో పాకిస్తాన్ తాష్కెంట్ ప్రకటనలో తాను ఇంగితలేనిదిపోనుకుంటే మిగిలివున్న కాస్త మంచినీ కూడా పూర్తిగా వాడనం చేయడానికే పూనుకొన్నట్లు స్పష్టమవుతున్నది. చైనాబ్కాక్టే తాష్కెంట్ ప్రకటనను వ్యతిరేకించింది. పాక్ చైనా రాజకీయ ఇంకా సన్నిహితమైనవే కనిపిస్తున్నాయి. తాష్కెంట్ వప్పందాన్ని పూర్తిగా ధ్వంసం చేయడానికే ఆ ఇద్దరు కృషి చేస్తున్నట్లు తెలుస్తున్నది.

టూరిస్ట్ బస్సు ఉదంతం

అధికారుల, విద్యార్థి వర్గాల వివరణ

విజయవాడ, ఏప్రిల్ 9: నిన్న ఉదయం బస్సు ప్రమాదానికి బలి అయిన పాలిటెక్నిక్ విద్యార్థి శ్రీ ఐ. శ్రీరామచంద్రమూర్తి మృతదేహానికి అతని బంధువులు నిన్న రాత్రి సంస్కార కర్మకాండ ముగించారు.

ఆ మృతదేహాన్ని పూరేంపుతో తీసికెళ్లి సంస్కార కర్మకాండ చేయించాలని విద్యార్థులు ఆ మృతదేహాన్ని తమకు అప్పగించవలసిందిగా అర్థించారుగాని, బంధువులు అందుకు అంగీకరించలేదు.

పోలీసులు చాలా ఆలస్యంగా ఈ దుర్ఘటన జరిగిన ప్రదేశానికి వచ్చారని, పాలిటెక్నిక్ కాలేజి ప్రిన్సిపాల్‌వంటి గెజిటెడ్ ఆఫీసరు ఫోన్‌చేసినా పోలీసులు వెంటనే తగు చర్య తీసుకోలేదని విద్యార్థులు ఆరోపణచేస్తున్నారు. బెంజి కంపెనీ ఉద్యోగస్తుడు ఈ ప్రమాదానికి కారణంకాబట్టి విద్యార్థి కుటుంబానికి బెంజి కంపెనీ అధికారులు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. పోలీసు అధికారులు లాఠీచార్జీ చేశారని, అందుమూలంగా కొందరు విద్యార్థులకు కొందరు అధ్యాపకులకు కూడ కొద్ది దెబ్బలు తగిలాయని అందువల్ల పోలీసు అధికారులు క్షమాపణచెప్పాలని విద్యార్థులు కోరుతున్నారు.

పోలీసు అధికారులు జాగుచేశారన్నది కేవలం నూటికి నూరు పాళ్లు అసత్య విజయవాడ ప్రకారం నిజం కాకపోయినా అవిషయంలో తాలూకా పోలీసుస్టేషన్‌కు, కంట్రోలు రూముకు సంబంధించినవారిపైన చర్యలు తీసుకోవానికి బిల్లా పోలీసు సూపరింటెండెంటు తమ సంసిద్ధతను ప్రకటించారు. కాని పోలీసులు ఎంతోశాంతంతో వ్యవహరించారని, బెంజి కంపెనీమీద రాళ్ళురువ్వుతున్న సమయంలో పోలీసులు లాఠీలు విసురుకుంటూ గుంపును తరిమివేయటం జరిగిందని అంటే కాని లాఠీచార్జీ చేయలేదని పోలీసు సూపరింటెండెంటు శ్రీ టి. పార్థసారథి 'ఆంధ్రపత్రిక' ప్రతినిధితో చెప్పారు. తగిన సమయంలో స్థానికశాసనసభ్యులు డాక్టర్ టి.వి.ఎస్. చలపతిరావు ఆ స్థలానికి వచ్చి విద్యార్థులను ప్రశాంతచిత్తులు చేయటానికి కృషిచేశారని అందుకు ఆయనకు తమ కృతజ్ఞత తెలుపుతున్నామని పోలీసు సూపరింటెండెంటు తెలియజేశారు. శ్రీ గోరాగారుకూడ కొంత కృషిచేశారని తెలియజేశారు.

బెంజి కంపెనీ అధికారులు విద్యార్థి మరణంపట్ల తమ విచారం ప్రకటించారని పాను భూతిగా తమ కార్యాలయాన్ని మూసివేశారని విద్యార్థి స్మృతిచిహ్నంగా అత్యుత్తమ స్థాయిలో మార్కులు సాధించుకున్న పాలిటెక్నిక్ విద్యార్థికి ఒక బహుమతి ఇవ్వటానికి సంకల్పించినట్లు తెలుస్తోంది.

ఈ రోజు ఉదయం శ్రీ జొన్నలగడ్డ రామలింగయ్య పోలీసుచర్యకు నిరసనగా నివాదాలు చేసుకుంటూ ఒక పూరేంపు జరిపారు. దేవస్థాన బస్సుడ్రయివరును కూడా పోలీసు అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు. విద్యార్థులు నేటి ఉదయం పూరేంపుగా శాసన సభ్యుడు డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు నివాసంవద్దకు వచ్చి నిన్న విద్యార్థులపై పోలీసు లాఠీచార్జీ గురించి న్యాయవిచారణ జరిగేటట్టు చూడవలసిందని కోరారు. తగు సహాయం చేయిస్తానని శ్రీ చలపతిరావు వారికి ఇచ్చారు.

రాజస్థాన్ శాసనసభ ఉదంతం

జయపూర్, ఏప్రిల్ 9: రాజస్థాన్ శాసనసభలో గవర్నర్ ప్రసంగం కొనసాగకుండా ప్రతిబంధకాలు కల్పించినందుకుగాను సభాపతిచేత సభనుంచి బహిష్కరింపబడిన సభ్యుల విషయమై ఒక ప్రతినిధిబృందానికి రాష్ట్రపతి దర్శనం ఇచ్చినంతమాత్రం చేత ఉపయోగకరమైన ప్రయోజనం ఏమీ ఉండదని రాష్ట్రపతి కార్యదర్శి శ్రీ గుణదేవయ, రాజస్థాన్ శాసనసభ ఎస్. ఎస్. పి. సభ్యుడైన శ్రీ మటిక్ చంద్ సురానాకు వ్రాసిన ఒక ఉత్తరంలో విశదం చేశారు.

మార్చి 23 వ తేదీ విషయాన్నిగూర్చి లోక్‌సభలో దేశీయాంగశాఖలో మంత్రి ఇచ్చివున్న సమాధానాన్ని, రాజ్యసభలో శ్రీ భవాన్‌సేన్ ఇచ్చిన సమాధాన వివరణంపై మార్చి 28 వ మంత్రి ఇచివున్న సమాధానాన్ని మాదవలసిందిగా శ్రీ గుణదేవయ యీ ఉత్తరంలో శ్రీ మటిక్‌చంద్‌ను కోరారు.

"ఈ పరిస్థితులలో అ విషయాన్నిగూర్చి ఒక ప్రతినిధి వర్గానికి రాష్ట్రపతి దర్శనం ఇవ్వడం వలన ప్రయోజనం ఏమీలేదు" అని శ్రీ గుణదేవయ తమ యీ ఉత్తరంలో విశదం చేశారు.

క్రీడారంగం:

బెంగుళూర్ పై హైదరాబాద్ XI గెలుపు: నెహ్రూ ట్రోఫీ ఫుట్‌బాల్

ఎర్నాకులం, ఏప్రిల్ 10: నెహ్రూ ట్రాఫీ ఫుట్‌బాల్ టోర్నమెంటులో ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ 1X నిన్న హిందూస్తాన్ ఎయిర్ క్రాఫ్ట్ లిమిటెడ్ హైదరాబాద్ ఎ. ఎల్.. బెంగుళూరును 2—1 గోలులతో వోడించి సెమి ఫైనల్‌లో ప్రవేశించింది.

ఈ గోలులన్నీ ప్రథమార్థంలోనేవచ్చాయి.

తాడేపల్లిగూడెం సహకార సంస్థ గిడ్డంగులు

మంత్రి శ్రీ తోట రామస్వామిచే ప్రారంభోత్సవం

రాజమండ్రి, ఏప్రిల్ 7: ఆంధ్రప్రభుత్వ సహకార శాఖామాత్యులు శ్రీ తోటరామస్వామి మొన్న ఉదయం రామచంద్రపురం తాలూకా తాడేపల్లిగూడెములో—మార్కెటింగు సొసైటీ వారిచే నూతనంగా నిర్మించబడ్డ ధాన్యపు గిడ్డంగికి ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ బోడా వెంకటరత్నం అధ్యక్షత వహించారు. ఉద్యమం యొక్క ఆశయములను నిర్వాహకులు అర్థంచేసుకుని చిత్తశుద్ధితో అమలుచేసి స్వార్థమును పరిమితిలో నుంచగలిగితే లోకానికెంతో కల్యాణ మొనగూర్చిన వారవుతారనివారు ఉద్బోధించారు.

ముందుగా మార్కెటింగు సొసైటీ అధ్యక్షులు శ్రీ ఇనుపకోళ్ల వెంకట్రావుచౌదరి స్వాగతం చెప్పారు. జిల్లాలోని సహకార కేంద్ర బ్యాంకుల అధ్యక్షులు శ్రీ ఉండవల్లి సత్యనారాయణమూర్తి (రామచంద్రపురం) శ్రీ వంతం రాజారావు (కాకినాడ) శాసనసభ్యులు శ్రీ పాలచర్ల వసనరామున్న డాక్టర్ నందివాడ సత్యనారాయణగారలు రాజమండ్రి వినిమయ దార్ల సహకార సంస్థ అధ్యక్షులు శ్రీ వాడ్రేవు బాపిరాజు, జాయింటు రిజిస్ట్రార్ శ్రీ ఉస్మాన్ ప్రభృతులీసభలో పాల్గొన్నారు. మంత్రిగారికి తాడేపల్లిగూడెంలోనిమార్కెటింగు సొసైటీ సహకారస్టోర్సు— కార్మికసహకార సంస్థ ఉద్యోగుల సంఘం— పంచాయతీబోర్డు— సేవా సహకారసంఘముల తరపున సన్మానపత్రాలు సమర్పింపబడ్డాయి.

గగనానంద ఆశ్రమనిర్వాహకులు ప్రకాశానందభారతి స్వామి తమ ఆశ్రమానికి దాన మివ్వబడ్డ భూములు క్రమంగా అన్యాక్రాంతంలో వున్న వైనం మంత్రికి నివేదించారు.

31ఏళ్లక్రిందట తాడేపల్లిగూడెంలోధాన్యంపై అప్పు యిచ్చి అమ్మక

డయరీ సైన్సు కాలేజి నేషనల్ డయరీ రిసర్చు ఇన్‌స్టిట్యూట్ ప్రవేశపు నోటీసు

నేషనల్ డయరీ రిసర్చు ఇన్‌స్టిట్యూట్, కర్నాల్‌నందలి డయరీయింగ్‌లో ఎం. ఎస్‌సి., డైరీయింగ్‌లో బి. ఎస్‌సి. (డయరీ టెక్నాలజీ) డైరీయింగ్‌లో బి ఎస్‌సి, (డయరీ ఫార్మ్ మేనేజ్‌మెంట్) బి. డి. డి. (డయరీ టెక్నాలజీ) కోర్సులందలి మొదటి యేడాది తరగతులయందును, మరియు అనారీ రిసర్చు వర్కర్లందును ప్రవేశములను పదవ క్లాసుతో స్టైపెండ్ నేషనల్ డయరీ రిసర్చు ఇన్‌స్టిట్యూట్ హోమ్ బిరోజ్ అడగడి పి. ఒ. బెంగుళూరు-నందలి బి.డి.డి. (డయరీ ఫార్మ్ మేనేజ్‌మెంట్) బి. డి. డి. (డయరీ టెక్నాలజీ) కోర్సులందలి మొదటి యేడాది తరగతులకును, అనారీ రిసర్చు వర్కులు గాను ప్రవేశము పొందగోరు వారినుండియు దరఖాస్తులు కోరబడుచున్నవి.

ప్రింటుచేసియున్న ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తు ఫారము కావలసినవారు ప్రిన్సిపాల్, డయరీ సైన్సు కాలేజి, నేషనల్ డయరీ రిసర్చు ఇన్‌స్టిట్యూట్, కర్నాల్ మరియు అప్లికేషన్—ఇన్‌ఛార్జి పదవ రీజనల్ స్టేషన్ యొక్క నేషనల్ డయరీ రిసర్చు ఇన్‌స్టిట్యూట్, కౌనూర్‌లోగాని, అలుగడి పి. ఒ. బెంగుళూరువారినుండి రు. 1—10 (క్రాస్డ్ పోస్టల్ ఆర్డరుద్వారా) పొందవచ్చును. మనియార్డరు అంగీకరింపబడదు. ఇండియాలో డైరీ కోర్సులపై ఇవ్వబడు వివరణ పూర్తి వివరములన్నియు డైరీ ప్రొడ్యూసింగ్ ఇండియావారి హాండ్ బుక్‌నందు వివరింపబడియున్నవి. దీనిరేటు. 2/— విడిగా (క్రాస్డ్ పోస్టలు ఆర్డరు రూపములో పంపి పొందవలెను.

ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తు ఫారములను పంపు అభ్యర్థనలో పింక్ అట్టను (వాసి స్టాంపు వేయని (28cm × 11cm) కవరు అత పరచవలెను. కార్నాల్/బెంగుళూరు నందు లందు ప్రవేశముల దరఖాస్తులన్నియు కార్నాల్ (పంజాబ్) ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాలుగారికే పంపవలెను.

వివిధ కోర్సులలో ఖాళీగల సీట్ల వివరములు—

సెంటరు పేరు	కోర్సు పేరు	సీట్ల సంఖ్య
నేషనల్ డైరీ రిసర్చు ఇన్‌స్టిట్యూట్, కర్నాల్.	ఎమ్. ఎస్‌సి. డైరీయింగ్	— 12
	బి. ఎస్‌సి.—డైరీయింగ్ (డి. టి)	— 20
	బి. ఎస్‌సి.—డైరీయింగ్ (డి. ఫార్మ్.)	— 12
	బి. డి. డి. (డైరీటెక్)	— 12
	అనారీ రిసర్చు వర్కర్స్	— 6
పదవ రీజనల్ స్టేషన్, నేషనల్ డైరీ రిసర్చు ఇన్‌స్టిట్యూట్, బెంగుళూరు.	బి. డి. డి. (డైరీ ఫార్మ్ మేనేజ్‌మెంట్)	— 25
	బి. డి. డి. (డైరీటెక్)	— 35
	అనారీ రిసర్చు వర్కర్స్	— 10

పై సీట్లలో షెడ్యూల్డు కులమువారికి 15% సీట్లు షెడ్యూల్డు తెగవారికి 5% సీట్లు కేటాయించబడినవి. బి. డి. డి. కోర్సులు మరికొన్ని యితర కేంద్రములలో కూడా కలవు. (1 డైరీ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్, ఆర్, బాంబాయి 65. (2) డైరీ సైన్సు కాలేజి, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఆనంద్. (3) అహమదాబాద్ అగ్రికల్చర్ ఇన్‌స్టిట్యూట్, అహమదాబాద్. (4) వెస్ట్ బెంగాల్ స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అనిమల్ హస్బండరీ అండ్ డైరీయింగ్ హరింఘట్టా హౌస్‌పూర్ పి. ఒ. (వాయియా జిల్లా) వెస్ట్ బెంగాల్.

అభ్యర్థులు తమ దరఖాస్తులను పంపునపుడు తాము యే యితర కేంద్రములకైనను ప్రవేశం కొరకై దరఖాస్తు చేసియున్నది, లేనిది స్పష్టముగా తెలుపవలెను. రాష్ట్ర పార్టనర్‌షిప్పులు/వామిషనులకు పోటీ చేయగోరు అభ్యర్థులు తమ తమ రాష్ట్రములకు చెందిన ఈ క్రింది అధికారులను సంప్రతించవలెను. మరియు తమ దరఖాస్తుయొక్క నకలును నిర్ణీత ఫారమలో ఈ ఆఫీసునకు పంపుచూ తమ రాష్ట్ర ప్రభుత్వములకు దరఖాస్తు చేసిన విషయమును స్పష్టముగా ఫారము పై భాగమున తెలియజేయవలెను.

డైరీ డెవలప్‌మెంట్ కమిషనర్, పాత సెక్రెటేరియట్, బొంబాయి—1.

అడ్వైజర్, డైరీ డెవలప్‌మెంట్ అండ్ అనిమల్ హస్బండరీ, వెస్ట్ బెంగాల్ గవర్నమెంట్, రైటర్స్ బిల్డింగ్స్, కలకత్తా—1.

మిల్క్ కమిషనర్, మద్రాస్ రాష్ట్రము, మద్రాసు.

మిల్క్ కమిషనర్, పంజాబ్ రాష్ట్రము, చండీగర్.

డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, గుజరాత్ రాష్ట్రము, అహమ్మదాబాద్.

ప్రిన్సిపల్ ఆఫీసర్, సెంట్రలు అండ్ అనిమల్ హస్బండరీ డిపార్టుమెంట్, మణిపూర్ టెరిటోరియల్ కౌన్సిల్, ఇంఫాల్.

డైరీ డెవలప్‌మెంట్ ఆఫీసర్, టెరిటోరియల్ కౌన్సిల్ అనిమల్ హస్బండరీ డిపార్టుమెంటు, అగర్తలా (త్రిపుర.)

ఇతరరాష్ట్రములు:—డైరెక్టర్స్ ఆఫ్ అనిమల్ హస్బండరీ—మైసూర్ (బెంగుళూరు), బిహార్ (పాట్నా). హిమాచల్ ప్రదేశ్ (సిమ్లా), ఒరిస్సా (కటక్), ఉత్తరప్రదేశ్ (లక్నో), మధ్య ప్రదేశ్ (భోపాల్). ఆంధ్రప్రదేశ్ (హైదరాబాద్). రాజస్థాన్ (జైపూర్). డైరెక్టర్ ఆఫ్ డైరీ డెవలప్‌మెంట్—ప్రదేశ్ (ఢిల్లీ), జమ్మూ కాశ్మీర్ (శ్రీనగర్), గోవా (పంజిమ్), రిజిస్ట్రార్ ఆఫ్ కో ఆపరేటివ్ సొసైటీస్, యు. పి. (లక్నో.)

ప్రజేశమునకు కనీసార్హతలు :

బి. డి. డి. కోర్సులు:—(1) బి. డి. డి. (డైరీటెక్నాలజీ): హైయర్ సెకండరీ లేక దానికి సమానమైన పరీక్షయందు ఇంగ్లీషు, ఫిజిక్స్, కెమిస్ట్రీ, లెక్కలలో పాసై యుండవలెను.

(2) బి. డి. డి. (డైరీ హస్బండరీ): హైయర్ సెకండరీ లేక దానికి సమానమైన పరీక్షలో సైన్సు కోర్సు లెక్కలు, ఫిజిక్సు, కెమిస్ట్రీ, బయాలజీ గాని లేక ఇంగ్లీషు, ఫిజిక్సు, కెమిస్ట్రీ, బైయాలజీతోగాని పరీక్ష అయిఉండవలెను. ఇట్టివారు మెట్రిక్ లేక దానికి సమానమైన పరీక్షయందు లెక్కలు ఒకటబ్జక్టుగా ప్రవేశమునకు కావలసినదానిపై మార్పులతో ఉత్తీర్ణులై యుండవలెను.

(3) బి. ఎస్‌సి. (డైరీయింగ్ కోర్సులు): (పంజాబ్ యూనివర్శిటీ హైయర్ సెకండరీ లేక యూనివర్శిటీ పరీక్ష, లెక్కలు, ఫిజిక్స్, కెమిస్ట్రీ మరియు ఇంగ్లీషులో పంజాబు యూనివర్శిటీ యందు పరీక్షయైన ఉండవలెను. లేక ఇందుకు సమానమని గుర్తింపబడిన ఇతర యూనివర్శిటీ/బోర్డు పరీక్ష పాసై యుండవలెను. పైన్సు సబ్జక్టులు ఒక్కొక్క దానిలో 55% కు తక్కువ లేకుండా మార్కులు పొందిన అభ్యర్థులకు ప్రాధాన్యత చూపబడును. పంజాబ్ యూనివర్శిటీవారు యే అభ్యర్థియొక్క అర్హతలుగాని తమ నిర్ణీత అర్హతలకు సమానమనాదని అభిప్రాయపడినచో అటువంటి ఈ కాలేజీవారు బాధ్యులుకారు.

(సి) ఎం. ఎస్‌సి. (డైరీయింగ్ కోర్సు): ఈ కోర్సుందు ఈక్రింది ప్రధానమైన సబ్జక్టులు ఉండగలవు. (ఎ) డైరీ కెమిస్ట్రీ (బి) డైరీ హస్బండరీ (సి) డైరీ మైక్రోబయాలజీ మరియు (డి) డైరీ టెక్నాలజీ.

పై తెలిపిన ప్రత్యేక కోర్సులలో ప్రవేశము పొందగోరువారికి పంజాబ్ యూనివర్శిటీ వారు విధించిన కనీస అర్హతలు : (1 డైరీ కెమిస్ట్రీ : బి. ఎస్‌సి. డైరీయింగ్; బి. ఎస్‌సి. (కెమికల్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ); బి. ఎస్‌సి. కెమిస్ట్రీ మెయిన్: బి. ఎస్‌సి. (ఆనర్స్) కెమిస్ట్రీ : బి. ఎస్‌సి. విత్ కెమిస్ట్రీ ఆనర్స్; మొత్తముమీద 50% మార్కులకు తగ్గకుండా కెమిస్ట్రీలో 50% పొందిన బి.ఎస్‌సి. లేక బిజిక్స్, మ్యాథ్‌మాటిక్స్ బి. ఎస్‌సి. (2) డైరీ హస్బండరీ : బి. ఎస్‌సి. డైరీయింగ్ (డైరీ హస్బండరీ బి. ఎస్‌సి. లేక బి. వి. ఎస్‌సి. (3) డైరీ మైక్రో బైయాలజీ బి. ఎస్‌సి. డైరీయింగ్, బి. ఎస్‌సి—(మైక్రో బైయాలజీ బి. వి. ఎస్‌సి. ఎం. ఎస్‌సి. (మైక్రో బైయాలజీ ప్రత్యేక సబ్జక్టుగా) లేక ఎం. బి. బి. ఎస్. (4) డైరీ టెక్నాలజీ బి. ఎస్‌సి. డైరీయింగ్ బి. ఎస్‌సి. డైరీయింగ్ (డైరీ టెక్నాలజీ) మరియు బి. ఎస్‌సి. (కెమికల్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ.)

మరియు యూనివర్శిటీయందు డిగ్రీ పరీక్షలో అభ్యర్థి కూడా దరఖాస్తు చేయుటకు అర్హత కలదనాని ఇట్టి డిగ్రీని పంజాబ్ యూనివర్శిటీవారు తమ డిగ్రీకి సమానముగా గుర్తించవలెను. (డి) పిహెచ్. డి. గ్రాడ్యుయేట్ చదువులకై అనారీ రిసర్చు వర్కర్లు కోర్సులు—ఈక్రింద పేర్కొనబడిన సబ్జక్టులలో పరిశోధన చేయుటకు అభ్యర్థులకు ప్రవేశము ఇవ్వబడును. డైరీ కెమిస్ట్రీ, డైరీ హస్బండరీ, డైరీ టెక్నాలజీ, డైరీ మైక్రోబైయాలజీ డైరీ ఇంజినీరింగ్. డైరీ ఎకనమిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ డైరీ ఎక్స్‌టెన్షన్ లందు ప్రవేశము పొందగోరువారు ఆయా సబ్జక్టులలో కనీసము మాస్టర్స్ డిగ్రీ పొందియుండవలెను. అభ్యర్థులను ఎన్నుకొనునప్పుడు వారి విద్యాభివృద్ధికి సంబంధించిన రికార్డు ప్రత్యేకముగా పరిశీలింపబడును. నేషనల్ డైరీ రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్ పోస్టు గ్రాడ్యుయేట్ రిసర్చ్ పనులకు తగిన కేంద్రములగా అర్నా, బొంబాయి, గుజరాత్, మద్రాసు, మల్లాడి, పూనా, పంజాబ్—అగ్రికల్చరల్ యూనివర్శిటీ మరియు పంజాబ్ యూనివర్శిటీలే గుర్తింపబడినవి. అభ్యర్థులను ఎన్నుకొనునపుడు పంజాబ్ యూనివర్శిటీనందు రిజిస్టరు చేయుచు కోగోరు అభ్యర్థులకు ప్రాధాన్యత చూపబడును.

అభ్యర్థులు తమ డిగ్రీలను హెచ్చుతరాకునందు పొందియుండవలెను. ఎస్టిట్యూట్ నందు స్టైపెండులు చెల్లింపబడవు. ట్యూషను ఫీజులకు లేదు.

స్కాలర్‌షిప్పులు మరియు మెరిట్సు

భారత ప్రభుత్వము వారు, డైరీ ఇండస్ట్రీలకు సంబంధించిన స్కాలర్‌షిప్పులు ఇవ్వబడుచున్నవి. నడరు స్కాలర్‌షిప్పులు మరియు మెరిట్సుయొక్క వివరములు ఈ క్రింద నివరింపబడినవి.

భారత ప్రభుత్వ స్కాలర్‌షిప్పులు

కోర్సుయొక్క పేరు	స్కాలర్‌షిప్పుల సంఖ్య	ఒక్కొక్క స్కాలర్‌షిప్ విలువ
బి. డి. డి. (డైరీ టెక్నాలజీ) కార్నాల్	ఒక్కొక్క బ్యాచిలో 2	నెలకు రు. 100
బి. డి. డి. (డైరీ టెక్నాలజీ) లండ్	,,	నెలకు రు. 100
బి. డి. డి. (డైరీ హస్బండరీ), ఎస్. ఆర్. ఎస్. బెంగుళూరు.	,,	నెలకు రు. 100
డైరీయింగ్‌లో బి. ఎస్‌సి. (డైరీ టెక్నాలజీ)	—	నెలకు రు. 150
డైరీయింగ్‌లో బి. ఎస్‌సి. (డైరీ హస్బండరీ)	—	నెలకు రు. 150
డైరీయింగ్‌లో ఎం. ఎస్‌సి.	—	నెలకు రు. 200

ఇతర స్కాలర్‌షిప్పులు

కోర్సుపేరు	స్కాలర్‌షిప్పులసంఖ్య	స్కాలర్‌షిప్ విలువ	దాత పేరు
డైరీయింగ్‌లో బి. ఎస్‌సి. (డైరీ టెక్నాలజీ)	8	నెలకు రు. 75/-	సర్ తాతాజీ టాటా ట్రస్ట్, బొంబాయి.
బి. ఎస్‌సి. డైరీయింగ్ (డైరీ టెక్నాలజీ)	1	నెలకు రు. 150/-	పిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్, ఆనంద్.
బి. ఎస్‌సి. డైరీయింగ్ (డైరీ టెక్నాలజీ)	1	నెలకు రు. 150/-	లాప్సన్ టూబ్రో లిమిటెడ్ బొంబాయి.
బి. ఎస్‌సి. డైరీయింగ్ (డైరీ హస్బండరీ)	1	నెలకు రు. 150/-	పాప్సన్ లిమిటెడ్, బొంబాయి
బి. ఎస్‌సి. డైరీయింగ్. (డైరీ హస్బండరీ)	1	నెలకు రు. 150/-	ఖైరా డిస్ట్రిక్ట్ కో ఆప్-మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్ ఆనంద్.
ఎమ్. ఎస్‌సి. (డైరీయింగ్)	1	నెలకు రు. 200/-	హిందుస్థాన్ మిల్క్ ఫుడ్ మాక్సు ఫ్యాక్టరీ (క్రైసెట్ లిమిటెడ్, నాభా.
బి. డి. డి. (డైరీ టెక్నాలజీ)	1	నెలకు రు. 200/-	ఖైరా డిస్ట్రిక్ కో ఆప్-మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్ ఆనంద్.
బి. డి. డి. (డైరీ హస్బండరీ) ఎస్. ఆర్. ఎస్. బెంగుళూరు.	1	నెలకు రు. 200/-	

కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ ఇండస్ట్రియల్ రిసర్చు మరియు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రిసర్చు వారిచే పోస్టు గ్రాడ్యుయేట్లకు పరిమితమైన ఫెలోషిప్స్ ఇవ్వబడును. ఇందులకు ఆ యా సంస్థలను సరి సరి కలుసుకొనవలెను. ఇదివరకే పైన తెలిపిన అర్హతల నిచ్చు పట్టిక. పరీక్షలకు హాజరై యున్నట్టియు మరియు మే 1966 న లేక హాజరు కాబోవువారు కూడా దరఖాస్తు చేయుటకు అర్హులు. కాని వారి అభిరి ఎన్నిక ఇంటర్వ్యూకు ముందు ఆ యా పరీక్షలు పాసైనట్లు తెలువడు ప్రకటనపై ఆధారపడియుండును. ఇంటర్వ్యూ సమయమునే అభ్యర్థులు తాము పై పరీక్షలు పాసైనట్లు తగిన డాకుమెంటరీ బుజువులు చూపవలెను. దరఖాస్తునందలి ప్రోఫార్మాలో తమ విద్యా సంస్థ అధికారియొక్క తాము అనవరమైన పరీక్షలు పాసైనట్లుగాని లేక పరీక్షలకు కూర్చున్నట్లుగాని లేక 1966 మేలోగా కూర్చొనబోవు చున్నట్లుగాని తెలియచేయవలెను.

దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేది: 14 మే, 1966.

అఖరు ఎన్నిక చేయబోవుటకు ముందు అభ్యర్థులు తమ స్వంత ఖర్చులతో ఇన్‌స్టిట్యూట్ పెలక్షన్ కమిటీముందు ఇంటర్వ్యూకు హాజరు కావలెను.

ఉత్తరాంధ్ర మునిసిపాలిటీ టెండరు నోటీసు

14 చిన్న సైజు స్టీల్ ఆల్మైరాలు మరియు సాధారణముగా చేయబడిన 100 స్టీలు మడతకుర్చీలు సరఫరాచేయుటకు సీలు చేయబడిన టెండర్లు సెక్రటరీ మరియు స్పెషల్ ఆఫీసర్ లేక వారి ప్రతినిధి చే 25—4—66 తేదీ సాయంత్రం 4 గంటల వరకు స్వీకరింపబడును.

టెండర్లు ఆరోజు సాయంత్రం 4—30 గంటలకు తెరువబడును. టెండరు ఫారం, ఒకటికి రు. 2/-లు చొప్పున విజయనగరం మునిసిపల్ ఇంజనీరు నందు పొందవచ్చును.

(సం) జి. నరసింహస్వామి,
మునిసిపల్ ఆఫీసు, విజయనగరం } సెక్రటరీ & స్పెషల్ ఆఫీసర్.
తేది 6—4—1966

శ్రీకాకుళం మునిసిపాలిటీ టెండరు నోటీసు

ఈ దిగువ పని చేయుటకు సీలు వేసిన టెండర్లు తే. 20—4—66 ది సాయంకాలము 4—00 గంటలవరకు శ్రీకాకుళం మునిసిపల్ ఆఫీసునందు సెక్రటరీ మరియు స్పెషల్ ఆఫీసరుగారిచే తీసుకొనబడును. పదరు టెండర్లు అదేరోజున 4—05 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదార్ల ఎదుట తెరువబడును. టెండరు ఫారములు ఇతర వివరములు మునిసిపల్ కార్యాలయంలో రూ. 2/-లు చెల్లించి తే. 19—4—1966 ది. సాయంకాలము 4—00 గంటలవరకు మునిసిపల్ ఇంజనీరు నుండి పొందవచ్చును.

1) Name of work: Constructing a masonry Drain for Disposal of Sullage water in Kalingapatnam Road from Champagalli to Market Tank Road.
2) Estimate Amount ... Rs 15,500/-
3) Earnest money Deposit ... Rs. 775/-

మునిసిపల్ ఆఫీసు, శ్రీకాకుళం నేది 5-4-66 } సెక్రటరీ అండ్ స్పెషల్ ఆఫీసర్.

శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాలలోని విద్యుచ్ఛక్తి వాడకందార్లకు నోటీసు

మాచ్‌ఖండ్ పవర్‌హౌస్‌వద్ద నీటిఎద్దడి వివరితమైనందున శ్రీకాకుళం, విశాఖపట్నం, మరియు తూర్పుగోదావరిజిల్లాలలో ఈక్రింద పొంతనులలో సరఫరాచేయుచున్న పవర్‌ను వెంటనే తగ్గించవలసిన పరిస్థితి ఏర్పడినదని తెలియజేయుటకు చింతించుచున్నాము.

షెడ్యూలు—I

శ్రీకుళంజిల్లా : శ్రీకాకుళం, గరివిడి, అమదాలవలస, పొట్టిపాడు, పార్వతీపురం, పెద్దపేట, బొబ్బిలి, పాలకొండ.

విశాఖపట్నంజిల్లా : విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి, చోడవరం, నరసీపట్నం, పెద్దపురంచిలి.

తూర్పుగోదావరిజిల్లా : తుని, రాజమండ్రి, కాకినాడ, పిఠాపురం, పెద్దాపురం, జగ్గంపేట, రామచంద్రపురం, అమలాపురం మరియు పిఠాపురం.

పై షెడ్యూల్ (1) లో తెలిపిన వాడుకదార్లందరికి అత్యవసర సర్వీసులు మినహాయించి 7 గంటలనుండి 9 గంటలవరకు పవరు సరఫరా ఉండదు.

9 గంటలు 12 గంటలమధ్య ముఖ్యమైన హాస్పిటళ్లకు ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ లేదా ఆ సమయమున సాధారణ శక్తికి అంతరాయము కలుగకుండునట్లు కనీస అవసరములబట్టి విద్యుత్తును వాడుకొనవలెను.

పవర్ పరిస్థితిఇంకను క్షీణించినపుడు కొంత కోత విధింపబడుటకు అవకాశము కలదు.

విద్యుచ్ఛక్తి వాడుకదారులందరు పై తెలిపిన విషయమును, పవర్ అభించగల సమయమును గుర్తుంచుకొని ఈ విషయంలో తమ పూర్తి సహకారమును తిరిగి పర్యములువడి పవరుసప్లయి నిర్వహ్యమగునంతవరకు అదరించగలరని మా విన్నపము.

(సం) టి. ఎల్. స్వామి,
సూపరింటెండింగ్ ఇంజినీర్ (ఆపరేషన్)
విశాఖపట్నం.

మద్రాసు సమీపంలోని పోరూరులో అమెరికా సహకారంలో నెలకొల్పిన ఇన్సులేటర్ ఫ్యాక్టరీలో తయారయిన ఇన్సులేటరు.

శ్రీశైలం ప్రాజక్టులో కాంక్రీట్ పనికి సీమెంటు కొరత

మే 10 కి మట్టి కట్టల నిర్మాణం పూర్తి చేయాలని పట్టుదల

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) శ్రీశైలం, ఏప్రిల్ 10:

శ్రీశైలం ప్రాజెక్టు ఎగువ, దిగువ మట్టికట్టలకు, బ్రహ్మగిరిలో త్రవ్విన నీటిమళ్లింపు పొరంగానికి సీమెంటుకాంక్రీట్ పనికి అవసరమైనంత సీమెంటు సరఫరా కావడంలేదనీ రోజూ కనీసం 150 టన్నులకు పైగా సీమెంటు కొరత వుంటున్నదని తెలియవస్తున్నది.

నీటి మళ్లింపు పొరంగానికి సీమెంటు కాంక్రీటు పని 60 శాతంపైగా పూర్తి అయిందనీ మిగిలిన దానిని నవంబరు వాటికి పూర్తి చేయాలనుకుంటున్నామనీ ప్రాజక్టు చీఫ్ ఇంజినీరు శ్రీ యం. ఎ. రెహమాన్ నేడు 'ఆంధ్రపత్రిక' ప్రతినిధితో మాట్లాడుతూ చెప్పారు. రెండు మట్టికట్టలను మే 10 న లేదీ వాటికి పూర్తి చేయాలన్న పట్టుదలతో రాత్రింబగళ్లు కృషి చేస్తున్నామని ఆయన అన్నారు.

ప్రస్తుతం ఈ ప్రాజక్టు కార్యక్రమాల కాడకు పాల్యాం సీమెంటుకర్మాగారం, మరికొన్ని ఇతర చోట్ల నుంచి సీమెంటు సరఫరా అవుతోంది. అయితే 15 శాతం విద్యుత్ కోత వలన ఈ కర్మాగారంలో ఉత్పత్తి కొంతవరకు వెనకపోయిందనీ, ఉత్పత్తి అవుతున్న సీమెంటు చాలావరకు ఈ ప్రాజక్టుకే సరఫరా అవుతున్నదనీ తెలుస్తున్నది. సీమెంటు కొరత వలన ప్రాజక్టు కార్యక్రమాలు ఏదీ కుంటుపడకుండా చూచేందుకు ఈ విద్యుత్ కోత నుంచి ఈ కర్మాగారాన్ని మాత్రం మినహాయించి, ఉత్పత్తి పెరుగే నిమిత్తమే ప్రయత్నాలు జరిగే సూచనలు గూడా కనిపిస్తున్నాయి. అనవరమైతే దక్షిణాదిలో కొన్ని పరిశ్రమల నుంచి అయినా వీలైనంత సీమెంటును శీఘ్రంగా తెప్పించే ఏర్పాటుకు అధికారులు యోచిస్తున్నట్లు కూడా తెలుస్తున్నది.

రెండు మట్టికట్టలు పటిష్టంగా, శాశ్వతంగా నిలిచే కట్టలుగా కట్టాలని అనుకున్నందున వాటి క్రింద నుంచి ప్రస్తుతం పస్తున్న ఉలలను అవి వేయడానికి సీమెంటు, రాళ్లను కొగ్గు, ఇసుక కలిపి ఆ మిశ్రమాన్ని (కాంక్రీట్) ఉపయోగిస్తున్నట్లు ప్రాజక్టు ఇంజినీరు తెలియజేశారు.

ఈ ఉలలను అవిపేసే విషయాన్ని ఇతర సాంకేతిక సంబంధమైన ముఖ్య విషయాలను చర్చించడానికి ఆహ్వానించబడిన, రష్యాలోని పరదా ప్రాజక్టుకు చెందిన ఇంజినీర్లు నాలుగు రోజుల క్రితం ఇక్కడికి వచ్చారు. నిన్న సాయంత్రం రెండుగంటల సేపు రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ అదనపు కార్యదర్శి శ్రీ ఎ. ఏ. నరసింహారావు, చీఫ్ ఇంజినీరు శ్రీ రెహమాన్ తదితరులు వారితో ఇక్కడ చర్చలు జరిపారు. రష్యన్ ఇంజినీర్లు 15 న లేదీన ఇక్కడికి వస్తున్న కేంద్రమంత్రి డా. కె. ఎల్. రావుతో కూడా చర్చలు జరుపుతారు

రష్యన్ ఇంజినీర్లు ఆంధ్రపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ ప్రజ్వండమైన ఈ ప్రాజక్టు నిర్మాణానికి ప్రభుత్వం పూనుకున్నందుకు హర్షాన్ని వెలిబుచ్చారు. ప్రాజక్టు నిర్మాణ విషయంలో అనేకమైన చిక్కు సమస్యలు పునారయని, వాటిని అతి జాగ్రత్తగా పరిష్కరించుకుంటూ ప్రాజక్టు పూర్తి చేయవలసిన అవసరం వున్నదని వారు అన్నారు ఈ సమస్యలను చాకచక్యంతో ఎదుర్కొంటూ శ్రద్ధగా పని చేస్తున్న చేయిమంది కార్మికులను, అధికారులను వారు అభినందించారు

కట్టల నిర్మాణం, నీటి మళ్లింపు పొరంగం, సీమెంటు కాంక్రీటు పని, తదితర కార్యక్రమాలను మొన్న నేషనల్ డెమోక్రటు నాయకుడు శ్రీ జెన్నేటి విశ్వనాథం పరిశీలించారు.

ప్రాజక్టు నిర్మాణం ప్రగతిని వివరిస్తూ చీఫ్ ఇంజినీరు ఇలా చెప్పారు: "ప్రాజెక్టుల నిర్మాణంలో కాఫర్ డాముల నిర్మాణం మామూలుగా వుండేదనీ అయినా శ్రీశైలం వద్ద కాఫర్ డాముల నిర్మాణం, నిర్వహణలలో ప్రత్యేకత వుంటున్నది మన దేశంలో ఇల్లాంటి సమస్యను ఎదుర్కొనలేదు. నదీగర్భం రతివయంగాను, ఎగువన 40 అడుగులు, దిగువన 70 అడుగులు నీరు ఎప్పుడూ నిల్వ వుండటం మనదేశంలో సమస్యగా వుంటున్నది ఎగువ ప్రవాహం కాఫర్ డాముతో దాదాపు సగం ఎత్తును నీటిలో నిర్మించవలసి వుంటుంది. దిగువ ప్రవాహం కాఫర్ డాం ఎత్తులో తాలావలకు వేసిన నీటిమట్టానికి క్రిందుగా వుంటుంది. ఈ రెండు కాఫరు డాములు కూడా మూడవ తరుణాల్లో వరద ప్రవాహాలకు నిలబడి వుండవలసి వుంటుంది. సమగ్ర పరిశీలనానంతరం కేంద్ర జలవిద్యుత్ మండలిలో సంప్రదించి రాతి గట్టిన్న కాంక్రీట్ కాఫర్ డాములను నిర్మించాలని నిశ్చయించబడింది"

85 అడుగుల ఎత్తు వుండే ఈ కాఫరు డాముల నిర్మాణం విధానమును వివరించి, ఇంత వరకు రాక్‌ఫిల్ విభాగాల నిర్మాణం, రివర్సు ఫిల్టర్ల ఏర్పాటు పూర్తి అయిందనీ, నీటిని తోడేపని సాగుతున్నదనీ ఇంజనీరు తెప్పారు. నిర్మాణం పూర్తి అయిన వెంటనే వచ్చే వరదలకు ఈ కాఫర్ డాములు నిలిస్తే వచ్చే వేసవిలో పునాదుల త్రవ కానికి, ఆనకట్ట డాము నిర్మాణమునకు వీలు అవుతుంది.

మద్యనిషేధంపై ముఖ్యమంత్రికి మహిళల విజ్ఞప్తి

ఏప్రిల్ 12 న రాయబారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 8: 50 మంది మహిళా ప్రతినిధులు, ఏప్రిల్ 12 న లేదీ సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని కలుసుకొని, రాష్ట్రమంతటా పూర్తిగా మద్యనిషేధం అమలుచేయవలసిన అవసరాన్ని గురించి గట్టిగా తెలియజేస్తారు. సర్వోదయమండలి ఆధ్వర్యాన వెళ్లుతున్న ఈ ప్రతినిధివర్గానికి, మాజీమంత్రి శ్రీ శంకరరావ్‌దేవ్ అధ్యక్షత జరుగుతున్నారు.

రాష్ట్రంలోనిసాంఘిక, నిర్మాణ సంస్థలకు చెందిన మహిళా కార్యకర్తలు ఈప్రతినిధివర్గంలో ఉన్నారు. వీరు ముఖ్యమంత్రికి ఒక విజ్ఞప్తి పత్రం సమర్పిస్తారు.

డా॥ పరియర్ మరణం

ఇండోనీషియా మొదటి ప్రధాని

జారిచ్, ఏప్రిల్ 10: ఇండోనేషియా మొట్టమొదటి ప్రధానమంత్రి డా. సుల్తాన్ షరియర్ నిన్న యిక్కడ అనుప్రతిలో మరణించారు.

8 రోజులక్రితం ఆయనకు పక్షవాతం వచ్చి చికిత్సకోసం అనుప్రతిలో చేరారు.

ప్రధాని విదేశీ పర్యటన: జయప్రదమైనందుకు పార్లమెంటరీపార్టీ హర్షం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10: నిన్న పార్లమెంటులోని కాంగ్రెసు పార్టీ తన సమావేశపు రాలు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ విదేశీపర్యటనను జయప్రదం కావించుకుని వచ్చినందుకు ప్రగాఢ హర్షాన్ని ప్రకటించింది.

నర్వసభ్య సమావేశంలో పార్టీ ప్రెసిడెంటు, అమెరికా, రష్యా, బ్రిటన్‌లలో భారతదేశం పట్ల అపారమైన మైత్రిని నెలకొల్పిన విషయాన్ని గుర్తించింది.

తన ఈ పర్యటన ప్రపంచ నాయకులతో సంబంధాలను ఏర్పాటు చేసుకోవటానికి మైత్రిని విలసిల్లుకోవటానికి అని శ్రీమతి గాంధి సమావేశంలో చెప్పినట్లు తెలుస్తున్నది. ప్రత్యేకంగా ఆసియా సమస్యాన్నికాని, ఆర్థిక సమస్యాన్నికాని అర్థించటానికి తాను వెళ్ళలేదనీ, ఈ అంశాలను అధ్యక్షుడు శ్రీ జాన్సన్, ఇతర నాయకులు తమంతట తామే ఎత్తారనీ, అపై తాను తన అభిప్రాయాలను పలియజేశానని, భారత్‌లోవున్న స్థితిగతులు పూర్తి చెప్పానని ఆమె తెల్పారు.

భారత్‌లో ప్రభుత్వం తాను తీసుకోదలచిన చర్యలకు పార్లమెంటు ఆమోదాన్ని ఎలా పొందవలసివున్నదో అలాగే అమెరికాలో అధ్యక్షుడు శ్రీ జాన్సన్ తాను తీసుకోదలచిన చర్యలకు అమెరికా కాంగ్రెసు ఆమోదాన్ని పొందవలసి ఉన్నది. ఈ విషయాన్ని సభ్యులు గుర్తించాలని శ్రీమతి గాంధి కోరారు.

ప్రపంచబ్యాంకును ఈ సమావేశంలో తెచ్చి ఇంత దేశాలు భారత్‌కు ఆహార, ఆర్థిక సహాయాలను చేయగలిగేట్లు నచ్చజెప్పగలిగితే తన సహాయ ప్రతిపాదనలను కాంగ్రెసు ఆమోదాన్ని తెచ్చుకోవటం తేలికవుతుందని శ్రీ జాన్సన్ భావిస్తున్నారు.

భారత్ చిన్నదేశాలతో సంబంధాలను నెలకొల్పుకోవే విషయంలో జాగ్రత్త చూపరాదని శ్రీమతి గాంధి హ

ఔషధములు

నారసింహ లేహ్యము

మేహము, విక్కాక, నిస్సత్తువలను హరించి రక్తవృద్ధిని, బలమును కలిగించును. 20 తు. డబ్బి రు. 4—00; రోజావుకు లేహ్యం—అజీర్ణమును, మలబద్ధమును హరించి చక్కగా కాలవిరోచన మగును. 15 తు. రు. 1—50 పి.పి.పి. అండ్ కో, పెరిదేపి, వెల్లూరుజిల్లా.

కావలెను

అనుభవముగల సూపర్వైజర్లు, ఫీల్డ్ సర్వీయర్లు, (గిల్డ్ పనివారలు, పెంటరింగు వడ్రంగులు, రామగుండం, కరీంనగరు సిద్ధిపేటలో పనిచేయుటకు పూర్తి వివరములతో కావలసిన జీతములోసహా దరఖాస్తులను యీ దిగువ అడ్రసుకు పంపవలెను.

దుర్గారాంప్రసాద్, రోడ్డు నెం. 10, బంజారాహిల్స్, హైదరాబాదు—34.



...IOB ద్వారా

పెర్సనల్ లోను విధానము

—మీరూ కొనవచ్చు! ఇవేకాదు ఇతర ఆధునిక సౌకర్యాలెన్నిటినో IOB పెర్సనల్ లోను విధానము మీద పొందవచ్చు.

వివరములు దగ్గరి IOB బ్రాంచీలో అడగండి.

I.O.B మీ పరిచయానికి ఎంత దిన్నదైనా మీ సేవకు పెద్దదే.

ఓవర్‌సీస్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

భారతదేశంలో 100 బ్రాంచీలతో పైగా ప్రతి ముఖ్య పట్టణంలోను ఉన్నాయి.

సెంట్రల్ ఆఫీసు: 151, మౌంటు రోడ్డు, మద్రాసు-2.

M.Ct. ముత్తయ్య, చేర్మెన్

K. M. సంజప్ప, జెనరల్ మ్యానేజరు

"అధికంగా పొలా మిగల్చడం అనే కరవుత్రాడు" వత్తి మీ సమీపమందలి ఐ. ఓ. బి ఏజెంటును సంప్రదించండి.

మీకు సమీపంలోని IOB బ్రాంచి

అదయార్, 77 సెకండ్ మెయిన్ రోడ్, గాంధీనగర్—అమింజికై, 122, పూనమల్లి హైరోడ్—ఆవడి, 11/65 వెబ్రాబజార్ రోడ్ — అయనావరం, 17-A కొమ్మూరు హై రోడ్—ఎడ్వర్డ్‌నేడ్, 'యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్', ఎడ్వర్డ్‌నేడ్—కోడంబాక్కం, 133 అర్కాట్ రోడ్ — మౌంట్ రోడ్, 167 మౌంట్‌రోడ్ — మైలాపూరు, 2/93 లజపతి హైరోడ్—పురశవాక్కం, 38 పురశవాక్కం హైరోడ్—సైదాపేట, 213 నేతాజీ సుభాస్‌చంద్ర బోస్ రోడ్—తాంబరం, 4—E, ముత్తుకృష్ణ రెడ్డి స్ట్రీట్—తాండగరాయనగర్, 89 పిండిబజార్ — తిరువళ్ళవేణి, 578 హైరోడ్స్ రోడ్—శానీటోం, 1 లైత్ కాజిల్ సాల్యు స్ట్రీట్—కెథెడ్రల్, 151 మౌంట్‌రోడ్, ఇబిలి బిల్డింగ్—గుంటూరు, 'ఇండియన్ చేంబర్ ఆఫ్ కామర్స్ బిల్డింగ్', మెయిన్ (టాంక్‌రోడ్—విజయవాడ, సునిసిపల్ ఆఫీస్‌రోడ్—27-6-32 ప్రకాశం రోడ్, గవర్నరుపేట—చుచిలీపట్నం, 22/391 జగన్నాథపురం—కాకినాడ, 14/28-1-7ది మహబూబ్ రోడ్ — రాజమండ్రి, 15/218 మెయిన్‌రోడ్—నెల్లూరు, 14/286 (టాంక్ రోడ్—హైద్రాబాద్, 5—1—743 బ్యాంక్ స్ట్రీట్, సుల్తాన్ బజార్.

సింహావలోకనం

వియత్నాం యుద్ధం: అమెరికా వైఖరి

వియత్నాం సమస్యపై భారతదేశంలో ప్రజలు, పత్రికలు ఎటువంటి వైఖరిని చూపిస్తున్నారో 'వాషింగ్టన్ పోస్ట్'లో రాజకీయ వ్యాసాలను వ్రాసే ప్రముఖ విశ్లేషకుడు ఒకరు ఇటీవల న్యూఢిల్లీ నుండి వ్రాస్తూ అమెరికన్ల దృష్టికి తెచ్చారు.

భారతీయ వార్తా పత్రికలు వియత్నాం సమస్యకు సంబంధించిన వార్తలకు ఖరీదైన స్థలాన్ని మాత్రమే కేటాయిస్తున్నాయని, మొత్తానికి భారతీయులలో వియత్నాం యుద్ధం ఎటువంటి సంచలనాన్ని కల్గించటం లేదని ఆయన తెలియచేశారు.

ఆసియా భవితవ్యాన్ని కదనరంగంలో తేల్చివేస్తున్నామనే మాటలను మనం వప్పుకోం. మనం వియత్నాం యుద్ధాన్ని గురించి పట్టించుకోవటం లేదంటే ఇదే కారణమై వుంటుంది.

ఇందుకు భిన్నంగా వాషింగ్టన్ సందర్శించిన భారతీయ విశ్లేషకి అమెరికా వియత్నాం సమస్యతో తల మునకలై ఉండటం కొట్టచ్చినట్టు కనబడుతుంది. వాషింగ్టన్‌నుండిచూస్తే భూమికి పైగానే కేంద్రం కాబోలు అని పిస్తుంది. దక్షిణ వియత్నాంను రక్షించటానికి అమెరికా తీవ్రంగా కట్టుబడివున్నది. అంతేకాదు. ఈ కార్యాన్ని నెరవేర్చటంలో అమెరికన్లు ఉద్రేకం తారస్థాయిని అందుకుంటున్నది. తరచు ఇది దాదాపు ఉన్మత్తస్థాయిని చేరుకుంటున్నది. అధ్యక్షుడు శ్రీ జాన్సన్ అందరికన్నా ఎక్కువ ఉద్రేకానికి లోనవుతున్నారు. ఆయన ఇతర సమస్యలలో మారిరిగానే వియత్నాం సమస్యలో కూడా ఎటువంటి మార్గాన్ని అనుసరించాలో విధిస్తున్నారు. విధింపటమేకాదు. ఆ విధానాన్ని జాతీయ ధర్మానికి సంబంధించిన విషయంగా అందరూ అనుసరించాలని ఆయన ఆశిస్తున్నారు.

ఈ వ్యవహారంలో పరిస్థితి ఇదివరలోకీ, ఇప్పటికీ చాలా మారింది. ఒక విదాధిక్రితం పరిస్థితిని తీసుకుందాం. అప్పట్లో శ్రీ జాన్సన్ విధానాన్ని దేశ ప్రజలంతా వెంటనే అమోదించారు. శ్రీ జాన్సన్ విధానాన్ని వ్యతిరేకించిన వారు ఎక్కువగా లేరు. వాల్టర్ లిప్‌మాన్ తన వ్యాసంలో ఈ విధానంపట్ల వ్యతిరేకతను వెలిబుచ్చారు. జాన్సన్ వియత్నాం విధానాన్ని వ్యతిరేకించినవారు ఇంచుమించుఅంతయువఒక్కరే అనిచెప్పుకోవచ్చును. అంతేమిమర్శలు అక్కడిలో నరి. 'ఇదాహో'కు చెందిన సెనేటర్ ఫ్రాంక్ చర్చి వియత్నాం విధానాన్ని వ్యతిరేకించటానికి లిప్‌మాన్ మాటలతో ఏకీభవించటానికి సాహసించారని, అప్పుడు అధ్యక్షుడు ఘాటుగా "అలాగేనా, ఫ్రాంక్! ఈసారి ఇడాహోకు ఏదైనా ఆనకట్ట కావలసి వచ్చినప్పుడు నా దగ రికి రాకు. లిప్‌మాన్ దగ్గరికే వెళ్ళు" అన్నారని వో కథ వున్నది.

నేడు ఇటువంటి ఉపాయాలు జాన్సన్ వియత్నాం విధానంపై విమర్శలు రాకుండా నొక్కి పెట్టలేవు. నేడు ఎక్కువమంది వియత్నాం విధానాన్ని విమర్శిస్తున్నారు. విమర్శ కూడా ఎక్కువగా ఉంటున్నది. ఎయిర్‌మార్షల్ కైవంటి 'కిరాతకుని' ఆదుకోవటంకోసం భారతీయ యువకులు తమ రక్తాన్ని ధారపోయవలసిన పనిలేదని ఇటీవల సెనేటర్ వేయ్నే మోర్స్ సెనేట్‌లో విమర్శించారు. ఆయన ఒక్కరేకాదు అనేకమంది సెనేటర్లు వియత్నాం విధానాన్ని విమర్శించడానికి ముందుకు వస్తున్నారు. ఇంచుమించు శ్రీ మోర్స్ నెలబుచ్చిన అభిప్రాయాన్ని ఇతరులు కొంతకాలంగా వ్యక్తం చేస్తూ వచ్చారు. కాని సెనేట్ విదేశీ సంబంధాల సంఘాధ్యక్షుడు సెనేటర్ విలియం ఫుల్‌బ్రైట్ విమర్శించినంత తీవ్రంగా ఎవరూ విమర్శించలేదు. ఈ దశలో వియత్నాం విధానంపై 'సలహా' యివ్వటం అనంగీకారాన్ని తెల్పటం' సెనేట్ విర్వహించవలసిన పాత్ర అని తాను భావిస్తున్నానని ఆయన అన్నట్టు వార్త వచ్చింది.

ఒక్క సెనేటర్లు మాత్రమేకాదు. అమెరికన్ మేధావులు సైతం వియత్నాం విధానాన్ని విమర్శించటం మొదలుపెట్టారు. ప్రజలు వీరిలో మాజీయుద్ధ వీరులు కూడా ఉన్నారు. అమెరికా వియత్నాం విధానంపట్ల నిరసన తెలియచేస్తూ ప్రదర్శనలు చేస్తున్నారు. వియత్నాం యుద్ధంలో పని చేయటానికి పిలువనందుకు అనేకమంది యువకులు తమ మనోభావాలు కార్డులను నడివీధిలో తగులబెడుతున్నారు. కాని ఈ ఆగ్రేషణలు, విమర్శల వల్ల ప్రయోజనం ఏమైనా ఉంటున్నదా? ఏమీ ఉన్నట్టు కనబడటంలేదు.

సెనేటర్లు ఎంతముక్కుసూటిగా మట్లాడినప్పటికీ సెనేట్ వియత్నాం విధానాన్ని ఆమోదించింది. అంతేకాదు. వియత్నాం యుద్ధానికి 1300 కోట్ల డాలర్లను అర్జన పెట్టడానికి వీలిచ్చే బిల్లును కూడా సెనేట్ ఆమోదించింది. ఈ బిల్లుపై జరిగిన వోటింగులో 87 మంది బిల్లుకు అనుకూలంగా, ఇద్దరుమాత్రం వ్యతిరేకంగా వోటు చేశారు. ముసాయిదా కార్డులను తగులబెట్టేవారు కొందరువుంటే వారిని వెక్కిరించేవారు, వారిని దేశాభిమాన్ని చేసేవారు మరికొందరు ఉంటున్నారు. "వాషింగ్టన్‌లో 20,000 మంది వ్యతిరేక ప్రదర్శన జరిపితే అది హనోయ్ వీధుల్లో జరిగే వ్యతిరేక ప్రదర్శనవంటిదే అని ఉత్తర వియత్నామీస్ అనుకుంటున్నారు. వారి అంచనాలు కొన్ని తప్పుతున్నాయంటే ఇదే కారణం కావచ్చును అని అమెరికా అధికారి ఒకరు అన్నారంటే అసత్యం ఎంతమాత్రం ఉన్నట్టు కనబడటంలేదు.

అమెరికన్ ప్రజలలో 62 శాతం మంది వియత్నాం యుద్ధాన్ని గట్టిగా సమర్థిస్తున్నారు. 20 శాతం మంది వ్యతిరేకిస్తున్నారు. మిగతావారికి వియత్నాం యుద్ధం అవసరమా, కాదో తెలియదు. ప్రజాభిప్రాయం ఈవిధంగా ఉన్నదనే విషయాన్ని మనం విస్మరించలేం.

అయితే ఈ వ్యవహారం ఏ దారికి తీసుకునివెళ్ళుంది? అమెరికాకు ముందున్న రోజులు ఎటువంటివి? వియత్నాం యుద్ధాన్ని ఆపు చేయటానికి మిగతా దేశాలు ఏమీ చేయలేక పోతున్నాయి. అందువల్ల వియత్నాం వ్యవహారంలో అమెరికా భవితవ్యం ఎలా వుంటే మిగతా దేశాల భవితవ్యం అలా ఉంటుంది.

* * *

వియత్నాం యుద్ధంలో తాము వెగ్గటం లేదా గెలువువంటి దానిని చేపట్టడం తప్పనుని అమెరికన్లు అనుకుంటున్నారు. ఇందుకుఆధారం లేకపోవచ్చునుకాని అమెరికన్లు దక్షిణ వియత్నాంలో యుద్ధంలో పడిపోయే అవకాశం ఎంతమాత్రం లేదు. అమెరికా యుద్ధంలోకి వెగ్గారంటే అందుకు కొరియాసుంచి అమెరికా సైనికులను వెనక్కి రప్పించటానికి ఆయన వాగ్దానం యివ్వటమే కొంతవరకు కారణం. శీతాకాలం వచ్చేలోగా రిపబ్లికన్ పార్టీ వియత్నాంలో శాంతి నిర్మాణంటూ ప్రచారం మొదలు పెడుతుందని ప్రపంచ ప్రఖ్యాతి నొందిన ఒక పత్రికా విలేకరి జోస్యం చెబుతున్నారు.

విచిత్రం ఏమిటంటే ఈ శతాబ్దంలో అమెరికా ఏ యుద్ధాలలోనైతే పాల్గొన్నదో ఆ యుద్ధాల సన్నివేశాలే డెమోక్రాటిక్ అధ్యక్షులే నడిపించారు. వీరు వుడ్రోవిల్సన్, రూజవెల్ట్, ట్రూమాన్, ఇప్పుడు జాన్సన్, రిపబ్లికన్ పార్టీ అభివృద్ధి నిరోధకమైన కటినమైన సిద్ధాంతాన్ని అవలంబిస్తున్నది. అయినప్పటికీ రిపబ్లికన్‌పార్టీ తాము శాంతిని కోరుతున్నట్టు పదా నటించగలుగుతున్నది.

ఏమైనప్పటికీ ప్రస్తుతం అమెరికన్ ప్రజలలో కనబడుతున్న ధోరణి పూర్తిగా కట్టికమైనదేమీ కాదు (అలాలేదు) ఎన్నికల ప్రచారం నిమిత్తం వియత్నాం యుద్ధాన్ని ఉపయోగించుకోవటానికి రిపబ్లికన్ పార్టీ ఎటువంటి ప్రయత్నం చేసినా అది వారికి ఎదురు తిరగవచ్చును. ఎందుకంటే వియత్నాం యుద్ధాన్ని ఎదురు ప్రతిష్టల కొరకు పోరాడుతున్నట్టు అమెరికన్లు భావిస్తున్నారు. అందువల్ల అమెరికన్ సైనికులను 'వెన్నుముకలో పొడవటానికి' ఎదురుప్రయత్నించినా వారికి వోటు పడకపోవచ్చును.

పరిస్థితి ఇలా ఉండగా, ఉత్తర వియత్నాం వియత్నాంగోలు (ఇంతకన్నా జాతీయ విమోచన సంఘటన అంటే సమంజసంగా ఉంటుంది) చర్చల ద్వారా ఈ సమస్యను పరిష్కరించుకోవటానికిసమ్మతించేంతవరకు అమెరికా వియత్నాంలో యుద్ధాన్ని కొనసాగించవచ్చును.

వియత్నాం సమస్య చర్చల ద్వారా పరిష్కారం కావాలంటే ఉభయ పక్షాలు కొన్ని కొన్ని విషయాలలో పట్టు సడలించాలని బాగా ఆలోచించే అమెరికన్లు అంటున్నారు. దక్షిణ వియత్నాంను తటస్థం చేయటానికి లేదా న్యూట్రలైజ్ చేయటానికి అమెరికా వప్పుకోవలసి ఉంటుందని వీరు అంటున్నారు. ఉత్తర వియత్నాం ఉభయ "యుద్ధాలను కలివివేయాలనే నట్టుపరలను విడిచిపెట్టాలి, దక్షిణ వియత్నాంను ధ్వంసంచేసే పనులను కట్టిపెట్టాలి. ప్రస్తుతం వున్న విద్రోహ కార్య కలాపాల ప్రమాదం తొలగిపోతే అంతర్జాతీయ అధ్యర్యంలో స్వేచ్ఛగా వారి కోర్కెలను ప్రకటించనీస్తే వియత్ కాంగ్‌లతో సహా దక్షిణ వియత్నామీజా తమ వేర్వేరు స్వరూపాలను నిలబెట్టుకోవాలనుకుంటారని అమెరికన్లు తమకు తాము నచ్చ చెప్పుకున్నట్టు కనబడుతున్నది. ఇటువంటి దృక్పథం జెనీవా ఒప్పందంక్రింద ఉభయ వియత్నాంలను ఏకం చేయటానికి చేసుకున్న ఒడంబడికలకు విరుద్ధమైనదని. అయినా ఈ విషయాన్ని అమెరికన్లు పట్టించుకోవటంలేదు. యుద్ధాన్ని దీర్ఘకాలం జరిపే స్టైగాన్‌లో మునుగు చూపు వున్న పౌర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగిన సమయంలో యుద్ధరంగంలో స్తబ్దతను తీసుకువస్తే, ఈ సమస్యను సంతృప్తికరంగా పరిష్కరించుకోవటానికి బాటను వరచటం జరుగుతుందని అమెరికన్లు భావిస్తున్నారు.

ఇదంతా చెప్పటం అమెరికన్లు సరియైనవి వలదాను అనుసరిస్తున్నారని చెప్పటానికి కాదు. ఈ విలేఖరి అభిప్రాయంలోను, భారత ప్రభుత్వ అభిప్రాయంలోను అమెరికన్లు వియత్నాం వ్యవహారంలో పడుతున్న కష్టాలు సామభూతి చూపించ దగ్గవేకాని వారి ధోరణి మాత్రం సరియైనదికాదు. కాని ఈ విషయంలో అభిప్రాయమైన నిర్ధారణకు వచ్చేముందు అమెరికా ఆశిస్తున్న దోవలో సరిగా అర్థం చేసుకోవటం అవసరం.

* * *

వియత్నాంలో తన లక్ష్యాలను సాధించటంలో అమెరికా కష్టాలను ఎదుర్కొంటున్నది. ఇందుకు భారత్ జపాన్, ఇండోనీషియా వంటి దేశాలు అమెరికాకు సహాయ పడకపోవటం, స్వదేశంలో కొంతమంది (ప్రజల అభిప్రాయం వ్యతిరేకంగా ఉండటం కారణాలు అనటం కన్నా దక్షిణ వియత్నాంలో అమెరికాకు బుద్ధిరమైన రాజకీయ స్థావరం లేకపోవటమే కారణమని చెప్పుకోవాలి. ఇది విధివే విరోధం తన్నమలోకటికాదు. సైగాన్‌లో అధికారానికివచ్చిన బలవంతులనబడుతున్నవారు చేసినంతగా అమెరికా కాని ఎవరూ నష్టపరిచేయలేదు. ఇటీవల అమెరికా ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు వియత్నాం సమస్యను గూర్చి నిత్యం సాన్ని ప్రకటిస్తూ ఈ విలేఖరితో మాట్లాడారు. వారు హోనాలూలా సదస్సుకాన్ని గురించి ప్రస్తావించారు. దక్షిణ వియత్నాంలో సుస్థిరత, సంఘ సంస్కరణల శకం దాన్ని వచ్చిందని వారన్నారు. ఇప్పుడు వారంతా నోరు మెదపలేకపోతున్నారు.

వీరి స్థితి యిలా ఉండగా వియత్నాం విధానాన్ని విమర్శిస్తున్నవారికి మరింతధైర్యం వచ్చింది. అధ్యక్షుడు జాన్సన్‌కు అండగా నిలబడటానికి సుముఖత చూపిన మరికొందరు ఇప్పుడు ఎయిర్ మార్షల్ కైకు శ్రీ జాన్సన్ మాట యిచ్చినందుకు ఆయనను ప్రతిమాటిస్తున్నారు. వియత్నాం యుద్ధంలో అమెరికన్లు ఎందుకు కలగ చేసుకున్నారో ఆకారణం మలు మాయం కావచ్చునని కొందరు నందే పోలను ప్రకటిస్తున్నారు.

దక్షిణ వియత్నాం ప్రజలు, దక్షిణ వియత్నాం ప్రభుత్వం తమ్ము కమ్యూనిస్టుల దురాక్రమణనుండి కాపాడవలసిందిగా కోరిన పిమ్మట అమెరికా వియత్నాం యుద్ధంలోకి దూరిందని జేమ్స్ రెస్టన్ న్యూయార్క్ టైమ్స్ వ్రాశారు. ఇప్పుడు దక్షిణ వియత్నాం ప్రభుత్వం ఎక్కడుంది? ఆ మాటకొస్తే, దక్షిణ వియత్నాం ప్రజలు ఎక్కడున్నారు అని ఆయన ప్రశ్నించారు. వియత్నాంలో ఉన్నది 'దేశంలేని సైన్యం' అని ఆయన మాటగా విమర్శించారు.

శ్రీరెస్టన్ అన్నది కూడా నిజం కాదని ఇటీవలి సంఘటనలు బుజువు చేశాయి. ఈ సంఘటనలు దక్షిణ వియత్నాంలో ఒకే సైన్యం లేదని, అక్కడున్నది రెండు లేక మూడు ప్రత్యర్థి సైన్యాలని, కమ్యూనిస్టులతో యుద్ధం చేయటంకన్నా తమలో తాము పోట్లాడుకోవటమే ఈ సైన్యానికు ఎక్కువ ముఖ్యమని నిరూపించాయి.

ఈ సంఘటనలు అధ్యక్ష భవనం అమెరికా విదేశాంగశాఖ, పెంటగన్‌ల అధికారులను ఎంత ఖరుకులో పెట్టినప్పటికీ వారి ధైర్యం సడలిపోలేదు. కైకుకాని ఆయన తర్వాత అధికారానికి వచ్చే వ్యక్తికాని ఏం జరిగినా అమెరికా సైగాన్‌లో తన సైన్యాలు ఉండటానికి న్యాయ పూర్వకమైన అనుమతినిచ్చే నామమాత్రపు అధికారి వెదికి తీసుకురాగలడనే మాట వాషింగ్టన్‌లో వినబడుతున్నది. ఇది ఆదర్శప్రాయమైన మాటలా కనబడటంలేదు, కాని వియత్నాంలోని సురుకీయుద్ధం అదర్శాల ప్రాతిపదికపై జరగటంలేదని అన్న దెవరు?

("స్టేట్స్‌మన్" సౌజన్యంతో)

అమెరికా సంస్కృతి హాలీవుడ్ చిత్రాలు

కిర్నూలు రోటరీక్లబ్‌లో కుమారి లిల్లియన్ ప్రసంగం

(స్వకీయ విలేఖరి)

కిర్నూలు, ఏప్రిల్ 8: "హాలీవుడ్‌చలన చిత్రాలు అమెరికా సంస్కృతిప్రాదాయాలను ప్రదర్శించే చిత్రాలు కావు. కేవలం వినోదానికే నిర్మింపబడుతాయి" అని అమెరికా శాంతి సంఘ వాలంటీరు కుమారి లిల్లియన్ క్విన్ నిన కరూలు రోటరీక్లబ్బులో ఒక ప్రశ్నకు జవాబు చెప్పుతూ అన్నారు.

"హాలీవుడ్ చిత్రాలు చూ అమెరికా నిత్యజీవితంలో అలాపుంటుందనుకోవడంపొరపాటు. కేవలం వ్యాపార దృష్టిలో వినోద దృష్టిలో చిత్రాలు నిర్మిస్తారు. ఉదాహరణకు మీ భారతీయ చిత్రాలలో వాయుకనాయకులు ఆడుతూ పాడుతూ, ఆడవాళ్ళు, పార్కులలో తిరుగుతూ వుంటారు. మరి అదే విధంగా భారత దేశ సంస్కృతిబోధిస్తున్నదా? అదేవిధంగా హాలీవుడ్ చిత్రాలకు, అమెరికా నిత్యజీవితానికి ఎలాంటి సంబంధం లేదు" అని కుమారి క్విన్ తెల్పారు.

"అమెరికాలో కుటుంబ నియంత్రణ ప్రభుత్వం బలవంతం చేయదు. కాని ప్రజలే తమకు తామే వెళ్ళి స్వచ్ఛంగా కుటుంబనియంత్రణ అమలు పరుస్తారు. అలాగే పన్నుకూడా ప్రజలే వెళ్ళి ప్రభుత్వానికి అప్పగిస్తారు" అని కుమారి లిల్లియన్ తెల్పారు. అమెరికాలో ప్రస్తుతం రంగు భేదం లేదని, ప్రతివారికీ జాతీయాభిమానం అధికంగా కలదని కూడా అన్నారు.

భారతదేశ సాంస్కృతి, శాంతి, సత్యం, ధర్మం యింకా తదితర సందేశాలను తెలుసుకొనుటకే నేను భారతదేశానికి వచ్చాను" అని ఆమె అన్నారు.

అమెరికాలోని న్యూయార్కు పట్టణంలో 1961 లో స్వర్గీయ కెన్నెడీ శాంతిసంఘమును స్థాపించారు. 1965 మేనెలలో దాదాపు 400 మంది వాలంటీర్లు భారత దేశానికి వచ్చారు. వారిలో 13 మంది ఆంధ్ర ప్రదేశ్‌కు వచ్చిన వారిలో కుమారి లిల్లియన్ క్విన్ ఒకరు. తిరిగి 1966 మేలో అమెరికా వెళ్ళగలరు.

పై వాలంటీర్లు భారత దేశానికి వచ్చే ముందు దాదాపు మూడు మాసాలు భారతదేశ భాషలను గురించి, సాంస్కృతిని గురించి శిక్షణ యిచ్చారు. కుమారి లిల్లియన్ క్విన్ పట్టభద్రురాలు, తర్వాత ఉపాధ్యాయురాలు శిక్షణ పొందినారు. ఆమె న్యూయార్కు ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్‌వైజరుగా పనిచేస్తున్నారు.

భారతదేశంలో కమ్యూనిటి డెవలప్‌మెంటు కార్యక్రమాలు ప్రాథమిక విద్యావిధానము ఆరోగ్యం, వ్యవసాయం యింకా తదితర విషయాలను పరిశీలించేందుకు వచ్చినారు. రోటరీ క్లబ్బులో వివిధ రకాలైన ప్రశ్నలకు ఆమె సూటిగా జవాబు ఇచ్చారు.

(స్వ. వి.)

ఆకాశవాణి

(తెలుగులో వార్తలు: ఉ: 6; సా: 1.50; రా: 7. ఆంగ్లంలో వార్తలు: ఉ: 8; సా: 1-30; రా: 6; రా: 9.)

మంగళవారం ఏప్రిల్ 12

హైదరాబాదు—ఎ

405.4 మీటర్లు

ఉ. 6—30 వందేమాతరం, 6—45 విజయవాడనుండిరిలే, 6—55 సూక్తిముక్తావళి, 7—15 విజయవాడనుండిరిలే, 7 30 ఎస్.ఎల్.ఎస్. శాస్త్రి: పశుపోషణ, 7—45 రాగ్ చర్చ, 8—15 సంకీర్తనం, 8—30 విజయవాడ నిలె, 9—00 వాతావరణసూచన. మ. 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 విజయవాడనుండి రిలే, 2—0 వాతావరణ సూచన, 2—01 సుగం సంగీత్, 2—20 ఎం. రాయుడు: క్లారినెట్.

సా. 5—30 స్థానికప్రసారాలు, 5—35 విజయవాడ నిలె, 6—05 ప్రాంతీయవార్తలు (తెలుగు), 6—25 ప్రస్తుతాంశం, 6—30 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7—15 విజయవాడనుండి రిలే, 7—25 ముఖ్య ప్రసారములు, విరాము సంగీతం, 7—30 రేడియో వార్తావాహిని, 7—45 వర్తమానపుపులకు సార్థకత ప్రసంగం, 7—55 విరామ సంగీతం, 8 00 వీరుకోలిన పాటలు, 8—40 ఎం. రాయుడు: క్లారినెట్, 9—30 విజయవాడ నిలె, 10—35 ప్రసారసమాప్తి.

హైదరాబాదు—బి

(333.3 మీటర్లు)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

సా. 5—30 నుండి రా. 9—30 వరకు

(89.4 మీ)

ఉ. 6—0 ఎ వలె, 7—45 ప్రసార సమాప్తి.

(40.02 మీ)

8—00 ఎ వలె, 9—00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

42.02 మీ)

మ. 12—30 ఎ వలె, 2—10 గాన సుధ, 2—30 ప్రసారసమాప్తి.

60.12 మీ)

సా. 5—30 ఎ వలె, 7—15 ఎ వలె, 8—30 సుబద్ధ సంగీత్, 8—50 ఎ వలె, 9—30 ఎ వలె, 10—35 ప్రసారసమాప్తి.

విజయవాడ

ఉ. 6—30 వందేమాతరం, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తి ముక్తావళి, 7—15 ప్రాంజలి, 7—30 సంగీత శిక్షణ, 7—45 సమాచారము నిలయ వార్తాలు, 8—00 [illegible] రామజ్యోతి, 9—00 [illegible]

మ. 12—30 హైదరాబాదునుండి రిలే 1—00 వనితావాణి, 2—00 వాతావరణ సూచన.

సా 5—30 [illegible], 5—35 [illegible] సంగీతం, 6—05 వాణ్ణి బృందం, 6—10 ప్రాంతీయ వార్తలు, 6—25 [illegible], 6—30 హైదరాబాదునుండి రిలే, 7—15 [illegible], 7—25 ముఖ్య ప్రసారములు, విరాము సంగీతం, 7—30 హైదరాబాదునుండి రిలే, 7—45 చిత్రతరంగిణి, 8—00 [illegible] ఆవాజులు, 8—15 హిందీలో కవితా కార్యక్రమము, 8—45 విరాము సంగీతం, 9—30 పాత్రతరణయము [illegible], 10—35 ప్రసార సమాప్తి.

మద్రాసు—ఎ

మ. 12—00 నుం 2—10 వరకు.
సా. 5—30 నుం రా. 12—00 వరకు.

మద్రాసు—బి

ఉ. 6—00 నుం 2—10 వరకు.
సా. 5—30 నుం రా. 12—00 వరకు.
ఉ. 6—30 నుం. 9—15 వరకు.
మ. 12—00 నుం సా. 2—10 వరకు.
సా. 6—40 నుం రా. 11—00 వరకు.

ఉ. 6—00 వందేమాతరం, 6—05 ప్రేమా సుకుమార్, 6—35 నేటి కార్యక్రమ వివరణ, వాతావరణ సూచన, 6—45 తుదిప్రార్థనలగలే, 6—55 అరుల్ వాక్కు, 7—00 సంగీత మంజరి, 7—30 సంగీతామృతం, 8—15 అయిగన్‌కుమారవంజి, (తెలుగు) 9—15 ఇతరప్రాంత సంగీతం, 9—30 వాద్య సంగీతం, 9—45 బి. కృష్ణ మూర్తి, 10—15 మెల్లిసై, 10—30 మధుర గీతం, 11—00 ప్రాంతీయ సెయిదిగలే.

మ. 12—00 తిరుచ్చినుండి రిలే, 12—30 ప్రేమా సుకుమార్, 1—00 మాదల్ విగ్నేష్, 1—40 వాద్యగోష్ఠి, 2 10 ప్రసారసమాప్తి.

సా. 5—30 బి. రామమూర్తి: వీణ, 6—05 ప్రాంతీయ సెయిదిగలే, 6—15 సెయిదికురిప్పుగలి, 6—20 చిత్రగానం, 6—40 పాదుపోక్కు, 6—45 వాటిక (తమిళం), 7—00 మధురగీతం, 7—30 తిరుచ్చినుండి రిలే, 8—00 ఆర్. శకుంతల, 8—30 [illegible] కోరిన పాటలు, 9—15 టి. కె. రాధాకృష్ణన్: వేణువు, 10—30 చిత్రగానం, 11—00 కె. సరోజ, 12—00 ప్రసారసమాప్తి.

మద్రాసు—బి

(211.3 మీ)

ఉ. 6—00 ఎ వలె, 7—15 మల్లిసై: ఆంజలి గీతం, 7—30 ఎ వలె, 8—15 ప్రసారసమాప్తి.

మ. 12—00 ఎ వలె, 1—00 పాశ్చాత్య సంగీతం 2—90 వాతావరణ సూచన.

సా. 5—30 పాశ్చాత్య సంగీతం, 6—05 ఎ వలె, 6—20 స్థానికప్రసారములు, 6—40 [illegible]: వీణ, 7—15 జాతీయ (మంగళము (తెలుగు), 7—25 [illegible] సమయము, 7—30 గీతమాలిక, 8—30 ఎ వలె, 8—40 రామ సంగీతం, 9—30 పాశ్చాత్య సంగీతం, 10—35 ప్రసారసమాప్తి.

నెల్లూరుజిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ

నెల్లూరు, ఏప్రిల్ 9: నెల్లూరుజిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీకి, చింతలపల్లి వెంకటకృష్ణారెడ్డిగారిని, (వెనుబల్లి సర్పంచ్) కోవూరు తాలూకానుండి ఏకగ్రీవంగా, ఎన్నుకున్నారు. కోవూరు తాలూకాలో రెండు సంవాయితీ సమితులున్నవి. ఈఎన్నికలో 75 మంది సర్పంచులు పాల్గొనవలసి వున్నది. బుచ్చిరెడ్డిపాలెం సమితినుంచి 38 మంది సర్పంచులు వచ్చినారు. కోవూరు సమితి నుంచి నలుగురు మాత్రమే వచ్చినారు.

దంపూరు పంచాయతీ ఉపఎన్నిక

నెల్లూరు, ఏప్రిల్ 9: కోవూరుతాలూకా దంపూరు పంచాయితీ రెండ్ ఎన్నికలో శ్రీ జొన్నలగడ్డ పెంచల నాయుడిగారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మిహిర్ సేనకు ఆంధ్ర మంత్రి అప్పారావు అభినందన

మధురై, ఏప్రిల్ 9: పాక్ జలసంధిని జయప్రదంగా ఈదిన మిహిర్‌సేన్‌ను అభినందిస్తూ ఆంధ్రప్రదేశ్ క్రీడలు సాంస్కృతిక శాఖమంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు తంతి వార్త పంపించారు.

తాష్కెంట్ ప్రకటన: పాక్ అభిప్రాయాలలో మార్పు

అప్రమత్తంగా వుండాలని శ్రీ మొరార్జీదేశాయ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: తాష్కెంట్ ప్రకటన విషయంలో పాకిస్తాన్ కిప్పుడు రెండు అభిప్రాయాలు ఏర్పడినా, లేక తన అభిప్రాయాలు మార్చుకున్నా ఉద్రేకపడ నవసరంలేదనీ అయితే మనం ఆత్మసంగా ఉండాలనీ మాజీ ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడిక్కడ అన్నారు.

తాష్కెంట్ ప్రకటన నిశ్చయం కాలేదని అయితే భారత్ బహిరంగా ఉండనే భావం పాకిస్తాన్‌లో బలపడుతున్నట్టు కనిపించదనీ, పాకిస్తాన్‌గతంలో కచ్ బాడవపై దండయాత్ర చేసినప్పుడు కూడ అదేతంలో ఇదే విధమైన భావం ఏర్పడిందని శ్రీ దేశాయ్ అన్నారు.

శాంతియుత పరిస్థితులను కొనిరావటానికి తాష్కెంట్ ప్రకటన తోడ్పడిందనీ, ఆ ప్రకటన ఆ ప్రకటనతోనే సమాప్తం కాజాలదనీ శ్

పారిశ్రామికవాడల నిర్వహణలో లోపాలు

వైజాగ్, విజయవాడ, పరంగల్లు వాడల విషయమై మదింపు సంఘం ప్రకటన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 10 :

విశాఖపట్టణం, విజయవాడ, వరంగల్లు లోని పారిశ్రామిక వాడల నిర్వహణలో కనబడుతున్న లోపాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రణాళికా శాఖాధికారులూ రాష్ట్రమదింపు సంఘం వ్రేలెత్తి చూపింది.

ఈ లోపాలను తక్షణం తొలగించి పారిశ్రామికవాడలను అభివృద్ధి పరచాల్సి ఉంది. ఈ సంఘం ఈ పారిశ్రామికవాడలు ఏవిధంగా పని చేస్తున్నాయో పరిశీలనచేసింది. మదింపు సంఘం ఈ విషయాలను తెలియ చేసింది.

మొదటిలోపం పారిశ్రామిక వాడ మంజూరైన తేదీకి, అది నిర్మాణం అయిన వాటికి మధ్య ఎంతో వ్యవధి ఉన్నది. ఈ వ్యవధిలో ఈ ప్రత్యేక కార్యం నిమిత్తం రాష్ట్రప్రభుత్వం కేంద్రంవద్దనుండి తీసుకున్న ఋణం పని లేకుండా ఉన్నది. వడ్డీమాత్రం పెరిగిపోయింది. మంజూరు తేదీకి, నిర్మాణానికి మధ్య వ్యవధి ఎక్కువగా ఉండటంవల్ల నిర్మాణ తేదీ, పారిశ్రామికవేత్తలు ఆ ఫ్యాక్టరీలను తీసుకోవటానికి మధ్య వ్యవధి ఎక్కువైపోయింది. ఈ జాప్యాలవల్ల రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్టణం పారిశ్రామికవాడ విషయంలో కేంద్రానికి రు. 63,000 ల చొప్పున వడ్డీని చెల్లించుకోవలసి వచ్చింది. రు. 44,000 ల వరకు అద్దెను పొగొట్టుకున్నది. విజయవాడ పారిశ్రామికవాడ విషయంలో రాష్ట్రం కేంద్ర యిచ్చిన ఋణాన్ని పది నెలలపాటు ఉపయోగించుకోలేదు. ఈ పదినెలలకు వడ్డీని చెల్లించుకోవలసి వచ్చింది. అద్దెరూపంలో 16000 మేరకు నష్టపడింది.

నిర్మింపబడిన ఫ్యాక్టరీలు కొంతకాలందాకా ఎవరో అద్దెకు తీసుకోకుండా పడివున్నాయంటే పరిశ్రమలశాఖ ముందుగా తగు పథకాన్ని రూపొందించకపోవటమేనని తేటతెల్లం అవుతున్నది. పారిశ్రామికవాడలను అద్దెకు తీసుకోవటానికి తగిన పారిశ్రామిక వేత్తలు లభించకపోవటమే ఇందుకు కారణమని పరిశ్రమలు, వాణిజ్యశాఖ డైరెక్టరు జవాబు యిచ్చారు.

పరంగల్లు పారిశ్రామికవాడ స్థితి ఇంకొక విధంగా ఉన్నది. ముడి పదార్థాల కొరతవల్ల పారిశ్రామికవేత్తలు ఉత్పత్తిని మానుకోవటమే కేక అద్దె చెల్లించని కారణంగా వారిని ఖాళీ చేయించటమైనా జరిగింది. ఈ వాడలలో కల్పించబడిన సౌకర్యాలు నిరుపయోగంగా పడి ఉన్నాయి. మదింపుసంఘం అంచనా ప్రకారం విజయవాడ, విశాఖపట్టణం పారిశ్రామికవాడలలో నిర్మించిన సదుపాయాలలో పడకొండవంతు సదుపాయాలను ఉపయోగించుకోవలేదు. మూడు పారిశ్రామికవాడలలో వైజాగ్‌లో ఫ్యాక్టరీ స్థలాన్ని వాడుకోవటం అసంతృప్తికరంగా ఉన్నది.

అందువల్ల మదింపు సంఘం చతుర్థ ప్రణాళికా కాలంలో పారిశ్రామిక వాడల కార్యక్రమాన్ని విస్తరించటానికి తొందర చూపవద్దని ప్రభుత్వానికి హెచ్చరిక చేసింది.

ఈ పారిశ్రామిక వాడల విషయంలో ఆందోళన కల్గించే మరో అంశం ఏమిటంటే ఈ మూడింటలోవున్న 76 ఫ్యాక్టరీలలో 15 మాత్రం ఈ పరిశీలన జరిగిన సమయానికి పని చేస్తున్నాయి. మిగతావి పని లేకుండా పడి ఉన్నాయి.

మదింపు సంఘం పారిశ్రామికవాడలోని సిబ్బంది పనికి అవసరమైన దానికన్నా ఎక్కువ నున్నదని తెలియచేసింది.

కర్నూలు జిల్లాలో విద్యుచ్ఛక్తి కోత

తుంగభద్ర రిజర్వాయరులో నీటిమట్టం తగ్గుదల

కర్నూలు, ఏప్రిల్ 9 : ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి కొరత తీవ్రంగా ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి సంస్థ వివిధ కాలాలకు విద్యుచ్ఛక్తి సరఫరాను పరిమితం చేసింది. కొన్ని సర్క్యూట్లను కొన్ని గంటల పాటు వినియోగించకూడా.

తుంగభద్ర రిజర్వాయరునుంచి రెండవ పంటకోసం కర్నూలు కడప కాలువకు, రాజోళీ బండ కాలవకు నీరు సరఫరా చేయడంవల్ల రిజర్వాయరులో నీటిమట్టం తగ్గిపోవడంవల్ల తుంగభద్ర జలవిద్యుత్కేంద్రంపనిచేయక కర్నూలు ముప్పుగు ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి సరఫరా తక్కువయింది.

తుంగభద్ర విద్యుచ్ఛక్తిలో మైసూరుకు గలవాటాను మైసూరు పవరుకొని జోగ్ జల పాతంనుంచి తన అవసరాలు తీర్చుకోవలసిందిగా ఆంధ్రప్రభుత్వం మైసూరు ప్రభుత్వంతో సంతవాలు సాగిస్తున్నట్టు తెలుస్తున్నది.

కాని శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణానికి మాత్రం విద్యుచ్ఛక్తి సంస్థ యథావిధిగా విద్యుచ్ఛక్తి సరఫరాచేస్తున్నది.

అంతర పార్లమెంటరీ యూనియన్ సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: అంతర పార్లమెంటరీ యూనియన్ సమావేశాలు కాన్‌బెర్రా (ఆస్ట్రేలియా)లో ఏప్రిల్ 12 నుండి 16 వరకు జరుగుతాయని యిక్కడ ప్రకటించారు.

ఈ సమావేశాలలో 75 దేశాల పార్లమెంటు ప్రతినిధులు పాల్గొంటారు.

భారతదేశం తరపున శ్రీ ఆర్. ఆర్. మోరార్జీ, శ్రీ ఎం. కె. గుజ్రాల్‌లు రేపు బయలుదేరి కాన్‌బెర్రా వెడుతున్నారు.

దమ్మనపల్లెలో అగ్నిప్రమాదం

శాసనసభ్యుని విజ్ఞప్తి

ఖమ, ఏప్రిల్ 9: కడపజిల్లా బద్వేలు తాలూకాలోని దమ్మ పల్లె గ్రామంలో 31—3—66 వ తేదీన అగ్నిప్రమాదం సంభవించి దాదాపు 50 యిండ్లు పూర్తిగా పరకులుమప్రీతి అయినవి. ధాన్యం గూడా కాలిపోయినది. నష్టం దాదాపు రు. 50000 వరకు అంచనా వేయబడినది. ఎండలు ఎక్కువగా వున్నందువలన ప్రజలు తలదాచుకొనుటకు కిడలిక కష్టపడుచున్నారు.

ప్రభుత్వంవారు వెంటనే వారికి ధన రూపేణా సహాయము అందజేయాలనీ, ఆ గ్రామానికి దగ్గరలో గవర్నమెంటుకు చెందిన తాటిచెట్లు యిండ్లు కాలిపోయినవారికి ఉపయోగించుకొనుటకు ఉత్తరువు యివ్వాలనీ శాసనసభ్యుడు శ్రీ పి. నారాయణరెడ్డి జిల్లా కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు.

ఆయన యింకా యిలా అన్నారు: బద్వేలు తాలూకాకు చెందిన చిన్నటపాలెం అను హరిజన వాడ 6—4—66 వ తేదీ అగ్నిప్రమాదానికి గురియై 20 యిండ్లు పూర్తిగా కాలిపోయినవి. ఆ గ్రామములోని వారంతా కడుపేదలైన హరిజనులు. వారికి తినుటకు తిండి, నివసించుటకు యిల్లు లేక నానాకష్టాలు పడుచున్నారు. కర్నూలుమే కడప జిల్లా కలెక్టరు, ప్రభుత్వంవారు ఈ విషయం దృష్టిలోనికి తీసికొని వారికి ధనరూపేణా, ధాన్యరూపేణా, సామగ్రి వగైరాలు, బట్టలు అందజేసి వారికి సహాయపడవలసినదిగా విజ్ఞప్తిచేయుచున్నాను."

హాంకాంగ్‌లో కర్ఫ్యూ

హాంకాంగ్, ఏప్రిల్ 8: జరిగిన మూడు రాత్రులుగా ఇక్కడ కొనసాగుతున్న అల్లర్లను అరికట్టేందుకుగాను హాంకాంగ్ ప్రభుత్వం కర్ఫ్యూను విధించింది. ఈ కర్ఫ్యూ సాయంత్రం మొదలు ఉదయం వరకు అమలులో వుంటుంది.

శ్రీమతి శారదాముఖర్జీ కీర్తిశేషుడైన తనభర్త ఎయిర్ మార్షల్ ముఖర్జీ కాంస్య విగ్రహాన్ని ఈ నెల 6 వ తేదీన ఢిల్లీలోని వాయుభవన్‌లో ఆవిష్కరించారు.

పంజాబ్ ముఖ్యమంత్రిపై పార్టీ సంపూర్ణ విశ్వాసం

తనవద్ద 85 మంది సంతకాలున్నాయని విద్యామంత్రి ప్రబోధ చంద్రప్రకటన

చండీఘర్, ఏప్రిల్ 9: పంజాబ్ విద్యాశాఖ మంత్రి శ్రీ ప్రబోధ్‌చంద్ర నిన్న చేసిన ఒక ప్రకటనలో కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీకి ముఖ్యమంత్రి రామ్‌కిషన్‌పై సంపూర్ణ విశ్వాసం వుందని స్పష్టం చేశాడు.

నన్ను, ముఖ్యమంత్రిని సమర్థిస్తూన్న 85 మంది కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సభ్యుల సంతకాలు నా వద్ద ఉన్నాయి" అని శ్రీ ప్రబోధ్‌చంద్ర అన్నారు.

తనపై విశ్వాసం వున్నదో, లేదో తెలుపవలసిందిగా పార్టీని సాధ్యమైనంత త్వరలో కోరవలసిందిగా తను ముఖ్యమంత్రికి తెలిపానని కూడా ఆయనన్నారు. పార్టీ సభ్యులలో అధిక సంఖ్యాకులు నాపై విశ్వాసం ప్రకటించకపోతే నేను ఒక్కరోజయినా మంత్రిగా వుండడానికి ఇష్టపడనని ఆయన అన్నారు.

కొందరు పంజాబ్ మంత్రులతో సహా పంజాబ్ కాంగ్రెస్ ప్రతినిధులు ఢిల్లీకి వెళ్లి శ్రీ రామ్‌కిషన్‌పై పార్టీకి విశ్వాసంలేదు గనుక, ఆయన పార్టీ విశ్వాసం ప్రకటించు అవకాశం ఇవ్వాలి, లేక కొత్త నాయకుని ఎన్నికకై అవకాశం ఇవ్వాలి, అని అగ్రనాయకులలో అన్నట్టు తెలుపడిన వార్తలను శ్రీ ప్రబోధ్‌చంద్ర ఖండిస్తూ ఇది అసంతృప్తులు, దాన్ సంఘం సూచనల వల్ల నష్ట పడినవారు చేస్తున్న ప్రచారమని ఆయన అన్నారు.

పంజాబ్‌లో ప్రస్తుతం వున్న అస్థిరతను తొలగించడానికి అతి తీవ్రమైన విధానాన్ని అనుసరించవలసిందిగా తను శ్రీ కామరాజును, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కోరానని ఆయన అన్నారు.

"పంజాబ్‌లో రాష్ట్రపతి పాలనను అమలు పరతాలని కొందరు సూచించారు. అది ప్రజాస్వామ్య సిద్ధాంతానికి విరుద్ధం అని ఆయన అన్నారు.

కార్మికుల సంక్షేమ సౌకర్యాలవిస్తరణ

ఆంధ్రముఖ్యమంత్రి శ్రీ జగ్‌జీవన్ రాం ఉద్బోధ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 : కార్మికులకు సంక్షేమ సౌకర్యాలు ఎక్కువగా కలిగించడం అవసరమని, ధరలు పెరుగుతున్న ఈ సందర్భంలో కార్మికులకు లొక్కరూపంగా సహాయం చేయడం వారి చిక్కులను తొలగించదని కేంద్రప్రభుత్వం కార్మిక, ఉద్యోగ శాఖలమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం నిన్న ఇక్కడ కేంద్ర ప్రభుత్వ లేబర్ ఆఫీసర్ల సంఘం వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ అన్నారు.

ఈ వార్షికోత్సవం నేటితో పూర్తవుతుంది.

సంక్షేమం అనేది ఉద్యోగి—యజమాని సంబంధాలలో అత్యంత ప్రాధాన్యం వహిస్తున్నదని మనం కార్మికులకు ఇతోధికమైన సంక్షేమ సౌకర్యాలు కలిగించాలని ఆయన అన్నారు.

సంక్షేమ కార్యక్రమాలపాలు విస్తరించడానికి చాల అవకాశం వుంది గనుక, లేబర్ ఆఫీసర్ల బాధ్యత హెచ్చిందని ఆయన అన్నారు.

ఈ సంఘంలో 230 మంది లేబర్ ఆఫీసర్లు సభ్యులు.

పార్లమెంటు సభ్యులతో కామరాజ్ చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 : రానున్న సాధారణ ఎన్నికల దృష్ట్యా వివిధ రాష్ట్రాలలో కాంగ్రెసు బలం ఎట్లా ఉంటో మదింపు చేయడానికి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ నిన్న వివిధ రాష్ట్రాలకు చెందిన పార్లమెంటు సభ్యులతో మంతనాలను కొనసాగించారు. ఇంతకుముందు ఆయన యిలాంటి సమావేశాలు ఐదు జరిపారు.

రేపు ఆయన యీ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులను ముఖ్యమంత్రులను కాంగ్రెసు కార్యవర్గ సభ్యులను కలుసుకొంటున్నారు.

పార్లమెంటులోని ముస్లిం సభ్యులను, హరిజన, గిరిజన సభ్యులను కూడా కలుసుకొని చర్చించనున్నట్లు శ్రీ కామరాజు పత్రికల వారితో చెప్పారు.

ఐరాలలో సహకార విద్యా శిక్షణ తరగతులు

ఐరాల, ఏప్రిల్ 5: చిత్తూరుజిల్లా బంగారుపాళెం పంచాయితీ సమితి లోని ఐరాల గ్రామంలో సహకార సంఘములపంచాయితీ దారుల శిక్షణ తరగతులకు శ్రీ వి. వి. రామచంద్రారెడ్డి (ఐరాల సకలార్థసహకార సంఘపు (పశిడెంటు) ప్రారంభోత్సవంచేసి సభకు అధ్యక్షత వహించారు.

ఈకార్యక్రమంలో శ్రీ సి. నారాయణ రెడ్డి (గ్రామస్థాయికర్త) శ్రీ యం. రామచంద్రయ్య(నాంపల్లి విశాల సహకార సంఘపు కార్యకర్త) శ్రీ బి. దొరస్వామి రెడ్డి (యర్లంపల్లి సకలార్థ సహకారసంఘపు (పశిడెంటు) శ్రీ వి. మునివెంకటరెడ్డి (మోరంపల్లి సకలార్థ సహకార సంఘపు (పశిడెంటు) శ్రీ పి. కుమారస్వామి నాయుడు (నాంపల్లి విశాల సహకార సంఘపు డైరక్టరు) (ప్రభృతులు కూడా పాల్గొన్నారు.

జిల్లా సహకార విద్యా బోధకులు శ్రీ యం. నాగయ్యగారు సహకార సూత్రములు పంచాయితీ దారుల విధులు, రైతు వంటలు వారి విధానమును గురించి (ప్రసంగించారు. ఈ సహకార శిక్షణ తరగతులకు, ఐరాల, యర్లంపల్లి, మోరంపల్లి, నాంపల్లి గ్రామాల సహకారసంఘములు పంచాయితీ దారులు హాజరైనారు.

రక్షణ విషయాలలో స్వశక్తిపై నిలబడాలి

భారీఎత్తున శాస్త్రీయ పద్ధతులలో కృషి అవసరమని చవాన్ స్పష్టీకరణ

కిర్పి, ఏప్రిల్ 10 :

రక్షణవిషయంలో స్వయంపోషకశక్తిని సంపాదించడానికి శాస్త్రీయపద్ధతులలో జేశీయమయిన శక్తి సంపదలను వృద్ధి చేసుకోవడానికి భారీఎత్తున కృషి అవసరమని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు సూచించారు.

రక్షణ పరిశోధన అభివృద్ధి విషయాల 9 వ వార్షిక సమావేశం (ప్రారంభిస్తూ, విదేశీ సమిధానాలు, ఆయుధాలు సామగ్రిపై ఎల కాలం ఆధారపడి వుండజేమని చెప్పారు. విదేశీ దురాక్రమణ నెదుర్కోవడంలో స్వశక్తి ఎంతవరకు ఉన్నది, మన సాంకేతిక శక్తి ఏపాటిది, మన ఉత్పత్తి ఎలాంటిది అనే విషయాలు ముఖ్యంగాపరిగణనకు వస్తాయన్నారు.

స్థిరమయిన పారిశ్రామిక, పునాది లేనిదే, రక్షణలో స్వయం పోషక శక్తి సాధించలేమని ఇది నిజానికి దీర్ఘకాలిక సమస్యేనని భారత్ వంటి అభివృద్ధి చెందే దేశం దీర్ఘకాలం తన శక్తి, సామర్థ్యాల నన్నిటినీ ఈ ఒక్క దానికే నినియోగిస్తూ ఉండడం బాధాకరమేనని వివరించారు. అందుకే రక్షణ వ్యవస్థకు అందగా శాస్త్రీయ పద్ధతులకు సంబంధించిన జాతీయ విధానం అనుసరించడం అవసరమని స్పష్టం చేశారు. ఇంకా ఇలా అన్నారు:

"అంతర్జాతీయసంప్రదాయాలను,సూత్రాలను త్రోసివుచ్చి చైనా 1962 లో మనపై దాడి చేసింది. దానితో మనం సర్వదా రక్షణ సన్నాహాలలో ఉండవలసిన అవసరం ఏర్పడింది. మన దేశ చరిత్రలో 1965 మనకు కీర్తి (ప్రతిష్ఠలు తెచ్చిన సంవత్సరంగా పేర్కొనాలి. మన దేశభక్తి, ధైర్య సాహసాలు, ఆయుధ బలం, దృఢత్వం అన్నీ అందరికీ తెలిసివచ్చాయి. పశ్చిమ సరిహద్దులో దురాక్రమణను (త్రిప్పికొట్టాం. విజయం సాధించాం. దేశాన్ని రక్షించడానికి మన సైన్యానికి శక్తివంతమయిన ఆయుధాలను సామగ్రిని సమకూర్చడం మన బాధ్యతగా స్పష్టమవుతుంది."

"ప్రస్తుత కాలంలో ఎలెక్ట్రానిక్స్, చోదిత (అస్త్రాలు, ఇతర సాధన సామగ్రి విషయమై ఎంతో శ్రద్ధ వహించవలసి వున్నది. మునుముందు జరిగే యుద్ధాలలో ఈ చోదితాస్త్రాలే విరివిగా వాడబడతాయి. కనుక వాటి తయారీ, వాడకంలో మన సామర్థ్యం దృఢతరకంకావాలి. దానిపిదనే మన రక్షణ శక్తి ఎక్కువగా ఆధారపడి ఉంది."

"రంగంలో సైనికుల వెంట శాస్త్రవేత్తలను పంపడం వలన ఉభయులు కలసి మెలసి అర్థం చేసుకుంటూ పని చేయడానికి, తోడుగా వుండడానికి వీలుంటుంది. ఈ పద్ధతి మంచిదే."

"రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ తన మామూలు కార్యకలాపాలతో పాటు శిక్షణ రంగంలో కూడా కొన్ని బాధ్యతలు స్వీకరించింది. రక్షణ సిబ్బందికి శాస్త్ర విజ్ఞానం, సాంకేతిక విషయాలలోనూ రేడియోధర్మ వైద్య విధానం, తత్సంబంధమయిన ఇతర అంశాల గురించి శిక్షణ నిస్తుంది."

ఈ సమావేశానికి రక్షణశాఖ అధ్యక్షుడుగల వివిధ లేబొరేటరీల అధికారులు హాజరయారు. నిరుడు జరిగిన దానిని సమీక్షించి వచ్చే ఏడాదికి పథకాలు, లక్ష్యాలు నిర్ణయిస్తుంది.

టిస్కోతో ప్రభుత్వం ఒప్పందం

న్యూఢిల్లీ, ఏప్రిల్ : తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీవారితో(టిస్కో) భారత ప్రభుత్వం, కంపెనీ నుంచి తనకు రావలసిన బాకీకి సంబంధించిన వడ్డీని గూర్చి కొత్త ఒప్పందం వ్రాసుకున్నది.

1954 మే నెలలో భారతప్రభుత్వం కంపెనికి 10 కోట్ల రూపాయలు ప్రత్యేకమైన అడ్వాన్సుగా ఇచ్చింది.

ఇప్పుడు ఎదిరిన యీ ఒప్పందం ప్రకారం అటు టిస్కో, ఇటు ప్రభుత్వంవారు కపాదా, ఈ అడ్వాన్సు సంబంధించినంతవర : ఏమంటే 1966 ఫిబ్రవరిలో టిస్కో అసలు 5 కోట్ల రూపాయలు చెలి ంచింది. మిగతా 5 కోట రూపాయలను వాయిదాల పద్ధతిని 1972 మార్చి 3 లోగా చెలిస్తుంది.

ఇప్పుడు చెల్లించవలసి వున్న అసలుపై 1965 ఏప్రిల్ నుంచి ఆరు నెలకు ఒకసారిగా టిస్కో వడ్డీని చెల్లిస్తూ వుంటుంది.

పాత వడ్డీ విషయంలో కూడా యీ ఒప్పందంలో కొన్ని కొత్త ఏర్పాటు జరిగాయి.

బాంగ్‌కాక్ వాణిజ్య ప్రదర్శనం

పాల్గొనడానికి ఇంతవరకు 42 దేశాల అంగీకారం

కలకత్తా, ఏప్రిల్ 9 : వచ్చే శీతకాలంలో బాంగ్‌కక్‌లో జరుగనున్న ప్రదాన ఆసియా దేశాల వాణిజ్య ప్రదర్శన నిర్వాహకుడు కర్నల్ ఎం. ఎల్. ఏ. కంబు నే డిక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఇంతకు 40 కి పైగా దేశాలు ఈ వాణిజ్య ప్రదర్శనంలో పాల్గొనడానికి అంగీకరించాయని అన్నారు.

కర్నల్ కంబు థాయ్‌లెండ్ విదేశాంగశాఖ డైరెక్టర్‌జనరల్. ఈయన ఈ వారం (ప్రారంభంలో ఇక్కడికి వచ్చాడు. వచ్చే నవంబర్ 17 నుంచి డిసెంబర్ 10 వ తేదీవరకు బాంగ్‌కాక్‌లో జరుగనున్న ఈ ప్రదర్శనం విషయమై చర్చలు జరిపారు.

ఈయన నగరంలోని వాణిజ్య పరిశ్రమ ప్రతినిధులను, ప్రభుత్వాధికారులను కలుసుకుని, బాంగ్‌కాక్ ప్రదర్శనంలో పాల్గొనవలసిందిగా కోరాడు.

ఢిల్లీలోని మద్రాస్ పాఠశాలకు రమణ మహర్షిచిత్రం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం నిన్న స్థానిక మద్రాస్ విద్యాసంఘం హైయర్ సెకండరీ స్కూలుకు శ్రీ రమణ మహర్షి వర్ణచిత్రాన్ని బహూకరించారు.

ఢిల్లీలోని రమణ కేంద్రం తరపున శ్రీ భక్తవత్సలం ఈ చిత్రాన్ని బహూకరించారు. విద్యార్థులు ఆధ్యాత్మిక జ్ఞాన సంపన్నులు కావడానికి ఉపాధ్యాయులు రమణ మహర్షి బోధనలను ప్రచారం చేయాలని కోరారు. ఈ లక్ష్యసిద్ధికి ఈ చిత్రం వారికి నిరంతరం ప్రోత్సాహకరంగా వుండగలదని అన్నారు.

సభా సమాప్తిలో రమణ గీతాలు గానం చేయబడ్డాయి.

క్రొత్త గుళ్ళలో శృంగేరీ స్వామి

విజయవాడ, ఏప్రిల్ 4 : భగవంతుని ఆజ్ఞలను పాటించినట్లయితే మనకు సమస్త సౌఖ్యాలు సుస్థిర శాంతి లభించగలవని యీ సాయంకాలం యిక్కడ క్రొత్త గుళ్లలో తమకు సమర్పించిన సమ్మానపత్రానికి సమాధానం యిస్తూ (ప్రకటించారు.

శ్రీ స్వామివారు శంకరమఠంనుండి వేద పండితుల స్వస్తివాచకములు, శ్రీ శృంగేరీ శారదాపీఠ నాదస్వర విద్వాంసుల మంగళ వాద్యాలతో పాల్గొనారులె క్రొత్త గుళ్లకు వూరేగింపులో వచ్చారు.

ఆలయ ధర్మకర్తలసంఘం తరపున శ్రీయుతులు గవ్వ సేషతారం, తెలుగుంటల విశ్వనాథరావు మొదలగువారు స్వామివారికి పూర్ణకుంభంతో స్వాగతమిచ్చారు. (స్వామి వారు ఆలయ (ప్రవేశంచేసి భగవద్దర్శనం చేసుకున్నారు. శ్రీమతి జ్ఞాన (మహాన్యాసం పాటకచ్చేరి జరిగింది. శ్రీ గరికపాటి నరసింహారావు గుప్త, శ్రీ కరుణశ్రీ రచించిన (శీ శారదా స్తోత్రాన్ని పఠించారు. శ్రీ విశ్వనాథరావు స్వాగతాన్ని సమర్పించారు.

ఉద్యోగులు-ఉద్యోగాలు

(ఆంధ్రపత్రిక (ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 6: సెలవు అనంతరం శ్రీ టి. పద్మనాభన్, ఐ. ఎ. ఎస్. రెవిన్యూబోర్డు అదనపు సంయుక్త కార్యదర్శిగా తిరిగి నియుక్తులయారు.

వాణిజ్యపన్నుల డెప్యూటీ కమీషనర్ శ్రీ పి. సీతారాం, ఐ. ఎ. ఎస్. కు ఏప్రిల్ 18 నుంచి 62 రోజులు సెలవు మంజూరు అయింది.

సెలవు పూర్తి అయినప్పుడు శ్రీ ఎస్. భూతలింగారావు, ఐ. ఎ. ఎస్. సహకార సంఘాల (రిపయునిక ఎరుపులు) అదనపు రిజిస్ట్రార్‌గా ఉంటారు.

శ్రీ ఖాదర్ ఆలీఖాన్, ఐ. ఎ. ఎస్. సెలవు నుంచి వచ్చిన అనంతరం, సహకారసంఘాల సమీక్షించబడిన సాంఘ్యవ్యవసాయ పథకం అదనపు రిజిస్ట్రార్‌గా ఉంటారు.

అసిస్టెంటు డివిజనల్ ఫైర్ ఆఫీసర్ శ్రీ ఎస్. కరీమ్‌తుల్లా చార్జీ తీసుకునే లేదో లగాయతు తాత్కాలికంగా డివిజనల్‌ఫైర్‌ఆఫీసర్ పదవిలో నియుక్తులయ్యారు. శ్రీ వి. ఆనందరావు, ఐ. ఎ. ఎస్. నల్లమలగోదావరి జిల్లాలో రెండవతరగతి మేజిస్ట్రేటుగా నియుక్తులయారు.

శ్రీ కె. సుబ్బారావు గుంటూరుజిల్లాలో రెండవతరగతి మేజిస్ట్రేటుగా నియుక్తులయారు.

నెల్లూరు జిల్లా పంచాయతీ ఆఫీసరు శ్రీ వై. వి. రమణారెడ్డికి ఏప్రిల్ 1 వ తేదీ నుంచి 75 రోజులు సెలవు మంజూరు చేశారు.

పెట్టుబడిపై 11% ప్రతిఫలం వచ్చేట్టుగా విద్యుత్ రేట్లు

పారిశ్రామిక వేత్తల ఆందోళన

(ఆంధ్రపత్రిక (ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 9 : విద్యుచ్ఛక్తి సప్లయి రేట్లను పెట్టుబడిమీద 11 శాతం (ప్రతిఫలం వచ్చేవిధంగా హెచ్చించాలని వివిధ స్థాయిలతో చర్చల అనంతరం ఆసింతానికి విశ్వయించబడింది.

పరిశ్రమలకు సప్లయి చేసే విద్యుత్‌కు రేటు మీ హెచ్చించాలని రాష్ట్ర ఎలెక్ట్రిసిటీ బోర్డువారి నిర్ణయం రాష్ట్రంలోని పారిశ్రామిక వర్గాలలో ఆందోళన కలిగిస్తున్నది.

కొంతకాలం క్రిందట (ప్రణాళికాసంఘం తాలూకు ఒక బృందం వారి పరిశీలనలో రేట్లు పెంచకుండా ట్టుబాటుగా పని చేయడం ఎలెక్ట్రిసిటీ బోర్డులకు సాధ్యం గాదని తేలింది.

ఆంధ్రప్రదేశ్ ఎలెక్ట్రిసిటీబోర్డుకుసంబంధించినంతవరకు ఈ హెచ్చింపు పెట్టుబడిమీద 6 శాతంనుంచి 11 శాతం అవుతుంది. అందువలన విద్యుచ్ఛక్తి రేట్లను హెచ్చించవలసిన అవసరం ఏర్పడింది.

30% వరకు విద్యుచ్ఛక్తి సప్లయి కోతక్కు తోడుగా ఈ హెచ్చింపువల్ల చాలా ఇబ్బందికి గురి కావలసి వస్తుందని పారిశ్రామికవర్గాల వారు అభిప్రాయపడుతున్నారు. పరిశ్రమలు చెల్లించవలసి విద్యుచ్ఛక్తిబిల్లు 35% నుంచి 40 వరకు పెరుగుతుంది. ఇందువలన విస్తరణ కార్యక్రమాలుగూర్చి పునరాలోచన చేయవలసిన అవసరం ఏర్పడవచ్చునని కొంతమంది పారిశ్రామికవేత్తలు భయపడుతున్నారు

వ్యవసాయానికి యూనిట్ 8 పైసలకు సప్లయిచేస్తూ, పరిశ్రమలకు 14పైసలు చార్జి చేస్తున్నారనీ, వ్యవసాయోత్పత్తి పెంపుదలకు సౌకర్యాలు కల్పించినందుకు ఆశ్చర్యం ఏమీలేదనీ అయితే ఆ దార్యం ఎలెక్ట్రిసిటీ బోర్డుకే నష్టదాయకంగా వుండకూడదనేది తమ అభిప్రాయమని పారిశ్రామికవేత్తలు ఈ సందర్భములో సూచిస్తూ వున్నారు. ఇది బోర్డుకు భరించదగినదంటే భారమని కూడా వారు అంటున్నారు.

ఈహెచ్చింపువల్ల కొన్ని పరిశ్రమలునాడకం దార్ల పైకి వెట్టబడుతుందీ, పరికొంతమంది పారిశ్రామికవేత్తలు ఈ హెచ్చింపు, అలజడి లేకుండా అట్లా చేయుటకు వీలు లేనంత ఎక్కువగా వున్నట్లు భావిస్తున్నారు.

మరో 50 వేల ఎకరాలు హరిజనులకు రక్షణ

కేంద్రసంఘ సభ్యులకు కర్నూలు హరిజన నాయకుల సూచన

కర్నూలు, ఏప్రిల్ 9 : కేంద్రప్రభుత్వం అయిమించిన అస్పృశ్యతా నివారణ, నిమ్న జాతి ఆర్థిక, విద్యాభివృద్ధి సంఘం సభ్యులు నిన్న అనంతపురంనుంచి ఇక్కడికి వచ్చారు.

సంఘాధ్యక్షుడు శ్రీ విజయపెరుమాల్ సభ్యులు (శీయుతులు సి. దాస్, బి. కె. గాయిక్వాడ్ వీరు పార్లమెంటు సభ్యులు), ఎస్. ఎం. పిల్లయ్య, నారాయణదీన్, జీవన్‌లాల్, సి. వి. పాల్, ఎం.ఆర్. కృష్ణబాలకృష్ణన్ ఎస్.కె.కౌల్ జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో సలుపురు అధికార అనధికార (ప్రముఖులనుంచి సాక్ష్యం సేకరించారు. జిలా కలెక్టర్ శ్రీ జి. ఆర్. వాయర్, జిల్లాపోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. ఎస్. శ్రీనివాస్, జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ బి. ఎస్. రామకృష్ణారెడ్డి, పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. రఘురామిరెడ్డి, శ్రీయుతులు ఎస్. నాగప్ప, ఎస్. కె. లింగం, ఎం. హనుమప్ప, డి. గోవిందదాస్ సాక్ష్యం ఇచ్చారు.

అస్పృశ్యత నూరింట ఒక్క పాలైనా తొల పోలేదని, అలూరు, అదోని తాలూకాల లోని కొన్ని గ్రామాలలో హరిజనులకు దేవాలయాలలో (ప్రవేశం ఇవ్వకపోవడంమాత్రమే కాక, తమకులం చెప్పుకుంటే హరిజన ఉపాధ్యాయులకు నవర్లుల స్థానాలలో ఇండ్లు దొరకడం లేదని, జిల్లాలోని గ్రామ ప్రాంతాలంతటా సాంఘికమైన వెలి, ఆర్థికదాస్యం నిమ్న జాతులకు ఎంతమాత్రమూ పోలేదని, నిమ్నజాతి ప్రతినిధులందరూ చాలవరకు సాక్ష్యం ఇచ్చారు. ఈ పరిస్థితి పట్టణ ప్రాంతాలలో లేదని వారు తెలిపారు.

అస్పృశ్యతతోలాగ నిమ్నజాతులు ముందుకు రావాలంటే, ఉమ్మడి హాస్టళ్లు, ఉమ్మడి శ్మశానవాటాలు ఏర్పాటు చేయాలని, ఉద్యోగులలో (ప్రత్యేకమైన కేటాయింపు, శాసన సభలలోను స్థానాల కేటాయింపు, సాంకేతిక శిక్షణ ఋణాలు మరి 50 సంవత్సరాల వరకు కొనసాగాలని నిమ్నజాతి ప్రతినిధులందరూ ఏకగ్రీవంగా తమ అభిప్రాయం ప్రకటించారు.

నభ్రికీలు పొందిన హరిజన వసతి గృహాలు సరిగా పని చేయడం లేదని, అందువల్ల హరిజనులకు జిల్లా అంతటా రెసిడెన్షియల్ స్కూళ్లు నెలకొల్పాలని కొందరు సూచించారు.

తాజ్‌మహల్ మరమ్మత్తులు

ఆగ్రా, ఏప్రిల్ 8: 1921తర్వాత భారీ ఎత్తున మరమ్మత్తులు అక్కరలేని తాజ్‌మహల్‌కు ఇప్పుడు పెద్ద ఎత్తున మరమ్

పాఠశాలల్లో బోధనా భాష

డా॥ వామనరావు సలహా

చిరువల, ఏప్రిల్ 9: "అందరూ మాతృభాషలలోనే యూనివర్సిటీ విద్యవరకుబోధన చేయాలను అభిలషిస్తున్నప్పుడు, అందోళన చెందుతున్నప్పుడు, ప్రభుత్వ యంత్రాంగం కూడా ప్రాంతీయ లేక జాతీయభాషలలోనే జరుగాలని, ప్రభుత్వముగే మాట్లు చెందుతున్న కాలంలో మీరు హైస్కూళ్లలో విద్యను, ప్రాథమికవిద్యను మాతృ భాషలోనే బోధించడమును. ప్రయత్నించడం ఎంత సరియైన పద్ధతో యోచనచేయండి" అని కేంద్రప్రభుత్వం చే తిరువతిలో నెలకొల్పబడిన "ఇంగ్లీషు బోధనాకేంద్ర పాఠశాల ప్రథమ వార్షిక సభకు అధ్యక్షత వహిస్తూ శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వైస్-చాన్సలర్ డాక్టరు వి. ఏ. రామనరావుఅన్నారు. పాఠశాల ను సంవత్సరం కాలంలో నిర్వహించిన తీరు, కొనసాగించిన విధం, న్యాయాను సంస్కృత సంగీత కార్యక్రమములను ప్రశంసిస్తూ 80మంది విద్యార్థులలో కూడిన యీ పాఠశాల వార్షికోత్సవము పట్టణంలో ఇంచుమించు అందరి మేధావులను, ప్రముఖులను ఆకర్షించడం, అందులో చాలా మంది తల్లి తండ్రులుగా పాల్గొనడం హర్షించదగిన విషయము అన్నారు.

తరువతి దేవస్థానం ఎక్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ కె. ఉమాపతిగారు ఉపన్యసిస్తూ "బోధనాభాష ఇంగ్లీషు అయినా, బోధించు విషయము, అందులోని సంస్కృతి భారతీయ'మని జవాబిచ్చారు. ఈపాఠశాల అభివృద్ధికి తిరువతి దేవస్థానంవారు అన్నివిధాల తోడ్పడగలరని హామీ యిచ్చారు. వివిధపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టారు.

స్కూలు ప్రిన్సిపాలు శ్రీమత్రబ్రహ్మణ్యం గారు వార్షికనివేదిక చదివారు. శ్రీ భుజంగరావు వందన సమర్పణ చేశారు. తరువాత సంస్కృతి కార్యక్రమములు జరిగినవి.

(స్వ. వి.)

మదరాసుకు గోపాలన్ క్రికెట్ ట్రాఫీ

కొలంబో, ఏప్రిల్ 8: నిన్న కొలంబో జీవన్‌వద్ద ముగిసిన మూడు రోజుల క్రికెట్ పోటీ లో మదరాస్ క్రికెట్ అసోసియేషన్ సీలోన్ అధ్యక్షుని 11 ను మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యంతో వోడించి గోపాలన్ ట్రాఫీని తిరిగి కైవసం చేసుకున్నది. స్కోరు:—మదరాస్—398. మూడుకు 36.

సీలోన్ అధ్యక్షుని జట్టు:—143, 345.

భారత రైల్వేలలో స్వయంసమృద్ధిసాధన

కేంద్రమంత్రి శ్రీ పాటిల్ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10: భారత రైల్వేలు అనేక అవసరాల విషయంలో 90 శాతం మేరకు స్వయం సమృద్ధిని సాధించుటమేకాక వ్యాగనులు, రైలు పెట్టెలు తదితరమైన సులభ్య పరికరాల విషయంలో ప్రపంచ ఎగుమతి మార్కెట్‌లో కూడ ప్రవేశించగలిగాయని భారత రైల్వేమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ అన్నారు.

రైల్వే వారోత్సవాల సందర్భంగా రైల్వే పనివారలనుద్దేశించి గత రాత్రి రేడియోలో ఒక సందేశాన్నిచ్చుచూ శ్రీ పాటిల్ పై విధంగా అన్నారు.

తగిన నిధులు, అవకాశాలు అందుబాటులో ఉంటే భారత కార్మికుడు నైపుణ్యంలోనూ, కష్టించి పని చేయటంలోనూ ప్రపంచంలో ఎవరికీ తీసిపోదనటానికి కావలసినంత సాక్ష్యముందని శ్రీ పాటిల్ అన్నారు.

రైల్వే పనివారల తీవ్ర కృషిని ప్రశంసిస్తూ శ్రీ పాటిల్ 'వారు తమ జీవితానికి ఒక అర్థాన్నీ, ప్రయోజనాన్నీ కల్పించారు' అని అన్నారు. వారు తమ పనికి అంకితమైనారనీ, అహర్నిశలూ కష్టించి భారత రైల్వేలను ఈనాడున్న సమర్థమైన స్థితికి తీసుకుని వచ్చారనీ ఆయన అన్నారు.

ఇటీవలి భారత్ పాక్ సంఘర్షణకాలంలో రైల్వేలు నిర్వహించిన పాత్రను శ్రీ పాటిల్ ప్రశంసించారు.

113 సంవత్సరాల క్రితం బొంబాయి, థాణాల మధ్య మొదటిసారిగా 33 కిలోమీటర్ల రైల్వే లైను వేయటం జరిగిందనీ, అనాటినుండీ దేశంలోని రైల్వేలు పరిణతంగా అభివృద్ధి చెందాయనీ, ఈనాడు ప్రపంచంలో ఒకే యాజమాన్యం గల రైల్వేలలో భారత రైల్వే రెండవ స్థానాన్ని ఆక్రమిస్తున్నదనీ ఆయన అన్నారు.

అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థకు భారత రైల్వేలు ఎంతో దోహదం చేస్తున్నాయనీ, అంతేకాక ప్రపంచంలోని అనేక యితర రైల్వేలు భారీ సబ్సిడీపై ఆధారపడుతుండగా భారత రైల్వేలు ఆర్థికంగా లాభదాయకంగా పని చేస్తున్నాయనీ శ్రీ పాటిల్ అన్నారు.

రైల్వే పనివాడిలు ఇకముందు కూడ తమ తీవ్ర కృషితో సత్ఫలితాలను అందచేయగలరని ఆశించవచ్చని శ్రీ పాటిల్ అన్నారు.

రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం

కర్నూలు, ఏప్రిల్ 8: కర్నూలుపట్టణ రోటరీక్లబ్బు సభ్యులు శ్రీ టి. రామచంద్ర శాస్త్రి అధ్యక్షతన సమావేశమై క్రింది వారిని నూతన కార్యవర్గ సభ్యులుగాఎన్నుకున్నారు. అధ్యక్షుడు శ్రీ మేడం రాధాకృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. అర్. నాయక్, శ్రీ వాంజీబాయి, గ్రంథకార్యదర్శి శ్రీ కె. సుబ్రమణ్యం, కోశాధికారి శ్రీ సమరాల లక్ష్మీనారాయణ, డైరెక్టరు శ్రీ బి. జి. యల్లయ్య, బి. ఎం. సర్దా, శంకరనారాయణ, అనంతరాం సింగ్ ఎన్నికైనారు. (స.వి.)

బందరు రేవులో వార్పు అభివృద్ధి

50 వేలు మంజూరు చేసినట్లు మంత్రి శ్రీ రాఘవులు వెల్లడి

బందరు, ఏప్రిల్ 7. ఆంధ్రప్రదేశ్ విద్యుత్‌రేవుల శాఖ మంత్రి శ్రీ తాపీటి వీర రాఘవులు నేటి సాయంత్రం బందరు రేవును సందర్శించారు. రాష్ట్ర రేవుల అధికారి శ్రీ సత్యనారాయణ, రేవులో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు.

జిల్లాపరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ మండలి వెంకటకృష్ణారావు, పార్లమెంటు సభ్యులు శ్రీ మండలి వెంకటస్వామి, రేవు వ్యాపారులు శ్రీ పుసులూరి జగన్నాథరావు మంత్రితో చర్చించారు.

"బందరు రేవు కొత్త వార్పు కొరకే చేసేందుకు రూ. 50 వేలు మంజూరు చేశారని, నిర్మాణంలో నున్న రోడ్డు వే: మూసాంతానికి పూర్తి చేయాలని, కొత్త వార్పుకు రైలు లైను విస్తరణ గురించి ఢిల్లీలోని అధికారులతో చర్చిస్తాన"ని మంత్రి శ్రీ రాఘవులు అన్నారు. (స.వి.)

ఎస్ క్రుమాకు చైనా ఆయుధ సహాయం

ఘనా ఆరోపణకు పెకింగ్ తిరస్కృతి

అక్రా, ఏప్రిల్ 9: ఘనాలో డా. ఎస్ క్రుమా అధికారాన్ని పునరుద్ధరించటానికిగాను చైనా "నీకి ఆయుధాలు సరఫరాచేస్తున్నదని ఘనా కొత్త ప్రభుత్వం చేసిన ఆరోపణను పీకింగ్ నేడు తిరస్కరించింది.

ఇందుకు సంబంధించిన పత్రికా ప్రకటన ఇక్కడి చైనా రాయబారి కార్యాలయం నుండి నేడు వెలువడింది.

గత బుధవారం నాడు ఘనా ప్రభుత్వం ప్రకటించిన వివిధ్యత్రలలో పీకింగ్ చర్యలు ఘనా చైనాల మధ్యగల సత్సంబంధాలను చెడగొట్టే విధంగా ఉన్నాయని నిందించటం జరిగింది. ఇప్పుడు చైనా రాయబారి కార్యాలయం నుండి వెలువడిన ఈ ప్రకటన గత బుధవారం నాడు ఘనా చేసిన ప్రకటనకు సమాధానంగా భావించవలసి ఉంటుంది. చైనా రాయబార కార్యాలయ ప్రకటనను ఘనా రేడియో తన వార్తావళిలో పేర్కొన్నది.

డా. ఎన్‌క్రుమా ఘనాలో అధికారంలో ఉండగా చైనా ప్రజలు అనేక ఇతర దేశాలలోని ప్రభుత్వాలను కూల్చాలనే నిమిత్తమై విధ్వంసకారులకు ఘనాలో శిక్షణ యిచ్చారని ఘనా ప్రభుత్వం చేసిన ఆరోపణను కూడ చైనా రాయబార కార్యాలయం ఈ ప్రకటనలో ఖండించింది.

రాయలసీమలో జమీనహాయ విచారణ సంఘం పర్యటన

హైదరాబాద్, ఏప్రిల్ 9: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌సంఘం నియమించిన క్జామీనహాయ విచారణ సంఘం ఏప్రిల్ 17 నుండి 20 వరకు కర్నూలు, అనంతపురం,కడప చిత్తూరు జిల్లాల్లో పర్యటిస్తారు. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి కూడా పర్యటనలో ఈసంఘం వంట వుంటారు.

17వ తేదీన కర్నూలు, 18 అనంతపురం 19 కడప 20 చిత్తూరు (మదనపల్లి)లో సంఘాన్ని కలుసుకొని సాక్ష్యం ఇవ్వవలసిందిగా కాంగ్రెసు సంఘాలకు కిసాన్ కాంగ్రెస్ సంఘాలకు, సమితి అధ్యక్షులకు, సహకార కార్యక్రమాలలో సంబంధం వున్న యితరులకు విచారణ సంఘం లధ్యక్షులు శ్రీ సి. బాలిరెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు.

* దినఫలం *

11-4-1966 సోమవారం

శక సం॥ 1888 చైత్రమాసం 21

సూర్యోదయ వ్యవహారాలకు

ఏప్రిల్ 11 సోమవారం—ఉదయం గం 8—51 వరకు తిథిమంచిదికాదు. తరువాత మంచిది. సాయంత్రం గం 4.24 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు. 12 మంగళవారం ఉదయం గం 10.6 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. సాయంత్రం గం 6.25 వరకు నక్షత్రం మంచిదికాదు. తరువాత మంచిది.

ప్రయాణాలకు

ఏప్రిల్ 11 సోమవారం— ఉదయం గం 8.51 వరకు తిథిమంచిదికాదు. తరువాత మంచిది. సాయంత్రం గం 4.24 వరకు నక్షత్రం మంచిది. (అంజయోగం మంచిది కాదు) తరువాత మంచిదికాదు. (ఉత్పాత యోగం మంచిదికాదు). 12 మంగళవారం—ఉదయం గం 10.6 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. సాయంత్రం గం గం 6.25 వరకు నక్షత్రం మంచిదికాదు. (మిత్రయోగం మంచిది.) తరువాత సామాన్యం (మానస యోగం మంచిది).

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించ వలెను.)

జన్మదినఫలం

ఏప్రిల్ 11. ఇతరుల దృష్టిలో యీ సంవత్సరం మీకు యోగవంతమైనదేకాని, మీకుమాత్రం తృప్తికరంగా ఉండదు. ఎప్పుడూ ఏదిముందిలోకంటి తిరగడం, అందరూ మీమాటకు "ఔనౌనా!" అనడం జరుగుతుందిగాని అందువల్ల మీకు జరిగే దేమీ ఉండదు. వృత్తివ్యాపారాల్లో చాలా క్రమమీరిన స్వల్పాభివృద్ధిని సాధించగలరు. ఉద్యోగంలో మీ మంచితనమే మీకుయిబ్బందిని కలిగిస్తుంది. ఆరోగ్యం బాగాఉంటుంది. కుటుంబసంతోషం లభిస్తుంది. శుభకార్యాలు కొంచెంక్రమమీరిన వెరవేరతాయి. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

మేషం :

నిన్నటికంటే యీదినం బాగా ఉంటుంది. వ్యాపారంలో మీకు ముందుగా లాభించగల మార్పులు వస్తాయి. సాహిత్యకళారంగాల్లో మీకృషి ప్రోత్సాహకరంగా ఉంటుంది.అశ్విని నక్షత్ర జాతకులకు మాత్రం అనుకూలంగా ఉండదు.

వృషభం :

వృత్తివ్యాపారాల్లో అకస్మికంగా ఆందోళన కలిగించే పరిస్థితులు యేర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టంవస్తుంది. ప్రయాణాల్లో ప్రమాదముగలదు. రోహిణీనక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిధునం :

ఫలితంమాట యిలాగున్నా, ప్రయత్నించిన ప్రతివని సులువుగా వెరవేరుతుంది. కుటుంబవ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. సంఘసేవికులకు మంచి సమయం. పునర్వసూ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

కర్కాటకం

లాభాలికమైన మొగసాలాలక్రింద లోంగి సొయినదబ్బుకు సంబంధించిన వాగ్దానాలు చేయడం తగదు. శుభవార్తలంగా వ్యయం జరుగుతుంది. ఎవరితోను వాదప్రతివాదాలకు దిగడం మంచిదికాదు. పుష్యమీ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడంఅవసరం.

సింహం :

వృత్తివ్యాపారాల్లో శ్రమకలిగిన, దానికి తగిన ప్రతిఫలం లభించగలదు. రాజకీయ వ్యవహారాల్లో ప్రతివక్షాలు బలహీ పడేసంఘటనలు జరుగుతాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. మఘానక్షత్ర జాతకులకు మాత్రం అనుకూలంగాండదు.

కన్య :

వృత్తివ్యాపారాల్లో యింతవరకు మీకు అనుకూలంగా ఉన్న, వారే యిప్పుడు మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. సమయానికి దొరకలేక విధంగా డబ్బు చేతికి వస్తుంది. ఆరోగ్యం బాగా ఉండదు. హస్తానక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

తులా:

వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఊరుకుగా సాగుతాయి. అధికారులువలన జరుగవలసిన వ్యవహారాలను మాత్రంపూర్తిగా వెరవేరేవరకు నమ్మడానికి అవకాశంలేదు. విలాసవస్తువులు కొంటారు. చిత్తానక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

వృశ్చికం:

వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. కుటుంబసంతోషం లభిస్తుంది. జ్యేష్ఠానక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే అనుకూలంగా ఉంటుంది.

ధనుస్సు :

వృత్తివ్యాపారాల్లో యిదివరకు యేర్పడిన చికాకులు తొలగిపోతాయి. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు. మూలా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మకరం:

ఆర్థికంగా మీస్థాయి వ్యవహారాలుబాగానే ఉన్నా, యితరులనిమిత్తం శ్రమపొందవలసి వస్తుంది. ఉద్యోగంలో మెప్పుకురాని కార్యభారాన్ని వహిస్తారు. పుణ్యకార్యాలు చేస్తారు. శ్రవణనక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కుంభం:

వృత్తివ్యాపారాల్లో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభించడంవలన ఆదాయం బాగా ఉంటుంది. కుటుంబవ్యవహారాల్లో అధికవ్యయం జరుగుతుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. శతభిషానక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగావ్యవహరించడం అవసరం.

మీనం:

ఈదినం మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా వెరవేరతాయి. ఆర్థికవ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. స్త్రీరాస్త్రీ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రేవతీనక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

—మహేష్

కర్నూలులో ఆరోగ్య దినోత్సవం

కర్నూలు, ఏప్రిల్ 8: "పట్టణాలలో ప్రజా ఆరోగ్య సదుపాయాలు సక్రమంగా అమలు జరుగాలంటే ప్రజాసహకారం అవసరము"అని నిన్న కర్నూలు పట్టణంలోస్థానిక సంస్థల శాఖా ఆధ్వర్యాన జరిగిన ప్రపంచఆరోగ్య దినోత్సవ ఉత్సవాల సందర్భంలో పలువురు వ్యక్తం చేశారు.

ఈదినోత్సవాలు పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య (ఎం. ఎల్. సి.) అధ్యక్షతన స్థానికహైస్కూలు అసెంబ్లీ హాలులో జరిగినది.

ప్రారంభంలో మున్సిపల్ కమీషనరు శ్రీ హరిశంకర్ స్వాగతం పలుకుతూ "పట్టణంలో నివసించే ప్రజలు తమనివాసముల దగ్గర ఆనారోగ్యపరిస్థితులు రాకుండా సహకరిస్తే పట్టణం కళకళలాడుతుం దన్నారు."

తర్వాత జిల్లా వైద్యశాఖాధికారి శ్రీ రాజ మాట్లాడుతూ "పట్టణాలలో పల్లెసీమ ప్రజలు తమ జీవనోపాధికై పట్టణాలకు వచ్చినందున, మురికివాడలు నిర్మించి నందున అనారోగ్య పరిస్థితులు అధికమైనాయన్నారు. ప్రస్తుతం పరిపాలకసంఘం తన ఆదాయంలో దాదాపు నూటికి 33 వంతులు ఖర్చుపెట్టుచున్నది. కర్నూలు పట్టణంలో దాదాపు 120 వేల జనాభా కలదు. కాబట్టి వార్షిక ప్రణాళికలో ఆరోగ్య సదుపాయాలకుఅధికంగా ఖర్చు చేస్తే బాగుంటుందని"సలహా యిచ్చారు.

జిల్లా ఆరోగ్య శాఖాధికారి శ్రీ దమోదరం నాయుడు కూడా మాట్లాడినారు.

ఆరోగ్య పోటీలలోని ఫిలిం ప్రదర్శన చూపబడినది. (స్వ. వి.)

పార్టీరహిత ప్రజాస్వామ్యమే సక్రమపాలనకు మార్గం

విజయవాడమహాసభకు అధ్యక్షతవహిస్తూ శ్రీ ఎం. వి. రామమూర్తి సూచన

విజయవాడ, ఏప్రిల్ 9: "మన రాజ్యాంగం చట్టంలో ఎక్కడా రాజకీయ పార్టీ ప్రసక్తి లేదు. అందువల్ల పార్టీ రహిత ప్రజాస్వామ్యం ఒక్కటే సక్రమ పరిపాలనకు మార్గం అని ప్రజలకు వచ్చిచెప్పితే చాలును" అని యీ రోజు మధ్యాహ్నం యిక్కడ గాంధినగరలోని హనుమంతరాయ గ్రంథాలయంలో జరిగిన పార్టీ రహిత ప్రజాస్వామ్య మహాసభకు అధ్యక్షత వహించిన శ్రీ ఎం. వి. రామమూర్తి ప్రకటించారు. పార్టీ విధానంలోని లోపాలను అనేకులు అంగీకరించినా, దాన్ని పరిశీలించి ప్రయోజనం పొందటానికిమాత్రం సిద్ధపడినట్లున్నదని యిది అనివార్యమని దాటేస్తున్నారనీ శ్రీ రామమూర్తి తను విచారాన్ని ప్రకటించారు.

పార్టీ రహిత ప్రజాస్వామ్య కార్యకర్తల సమావేశ యీ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమయింది. శ్రీ గోరా స్వాగతం పలికారు. శ్రీ అవుల గోపాలమూర్తి ముఖ్య సభను ప్రారంభించారు. ఆయన తన ప్రసంగంలో పార్టీ రహిత ప్రజాస్వామ్య ఉద్యమం మొత్తం దేశంలో గత పద్దెనిమిది సంవత్సరాలుగానే సాగుతున్నా, అందుకు వలసిన భావ సంచలనం మాత్రం అనేక సంవత్సరాలుగా సాగుతూనే వుందన్నారు. 18 వ శతాబ్దంలో వ్యక్తి సార్వభౌమ్య నిరూపణతో ప్రారంభమయిన యీ ఉద్యమం ఇప్పుడు ఆ సార్వభౌమత్వాన్ని కోల్పోయి సాలితుడుగా బానిస అయిపోవటం సంభవించిందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు పార్టీలు ప్రజాస్వామ్య హననం చేస్తున్నాయి అన్నారు. కాంగ్రెసు పుట్టుకలో ఒక పార్టీకాదు. కాని యిప్పుడది కేవలం ఒక పార్టీ అయి, యితరులకు అప్రస్యామంగాంది. అందుకనే గాంధి కాంగ్రెసు రద్దు చేయుమని సూచించారు అన్నారు.

శ్రీ గోరా స్వాగతోపన్యాసంచేస్తూ, "ఈ మహాసభ పేరే యీ సభ ఉద్దేశాన్ని ప్రకటిస్తుంది. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలనుతొలగించాలి. తమకు రక్షణ,సౌకర్యం సుఖం, శాంతి అభించగలవు అని ఆశిస్తారు. అందువల్ల సిద్ధాంతరీత్యా ప్రతి ప్రభుత్వమూ ప్రజరదే. ప్రజాస్వామ్యంలో అది మరింత సత్యం. అందులో ప్రజలే ప్రభుత్వాన్ని ఎన్నుకుంటారు. అయితే అధునిక ప్రజాస్వామ్యంలో యిది జరగటమేలేదు. అందుకు పార్టీ విధానం కారణం. ప్రతిపక్షాలవారు ప్రభుత్వం తమది అనుకోరు. ఇటీవల పార్లమెంటులోను మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, పంజాబ్‌రాష్ట్ర శాసన సభలలోను జరిగిన సంఘటనలు యీ సత్యాన్ని బుజువు చేస్తాయి.

ప్రభుత్వానికి ప్రతిపక్షాలకు జరుగుచున్న పోటీలో ప్రజలకు సేవచేయడానికి వారికి సమయం లేకపోతోంది. ప్రజలు విసుగుపుట్టి నిస్పృహతో ప్రజాస్వామ్యం మీద విశ్వాసంపోయి నియంతృత్వం వైపు మొగ్గుతున్నారు. అందువల్ల వ్యక్తి స్వాతంత్ర్యాన్ని వ్యక్తీకరించే ప్రజాస్వామ్యాన్ని మనం రక్షించాలంటే ప్రజాస్వామ్యంలో పార్టీలు లేకుండా చేయాలి." అన్నారు.

శ్రీ ఎం. వి. రామమూర్తి తమ అధ్యక్షోపన్యాసంలో "భారతదేశంలో యిప్పటికి మూడు సార్వత్రిక ఎన్నికలు జరిగినా శాసన సభలలో ప్రదర్శితమవుతున్న అరాచక అసభ్య దృశ్యాలు దేశంలో అల్లకల్లోలం చెలరేగే చిహ్నాలుగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో ప్రజాసామ్యంవారు జక్కిణ విధానం తృప్తుల బారినుండి సంరక్షించుకుంటూ సమరించుకోవలసిన దుస్థితిలోవుంది అందులో వర్గ, జాతీయతల నియంత్రణనుండి ప్రజాస్వామ్యం సురక్షితంఅనుకుంటే దేశ క్షేమానికి సాధనగా నిలవగలగాలంటే ప్రజలకు అది అర్థసహితం గావాలంటే ప్రజలకు అది నూతన రూపంలో ప్రత్యక్షం కావాలి" అన్నారు. శ్రీరామమూర్తి తమ ప్రసంగంలో మరింకా "పార్టీ విధానమే ప్రజాస్వామ్యానికి ఫలితమని, అది లేనిది అభివృద్ధే ఉండదని చెప్పేవారు ప్రజాస్వామ్యం భారత దేశానికి కొత్తకాదని మరచిపోతున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఆధారం చేసుకొని పూరాం మన దేశంలో ఎన్నో రిపబ్లిక్‌లు విలసిల్లాయి పార్టీలు లేకుండా యిదివరలో దేశంలో ప్రజాస్వామ్యం నిల్లల్లు కలగాపులు, భవిష్యత్తులో పార్టీలు లేకుండా ప్రజాస్వామ్యం ఎందుకు చేశారు.

ప్రస్తుతం ప్రజాస్వామ్యం పరిపక్వత చెందలేదు" అని ప్రకటించారు.

శ్రీ ఎం. ఎన్. రాయ్ 1946 లో బలీయమైన రాజకీయ పక్షాలను ఖండించారని 1948 లో రాజకీయ పార్టీలకు స్థానమే లేదు అనే విశ్వాసంతో తాను స్థాపించిన రాడికల్ డిమాక్రటిక్ పార్టీని రద్దు చేశారని అప్పటినుండి ఆయన అనుయాయులందరు పార్టీ రహిత ప్రజాస్వామ్యానికి కృషి చేస్తున్నారని, శ్రీ జయప్రకాశ్ నారాయన్ కూడా ఈ ఉద్యమాన్ని బలపరచారని శ్రీ గోరా యీ ఉద్యమానికి ఎంతో ఉత్తేజం చేకూర్చారని శ్రీ వినోభాభావే అప్పుడప్పుడు చేసే ప్రకటనలు కూడా యీ ఉద్యమానికి బలం చేకూరుస్తున్నాయని ఆయన వివరించారు

సార్వభౌమాధికారం ప్రజలది ప్రజ అధికారం పార్టీ అధికారం రెండు ఒక్కటే అనుకోటం ప్రమాదం ప్రజల అధికారాన్ని పార్టీ ఆక్రమించుకొని దుర్వినియోగం చేసుకుంటుంది ప్రజలను అణచివేయటం అలవాటుగా సాగిపోతుంది. ప్రతి అయిదు సంవత్సరాలకు ఒకమారు ప్రజలు తమ స్వాతంత్ర్యాన్ని సార్వభౌమత్వాన్ని కోల్పోతున్నారు. ఆర్థిక విధానాలలో దళారీల మాదిరిగా ప్రజాస్వామ్య రాజకీయాలలో పార్టీలు మధ్యదారులు కాని ఆర్థిక విధానంలో దళారీలను తొలగించాలనే సామ్యవాదులు, ప్రజాస్వామ్య రాజకీయాలలో పార్టీ దళారీలను తొలగించాలని ఎందుకు కోరరో" తమకు ఆశ్చర్యంగా ఉందని శ్రీ రామమూర్తి ప్రకటించారు.

శ్రీ రామమూర్తి తమ ప్రసంగాన్ని ముగిస్తూ, మొత్తంమీద చూస్తే ప్రపంచం మొత్తంమీద ప్రజాస్వామ్య స్వరూపమే అస్వరూపమవుతోంది. గత శతాబ్దంలో స్వాతంత్ర్యం సాధించుకున్న ఆఫ్రికా దేశాలలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానం ప్రజలలో వొచ్చుకుపోలేదు. ఈ విషయాన్ని ప్రజాస్వామ్యవాదులంతా గమనించి తీవ్రంగా ఆలోచించాలి" అని శ్రీ రామమూర్తి విజ్ఞప్తి చేశారు.

వేలంపాట కాదు

మా కార్యాలయం ఇంట్లో తయారయ్యే అన్ని రకాల స్వెటర్లు, కాలర్లు, బూట్లు, టోపీలు, కండువాలు అమ్మబడుతాయి. Hema Knitting Works, Chowk Gur Mandi Ludhiana.

ప్రకటన

మనిషి తప్పులెంచుట! జాడ తెలుపండి.
పెనుగుంటాట సరోజిని అనే నా కూతురు, మతి స్థిమితములేక తప్పిపోయింది. ఎత్తు 37 సం. ఎత్తు 5'—6" బొద్దుగా, యెరుపుగా, జుట్టు చాల కురచగా (మెడవరకే) వుంటుంది. ఏదువేలికి మణికట్టుదగ్గర నీలి మచ్చ గాడిలోకూడిన మచ్చగలదు. ఆచూరీ తెలిసినవారికి బహుమతి యివ్వబడును.

మన్నవ అలివేలు మంగమ్మ,
మన్నవ, బాపట్ల తాలూకా

చర్మవ్యాధులచే

బాధపడువారికి ముఖ్య విషయం:

మా ప్రధాన వైద్యులు

ఆర్. శంకరనారాయణస్, B.A.B.L.

ప్రసిద్ధ సిద్ధ వైద్యులు దర్మవ్యాధులనిపుణులుగా క్రింది కేంద్రములకు వస్తున్నారు. తామర,తెల్లమచ్చలు,చిడుము నవాయి పగైరా వ్యాధులు గలవారు వారినిసంప్రదించి,ఔషధములు పుచ్చుకొనండి.

నెల్లూరు: 12-4-66 న్యూ కోమల లాడ్జి.
ఒంగోలు: 13-4-66 కొచ్చిన్ లాడ్జి.
చీరాల: 14-4-66 ఉదిపి శ్రీకృష్ణ భవన్, రైల్వే స్టేషన్ రోడ్.
విజయవాడ: 16-4-66 & 17-4-66 మాడరన్ కేఫ్, సోమవారంగం చాక్.
సంప్రతించు వేళలు: ఉ॥8—12& సా॥2—5
ANANDA VAIDYASALAI, PALNI (s. i.)

BOOKS & PERIODICALS

"Revenue Test Part 1, & Criminal Judicial Test(Andhra Pradesh) Questions/Answers for all parts available. Apply: Accounts Test Institute, Egmore, Madras 8."

ఆంధ్ర ఎడ్వాంటిస్ట్ లూఖరస్ వర్క్స్

హైయ్యర్ సెకండరీ స్కూల్స్, హైస్కూల్స్, ప్రైమరీ స్కూల్స్

గుంటూరు, నెల్లూరు, తూర్పుగోదావరి జిల్లాలలోని హైస్కూళ్లలో పనిచేయుటకు అర్హులయిన ఉపాధ్యాయులనుండి నిర్ణీత పారములో దరఖాస్తులు 1966 ఏప్రిల్ 20 తేదీవరకు కోరబడుచున్నవి.

1. ఎం.ఎ.,ఎం.ఎస్.సి., ఎం. ఎస్.డబ్ల్యు. బి.ఇడి.:—ఇంగ్లీషు, లెక్కలు, సైన్సు, సోషియల్ స్టడీస్, తెలుగులో

2. ఎం. ఎ. బి.ఇడి., ఎం. ఎస్.డబ్ల్యు. బి. ఇడి.:—ఇంగ్లీషు, లెక్కలు, సైన్సు, సోషియల్‌స్టడీస్ తెలుగులో.

3. తెలుగు పండితులు (గ్రేడు I & II,
4. హిందీ పండితులు (గ్రేడు I & II
5. డ్రాయింగ్, కుట్టు, సంగీతము, క్రాఫ్ట్ టీచర్లు టి. టి. సి. తో
6. హాస్టల్ (గ్రేడు లేక డిప్లొమో కలిగిన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు—స్త్రీలు.
7. బి. కామ్., బి.ఇడి లేక టి.టి. సి.తో సెక్రటేరియల్ లేక కమర్షియల్ టీచర్లు.
8. హోమ్ సైన్సులో డిప్లొమాతో డొమెస్టిక్ సైన్సు టీచర్లు.

దరఖాస్తు పారములు కాపీలను ఆయా జిల్లా విద్యాశాఖాధికారులు కూడ పంపబడిన దరఖాస్తు పారములు ఈ క్రింది అడ్రసుకు రు. 1—00 ను ఎం. ఓ. ద్వారా పంపినా: లేక స్వయముగా చెల్లించిగాని పొందవచ్చును

చైర్మన్

ఎ. ఇ. ఎల్. సి. కమిటీ ఆన్ సెకండరీ ఎడ్యుకేషన్, పోస్టు బాక్సు నెం. 231, ఓస్వాల్డ్ భవనము, గుంటూరు—2.

కాందసారి షుగరు మిల్లు

అమ్మబడును

శ్రీకాకుళం జిల్లా, రాజాంవద్ద నిర్మించిన కాందసారి షుగరు మిల్లు అమ్మబడును.

వివరములకు: చోడె గోపాలరావు, జగన్నాథపురం, కాకినాడ-2.

శ్రీ రంగనాథ యాత్రా స్పెషల్

60 రోజులు కాశి – బదరీ – కేదారినాథ్ – కాశ్మీరు – సిమ్లా – ఢిల్లీలతోసహా

సంపూర్ణ ఉత్తరదేశ యాత్ర

27-4-66 తేది నెల్లూరునుండి

స్పెషల్ టూరిస్టు, జనతా క్యారేజీలు బయలుదేరును

3 వ తరగతి రైలు టిక్కెట్టు – బదరీ–కాశ్మీరు బస్సు ఛార్జీలు, భోజనము – కాఫీ ఫలహారములతోసహా రు. 575.

సీటు 1 కి రు. 50 లు పంపిన సీట్లు రిజర్వుచేసి యుంచెదము.

పూర్తి వివరములకు: కొండంశెట్టి కన్నయ్య, శ్రీ రంగనాథ యాత్రా స్పెషల్ సర్వీస్, దాడివారి వీధి, నెల్లూరు.

Swasti

అతిత్వరలో
పుష్పాభిషేకం సినిమా
సుజాత
తల్లిగారు మ